ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, సెప్టెంబరు 9, 2016,

ఇరవై ఏడవ సమావేశం, సంపుటం– I, నంబరు–2,

దుర్ముఖి నామ సం. భాద్రపద శు.7

**FRIDAY, THE 9TH DAY OF SEPTEMBER, 2016,**

**TWENTY SEVENTH SESSION, VOLUME - I, NO.2**

**17th BHADRA, 1938 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**ప్రధాన అధికారులు**

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీమతి పమిడి శమంతకమణి<br>శ్రీ వాకాటి నారాయణ రెడ్డి<br>శ్రీ బొడ్డు నాగేశ్వర రావు<br>శ్రీ మెట్టు గోవింద రెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

**శుక్రవారం, సెప్టెంబరు 9, 2016.**

# అధికార నివేదిక

---

## విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం–వాయిదా తీర్మానాలు

(2) ప్రశ్నోత్తరాలు

(3) సభా కార్యక్రమం – ప్రకటన

(4) ప్రత్యేక ప్రస్తావనలు

(5) అర్జీ సమర్పణ

(6) సంతాప తీర్మానాలు

(7) సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు :

1.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, 2011–12, 2012–13,2013–14 సంవత్సరాలకు గాను, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ లిమిటెడ్, 51వ, 52వ, 53వ వార్షిక నివేదికల ప్రతులను, 1956, కంపెనీల చట్టంలోని 619 (2) సెక్షను క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ.

2.ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, 2014–15 సంవత్సరానికి గాను, ఆంధ్రప్రదేశ్ పవర్ డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ వార్షిక నివేదిక ప్రతిని, 2013, కంపెనీల చట్టంలోని సెక్షను 394 క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ.

3.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, 2014–15 సంవత్సరానికి గాను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ లెక్కలపై ఆడిట్ నివేదిక ప్రతిని, 1956, కంపెనీల చట్టంలోని 619(2) సెక్షను క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ.

4. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, 2011–12, 2012–13,2013–14 సంవత్సరాలకు గాను, ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ వార్షిక నివేదికల ప్రతులను, 1956, కంపెనీల చట్టంలోని 619(2) సెక్షను క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ.

5.కార్మిక, ఉపాధి కల్పనా శాఖ మంత్రి శ్రీ కె.అచ్చన్నాయుడు, 2013–14 సంవత్సరానికి గాను, ఆంధ్రప్రదేశ్ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్, 8వ వార్షిక నివేదిక ప్రతిని, 1956, కంపెనీల చట్టంలోని 619–ఎ సెక్షన్ మరియు ఒ యం సి ఎ పి స్థాపన పత్రం నిబంధనావళిలోని నిబంధన నెం.69 క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ.

(8) సభా సమక్షంలో పెట్టబడిన పత్రం :

సభా నాయకుడు శ్రీ యనమల రామకృష్ణుడు, 2016, సెప్టెంబర్ 8వ తేదీన జరిగిన కార్యక్రమ సలహా సమితి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై నివేదిక ప్రతి సమర్పణ.

(9) లఘు చర్చ – రాష్ట్రంలో కరవు పరిస్థితి.

----

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**
**FRIDAY, THE 9th DAY OF SEPTEMBER, 2016.**

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M., THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

MR. CHAIRMAN: Now, I will take-up Question Hour.

డా.ఎమ్.గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం – కడప, అనంతపురం, కర్నూలు) : అధ్యక్షా, సభ్యులందరూ కూడా రాష్ట్రంలోని అన్ని విషయాలపై మాట్లాడుతున్నారు, చాలా సంతోషం.

మిస్టర్ ఛైర్మన్ : ఇవన్నీ పాతవే.

డా.ఎమ్. గేయానంద్ : అధ్యక్షా, పాతవి ఎలా అవుతాయి. నేను "రాయలసీమ అభివృద్ధి వేదిక" అనే ఫోరం ద్వారా గత రెండు, మూడు వారాలుగా రాయలసీమలో యాత్ర చేస్తున్నాను. వందల సమస్యలు నా దృష్టికి వచ్చాయి. అందులో ముఖ్యమైనది ఏమిటంటే, నీళ్లు. నీళ్లకు సంబంధించి పెండింగ్ ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో వాటిని పూర్తి చేయాలని ప్రజలు చాలా తీవ్రమైన ఆకాంక్షతో ఉన్నారు. కానీ, ప్రభుత్వం దానిని పట్టించుకోవడం లేదు. అట్లాగే, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు విషయం ఉంది. నిజానికి ఉక్కుకు సంబంధించి ఇప్పటికీ కూడా ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన ప్రకటన చేయలేదు. ఇస్తామని చెప్పలేదు. ఆ రకంగా చేస్తే రాయలసీమలో ఉంటున్నటువంటి ప్రజలు ఏవిధంగా వారి సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తారు. అట్లాగే కర్నూలులోని మైనింగ్ విషయంలో కూడా ప్రకటన చేయడం ప్రభుత్వం మరచిపోయింది. కేంద్రీయ విశ్వవిద్యాలయం అనంతపూర్‌లో ఇస్తామని చెప్పారు. అనంతపూర్‌లో ఇస్తామన్న విషయాన్ని పార్లమెంట్ చట్టంలో పెట్టాలి. కానీ ఇంతవరకు రెండేళ్లయినా చట్టంలో పెట్టలేదు. ఎందుకు చట్టంలో పెట్టలేదని ప్రజలు అడుగుతున్నారు.

కర్నూలు జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు క్రింద భూములు పోగొట్టుకొని ఎవరైతే నిర్వాసితులుగా ఉన్నారో, తమరి మండలంలోనే దాదాపు రెండువేల ఎకరాలు తీసుకున్నారు, అక్కడున్నటువంటి నిర్వాసితులు ఈరోజు నుండి నిరాహార దీక్ష ప్రారంభిస్తున్నారు. వారందరికీ కూడా ప్రభుత్వం జవాబు చెప్పాలి. కాబట్టి, రాయలసీమ సమస్యల మీద ఒక చర్చ జరగాలి. చర్చ చేపట్టడానికి మీరు ప్రభుత్వాన్ని ఆదేశించాలి.

## 1.సభా కార్యక్రమం –వాయిదా తీర్మానాలు:

MR. CHAIRMAN : Today, I have received Two Adjournment Motion Notices.

1) The First Adjournment Motion given notice of by Sri V. Balasubrahmanyam and Others to discuss with regard to the Health Conditions and Education in Tribal Areas, has been dis-allowed.

**2)** The Second and the last Adjournment Motion given notice of by Dr. M. Geyanand, to discuss with regard to issues relating to Rayalaseema Region, has also been dis-allowed.

Dr. Geyanand, under Rule 65, the Adjournment Motion was already disallowed.

డా.ఎమ్. గేయానంద్ : అధ్యక్షా, దయచేసి ఒక్క మాట మీరు చెప్పాల్సిందిగా నేను కోరుతున్నాను. శకునాల అనే గ్రామం ఉంది. అక్కడ సోలార్ ప్రాజెక్టు పెట్టారు. అక్కడ భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం కూడా ఇవ్వలేదు. దాని గురించి ఏం చేస్తారనేది ప్రభుత్వం జవాబు చెప్పాలి. కడప ఉక్కు పరిశ్రమ గురించి ఇప్పటికీ కూడా నిర్దిష్టంగా ఒక్క మాట చెప్పలేదు. ఎగ్జామిన్ చేస్తామంటే అర్థం ఏమిటి సార్. ఎవరైనా రెండేళ్లు ఎగ్జామిన్ చేస్తారా సార్? ఉక్కు పరిశ్రమకు సంబంధించి ప్రభుత్వం పట్టించుకోలేదు కాబట్టి, రెండు రోజులు 14వ, 15వ తేదీల్లో నిరాహార దీక్ష చేయదలచుకున్నాను. అదే ఆమరణ నిరాహార దీక్ష చేయమంటారా చెప్పండి? లేదంటే జవాబు చెప్పమని చెప్పండి. స్పష్టమైన హామీ ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుంది? సమస్య ఏమిటంటే, కర్నూలు జిల్లాలోని కొన్ని గ్రామాల్లో దిగువ బావుల్లోకి వెళ్లి నీళ్లు త్రాగుతున్నారు. వర్షం నీరు చెలమలుగా ఏర్పడితే ప్రజలు అక్కడికి వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు. ఫ్లోరైడ్ నీళ్లున్నాయి. రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టుల గురించి ఒక విషయం వారిని చెప్పమని చెప్పండి.

MR. CHAIRMAN : Dr. Geyanand, I have given enough time to you.

డా.ఎమ్. గేయానంద్ : అధ్యక్షా, అట్లాగే తుంగభద్రకు సంబంధించి కర్నూలు జిల్లాలో హెచ్.ఎల్.సి. ఉంది. హెచ్.ఎల్.సి.కి రావాల్సిన నీళ్లు సగం కూడా రావడం లేదు. దాని స్థిరీకరణ కోసం ఒక ప్రాజెక్టు కావాలని ప్రజలు అడుగుతున్నారు. దానికి సంబంధించి ప్రభుత్వం ఏదో, ఒకటి చెప్పాలి. రెండేళ్ల నుండి ఉక్కు పరిశ్రమ గురించి ఎగ్జామిన్ చేస్తామంటున్నారు. చెప్పమనండి సార్.

MR. CHAIRMAN : Dr. Geyanand, Adjournment Motion given notice by you has been disallowed and you have brought to the notice of the Government. Even though, I have given five minutes time to speak on this issue.

డా.ఎమ్. గేయానంద్ : అధ్యక్షా, ఉక్కు పరిశ్రమ గురించి రెండేళ్ల నుండి ఎగ్జామిన్ చేస్తున్నాము అంటే ఎలా, చెప్పమనండి సార్, ఏదొక హామీ ఇమ్మనండి సార్. అవి ఎందుకు పార్లమెంటులో పెట్టలేదు, జవాబు చెప్పమనండి సార్. ప్రజలలో ఉన్న మనోభావాలను నేను ఎక్కడ చెప్పాలి సార్, ఇక్కడే కదా సార్ చెప్పాల్సింది.

మిస్టర్ ఛైర్మన్ : పోయిన సంవత్సరమే కడప జిల్లాకు సంబంధించిన నీటి గురించి చర్చించడం జరిగింది. సభను ఇలా నిర్బంధం చేస్తే ఎట్లా, you come under special mention then, we will take-up the matter tomorrow. వేరే రూల్ క్రింద రండి. తరువాత ఏదొక ఐటెమ్ క్రింద టేకప్ చేద్దాం. Anyhow, you have succeeded and got assurance from me.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం–శ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్నం): అధ్యక్షా, ఈరోజు మన ఆంధ్ర రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతం అంతా కూడా బంద్ జరుగుతోంది. విద్యా, వైద్యంలోను వారు అనుభవిస్తున్న నిర్లక్ష్యానికి విసిగిపోయి ఈరోజు బంద్ ద్వారా నిరసన

తెలుపుతున్నారు. కానీ, ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదు. నేను ఇటీవల Araku, Dumbriguda, Hukumpeta మండలాలకు వెళ్లాను. అరకులో స్వయానా ముఖ్యమంత్రి గారు ప్రారంభించిన 100 పడకల ఆసుపత్రిని సందర్శించిన సందర్భంలో ఆ ఆసుపత్రికి తాళాలు వేసి ఉండడం జరిగింది. పుష్కరాల సమయంలో హెల్త్ ఎమర్జెన్సీ డిక్లేర్ చేసినటువంటి ఏజెన్సీ నుండి, డాక్టర్లని కృష్ణా పుష్కరాలకు డెప్యూట్ చేశారంటే గిరిజనుల ప్రాణాలు, ఆరోగ్యం పట్ల ఈ ప్రభుత్వానికి ఏమాత్రం ఖాతరు లేదనేటువంటిది అర్థం అవుతుంది. ముఖ్యమంత్రి గారు ఓపెన్ చేసినటువంటి కార్యాలయంలో కూడా డాక్టర్లు గానీ, పారా మెడికల్ స్టాఫ్ గానీ లేరు. బయట నుండి వచ్చే అవుట్ పేషంట్లకి కేవలం క్లినిక్ మాత్రమే నడుస్తోంది. మరి 100 పడకల ఆసుపత్రి అనడం ఎందుకు? పాడేరులోని 100 పడకల ఆసుపత్రి అలాగే ఉంది. చాలా చోట్ల డాక్టర్లు లేరు, మందులు లేవు. పారా మెడికల్ సిబ్బంది లేరు. సబ్ సెంటర్‌లో, ఏజెన్సీ ప్రాంతాల్లో చాలా మూతపడి ఉన్నాయి. జనాలు చచ్చిపోతూ ఉంటే, చచ్చిపోవడమే తప్ప, దానిని ఖాతరు చేయలేని పరిస్థితి. కేంద్రం ఇచ్చిన హామీలన్నీ అమలుజరుపుతోందని నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు మీటింగులో చెప్పారు. అన్ని యూనివర్సిటీలు తెరుస్తారు గానీ, ట్రైబల్ యూనివర్సిటీ మాత్రం తెరవరు. మిగతా వాటికి స్వంత భవనాలు లేకపోయినా, Indian Institute of Management కి భవనం లేదు, ఓపెన్ చేశారు. IITకి స్వంత భవనం లేదు, ఓపెన్ చేశారు. ట్రైబల్ యూనివర్సిటీకి మాత్రం స్వంత భవనం లేదు కాబట్టి ఓపెన్ చేయలేమని అంటారు. అంటే గిరిజనుల యొక్క చదువుకు సంబంధించి అదే పరిస్థితి. పాఠశాలలు ఎక్కువగా ఏజెన్సీ ప్రాంతాల్లోనే మూతపడుతున్నాయి. చదువు ఎక్కువ అవసరమయ్యేది గిరిజనులకే, మూతపడుతున్నవి గిరిజనుల పాఠశాలలు. మరి గిరిజనుల సంక్షేమం గురించి మాట్లాడడం ఎందుకు? ఈరోజు అక్కడ బంద్ జరుగుతోంది.

గిరిజనుల సెంటిమెంటుని గుర్తుపెటుకునైనా సరే, సభలో చర్చించైనా సరే సభ గిరిజనులకి ఒక హామీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. గిరిజన సంక్షేమ శాఖ చూస్తున్న మంత్రి గారు ఇక్కడ ఉన్నారు. వారేమైనా దానిమీద చెబుతామంటే మేము సంతోషిస్తాము. లేదంటే, అక్కడ జరిగే ఉద్యమాలు జరుగుతూనే ఉంటాయి. ఆ ఉద్యమాలు మనం కళ్లు మూసుకుంటే ఆగిపోయేవి కావు. చాలా సీరియస్ ఇష్యూగా ఉంది. దీనిని మేము ప్రభుత్వం దృష్టికి తెద్దామని అనుకుంటున్నాము. వారు చర్చకు సిద్ధమైతే మేమూ చర్చకు సిద్ధం. వారు చర్చకు సిద్ధం కాకపోతే మేము ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామనేది మాత్రం స్పష్టం చేస్తున్నాం. మేమేమి కాళ్లూ, చేతులు కట్టుకొని కూర్చోడానికి సిద్ధంగా లేము. ఏజెన్సీలో బాక్సైట్ మీదా, మిగతా వాటిమీద జరిగిన ఉద్యమాలు సంగతి ఈ ప్రభుత్వానికి తెలుసు. వారు అటువంటి మరొక ఉద్యమాన్ని ఎదుర్కోవాలనుకుంటే మేమూ సిద్ధంగా ఉన్నాం.

MR. CHAIRMAN: Mr. Sarma Garu, today we have discussion on SC, ST Sub-Plan and the Minister will try to answer on it. Now, I will take up Question No. 9261 (11).

## **2. ప్రశ్నోత్తరాలు :**

ఉ.10.10

## జన్మభూమి కమిటీల ద్వారా ఎస్.ఆర్.ఇ.జి.పి. పనులు

ప్రశ్న నెం. 9261(11)
శ్రీ ఆర్. రెడ్డపరెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ఎస్ఆర్ఇజిపి క్రింద పనుల ఎంపికను జన్మభూమి కమిటీల ద్వారా మళ్లించిన విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు ( శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆర్. రెడ్డపరెడ్డి (నామినేటెడ్): అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానాలు వాస్తవమైతే చాలా బాగుంటుంది. కానీ, జన్మభూమి కమిటీలను క్రియేట్ చేసి గ్రామ స్థాయిలో parallel power centers క్రియేట్ చేశారు. దానివల్ల ప్రభుత్వం ఇచ్చిన అధికారాలు, లేని అధికారాలు అన్నీ చెలాయిస్తూ, సర్పంచులను, ఎంపిటిసిలను కూడా పక్కన పెట్టి ఎం.పి.డి.ఓ, తహశీల్దారు కార్యాలయాల్లో ఒత్తిడి తీసుకువచ్చి వాళ్ల ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. అసలు వ్యవస్థే దెబ్బతినే విధంగా జన్మభూమి కమిటీలు ప్రవర్తిస్తున్నాయి. కాబట్టి, వాటిని మంత్రిగారు ఒకసారి పరిశీలించి జన్మభూమి కమిటీలను అబాలిష్ చేస్తే చాలా మంచిది. పంచాయతీరాజ్ వ్యవస్థలోనే ఇప్పటికే ఎంపిటిసిలు, సర్పంచులు ఎక్కువ మందే ఉన్నారు. వారికి తగినంత పనిని అలాట్ చేశారు. They are accountable to the people, but, Janmabhoomi people are not accountable to the people. వాళ్లకు అధికారాలు ఇచ్చి నాలాంటి వాళ్లు ఎవరైనా వెళ్లి ఈ పని కావాలని అడిగితే ఆ పనులు జరగడం లేదు. నేను ఏదైనా పని గురించి లెటర్ ఇస్తే మీ లెటర్ కాదండీ జన్మభూమి కమిటీ వాళ్ల లెటర్ తీసుకురమ్మని అడుగుతున్నారు. ఎంపిడిఓలకు కూడా రూలింగ్ పార్టీ తరఫున కూర్చుని డబ్బులు సంపాదించుకునే పోస్టులు కావాలే గానీ, వారు ఏ మాత్రం రూల్సు ప్రకారం ప్రవర్తించడం లేదు. This is very serious thing. ఏ పార్టీ వారు అధికారంలో ఉన్నా ఇదే పరిస్థితిలో ఉంటే మన వ్యవస్థలను మనమే నాశనం చేసుకున్న వాళ్లమవుతాము.

శ్రీ మేకా శేషు బాబు (స్థానికసంస్థలు – పశ్చిమగోదావరి) : సార్, జన్మభూమి కమిటీల వల్ల అక్కడున్న సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు అందరూ కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థితి వాస్తవం. గ్రామ సర్పంచ్‌కి పెన్షన్ విషయంలో గానీ, లోన్లు విషయంలో అర్హత గల వారికి ఇప్పించలేని పరిస్థితి

ఉన్నది. వాటన్నింటికీ సర్పంచ్‌తోపాటు జన్మభూమి కమిటీలకు సంబంధించిన వారి సంతకం కూడా తీసుకుంటున్నారంటే స్థానిక సంస్థల ప్రతినిధులను ఏ విధంగా అవమానపరుస్తున్నారనే పరిస్థితి అర్థమవుతున్నది. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు విస్తృతమైన అధికారాలున్నాయి. వాటన్నింటినీ నిర్వీర్యం చేసే విధంగా, వారి హక్కులను భంగపరచే విధంగా ఉంటున్నది. తెలుగుదేశం పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపిటిసిలు కూడా బాధ పడుతున్న పరిస్థితి నెలకొని ఉన్నదనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. రాజ్యాంగంలో పొందుపరచిన వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉన్నది. కాబట్టి, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవాన్ని పెంపొందించే విధంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం – ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): అధ్యక్షా, జన్మభూమి కమిటీలలో ఉన్నవాళ్లు కొంతమంది న్యాయం చేస్తున్నారు. కానీ, మెజారిటీ సభ్యులు అర్హులైన వారికి పెన్షన్లు రానివ్వకుండా, ప్రభుత్వ లోన్లు రాకుండా అడ్డుపడుతున్నారు. జన్మభూమి కమిటీలు కొంతవరకూ పక్షపాతంగా వ్యవహరిస్తున్నాయి. దీనిపై దర్యాప్తు చేయాల్సిందిగా మీ ద్వారా మంత్రివర్యులను కోరుకుంటున్నాను.

శ్రీ అంగర రామ మోహన్ (స్థానికసంస్థలు – పశ్చిమగోదావరి): అధ్యక్షా, అసలు ఈ జన్మభూమి కమిటీలను డా. వై .యస్. రాజశేఖర రెడ్డిగారే తీసుకువచ్చారు.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : మీరు రద్దు చేస్తే సరిపోతుంది కదా.

శ్రీ అంగర రామ మోహన్ : జన్మభూమి కమిటీల వాళ్లు పెన్షన్లను మిగతా ప్రభుత్వ రాయితీలను అర్హులైన వారికే ఇస్తున్నారు.

శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు : అధ్యక్షా, ఉపాధిహామీ పనులు జన్మభూమి కమిటీల ద్వారా సెలక్ట్ చేస్తున్నారనేది గౌరవసభ్యులు వేసిన ప్రశ్న. అయితే ఉపాధి హామీ పనులకు సంబంధించి ప్రత్యేకంగా ఒక కమిటీ ఉన్నది. దానికీ, జన్మభూమి కమిటీలకు సంబంధం లేదు. గ్రామాలలో ఏఏ పనులు జరుగుతున్నాయనేది ప్రజల సమక్షంలో, ప్రజాప్రతినిధులతో చర్చించిన తరువాత అవసరమైన పనులను తీసుకుని వాటిని శాంక్షన్ చేయడం జరుగుతుంది. దానికీ, జన్మభూమి కమిటీలకు సంబంధం లేదు.

అయితే, గౌరవ సభ్యుల ఉద్దేశమేమిటంటే, అందులో కూడా జన్మభూమి కమిటీ సభ్యులు ఇన్‌వాల్వ్ అవుతున్నారు, రాజకీయాలు చేస్తున్నారు, అర్హులు కాని వారికి మంజూరు చేస్తున్నారనే వారి అభియోగం. అసలు ఈ జన్మభూమి కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కారణమేమిటంటే– గ్రామాలలో అన్ని కార్యక్రమాలను పెన్షన్లు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ పనులు వంటివి ఏవి చేసినా వాటిని పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేయడం జరిగింది. జన్మభూమి కమిటీలకు కూడా సర్పంచ్ హెడ్‌గా వ్యవహరిస్తారు. జన్మభూమి కమిటీలలో కూడా ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ఆ గ్రామంలో ఉన్న ఎన్‌జిఓలు అందరూ ఉంటారు. ఆయా గ్రామాలలో పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అనేవాటిని పర్యవేక్షించేందుకు జన్మభూమి కమిటీలను వేయడం జరిగింది. ఇవేమీ కొత్తవి కాదు అధ్యక్షా. కాంగ్రెస్ పార్టీ హయాంలో కూడా ఇందిరమ్మ కమిటీలనే పేరుతో పర్యవేక్షణ జరిగేవి. ఎక్కడా అన్యాయాలు జరగకుండా, అర్హులు ఎవరు అని

పరిశీలించడం కోసం ఈ కమిటీలు ఏర్పడ్డాయి. ఎక్కడైనా ఒకరిద్దరు తప్పు చేయవచ్చు. కాదనడం లేదు. అటువంటివి మా దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. స్థానిక ఎంఎల్ఏలు, ఎంఎల్సిలు కూడా పర్యవేక్షణ చేయవచ్చు.

శ్రీ ఆర్. రెడ్డపరెడ్డి : మీరు చెప్పింది బాగుంది. మీ మెసేజ్‌ని వారు తప్పుగా అర్థం చేసుకున్నారేమో. అందువల్ల ఎంపిడిఓలకు మీరు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండి సార్. మేము జన్మభూమి కమిటీ సమావేశాల్లో కూర్చుంటే అక్కడ ఉన్న ఎంపిడిఓలే మాతో జన్మభూమి కమిటీ సభ్యుల లెటర్లు తీసుకురండి, అప్పుడు చేస్తామని అంటున్నారు. మీరు చెప్పింది అక్కడ వాళ్లు పాటిస్తే మాకు ఎటువంటి సమస్య ఉండదు. కానీ, క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ప్రవర్తిస్తున్నారు.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు : శాసనమండలి సభ్యులు, శాసనసభ సభ్యులకు జిల్లాలలో గానీ, గ్రామాలలో గానీ అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించే అధికారం ఎప్పుడూ ఉంటుంది. ఒకవేళ అక్కడేమైనా తప్పు జరిగితే అక్కడే మీరు కామెంట్ చేయవచ్చు, వాటిని సరిదిద్దవచ్చు. లేదా మా దృష్టికి తీసుకురండి. మేము కూడా ఎంపిడిఓలకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాము. అందులో అనుమానమేమీ లేదు. తప్పనిసరిగా ప్రజాప్రతినిధులను గౌరవించవలసిందే. ఏ పార్టీవారైనా గౌరవ సభ్యులను గౌరవించవలసిందే.

## చిత్తూరు జిల్లాలో త్రాగునీటి సమస్య

ప్రశ్న నెం.9251 (12)
శ్రీ బి. నరేష్‌కుమార్ రెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) చిత్తూరు జిల్లాలో త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న శాశ్వత చర్యల వివరాలు ఏమిటి?

ఆ) జిల్లా ప్రజల అవసరాలను తీర్చడానికి నమ్మకమైన నీటి వనరుల వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు ( శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు):

అ) శాశ్వత చర్యగా ప్రస్తుతమున్న 9839 ఏకగ్రామ పథకాలు (ఎస్‌విఎస్), 6 బహుళ గ్రామ పథకాలు(ఎంవిఎస్) మరియు 15698 చేతి పంపుల ద్వారా చిత్తూరు జిల్లా ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతున్నది.

రాయలసీమ మరియు ఇతర జిల్లాలలో నీటి కొరత ఉన్న మండలాల్లో త్రాగునీటి కొరతను తీర్చడానికి ఎఐఐబి క్రింద రూ. 4500.00 కోట్ల విలువగల త్రాగునీటి ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపడమయింది. పై ప్రతిపాదిత మొత్తంలో నుండి త్రాగునీటి కొరతను తీర్చడానికి చిత్తూరు జిల్లా కోసం రూ.1130.00 కోట్లను ప్రతిపాదించడమైనది.

ఆ) చిత్తూరు జిల్లాలో ప్రజల అవసరాలు తీర్చడానికి జెర్రికోన రిజర్వాయరు, గార్గేయ నది, సత్యసాయి తెలుగు గంగ కాలువ, అరనియర్ రిజర్వాయరు, పాపాగ్ని నది నమ్మకమైన వనరులుగా ఉన్నాయి.

శ్రీ బి. నరేష్‌కుమార్ రెడ్డి (స్థానికసంస్థలు – చిత్తూరు): సార్, నేను అడిగిన ప్రశ్నలో శాశ్వత చర్యలేమిటి అని ఉంటే, మంత్రిగారు చెప్పిన సమాధానంలో చేతి పంపుల ద్వారా ఎస్‌విఎస్ బహుళ గ్రామ పథకాల ద్వారా నీటిని ఇచ్చామని చెప్పారు. చిత్తూరు జిల్లాలో పశ్చిమ ప్రాంతాలలో అనంతపురం కంటే అధ్వాన్నంగా వర్షపాతం ఉన్నది. జిల్లా మొత్తం చూసుకుంటే తూర్పు ప్రాంతాలలో వర్షపాతం ఎక్కువ ఉంటుంది కాబట్టి సగటున వర్షపాతం బాగానే ఉన్నట్లు కనిపిస్తుంది. మావైపు మరో దురదృష్టకరమైన పరిస్థితి ఏమిటంటే, మా ప్రాంతం highest altitude లో ఉన్నది. Perennial source మాకు లేదు. ఈ రోజు ప్రభుత్వం హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా త్రాగునీటి అవసరాలకు గాను, 1.2 టిఎంసిల నీటిని అలకేట్ చేస్తుందనే సమాచారం ఉన్నది. అయితే, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా ఏ విధంగా సరఫరా చేస్తారు? మా ప్రాంతాలలో 1200 అడుగులు బోర్లు వేసినా నీళ్లు వస్తాయని గ్యారంటీ లేదు. 80 శాతం బోర్లు ఫెయిల్ అవుతున్నాయి. ఫ్లోరైడ్, మిగతా కెమికల్స్ ఎక్కువ ఉంటాయి కాబట్టి అవి అంత ఉపయోగకరం కావు. త్రాగునీటికి ఎంత అలాట్ చేశారు? ఆ అలకేషన్ కొరకు కనెక్టివిటీ ఏ విధంగా పెట్టారు?

ఉ.10.20

ఎందుకంటే, గతంలో ఇంతకుముందు కండలేరు ప్రాజెక్టుకు సంబంధించి ఒక జి.ఓ.ను జారీచేయడం జరిగింది. త్రాగునీటి కోసం 5 టి.ఎమ్.సి.లు, ఇండస్ట్రియల్ పర్పస్ కోసం 1.7 టి.ఎమ్.సి.లు మొత్తం 6.7 టి.ఎమ్.సి.ల నీటిని ఇవ్వడం కోసం పనులు ప్రారంభించే సమయంలో నేడు పరిస్థితులు మారిపోయాయి కాబట్టి పట్టిసీమ ద్వారా నీళ్లిస్తాము, హెచ్.ఎన్.ఎస్.ఎస్., ద్వారా నీరు వచ్చే అవకాశముందని ఆ పనులను ఆపివేయడం జరిగింది. దానినే ప్రయారిటీగా తీసుకుని త్రాగునీటిని హెచ్.ఎన్.ఎస్.ఎస్., లేక గాలేరు- నగరి ప్రాజెక్టు ద్వారా ఇవ్వడం కోసం నిధులను వెంటనే జారీచేయవలసిందిగా నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆర్.రెడ్డప్పరెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మొన్న కుప్పం వచ్చినపుడు డిసెంబర్, 2016 నాటికి హెచ్.ఎన్.ఎస్.ఎస్. ద్వారా నీళ్లు వస్తాయని చెప్పారు. ప్రజలు చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఎందుకంటే ముఖ్యమంత్రి గారి నుంచి ఆ మాట వచ్చింది కాబట్టి ప్రజలు నిజంగా చాలా ఆనందంగా ఉన్నారు. Whether that date stands or it keeps on postponing?

రెండవది, కండలేరు ప్రాజెక్టులో పైపులైన్ల ద్వారా western partsకు నీటిని సరఫరా చేయడమే that is the only solution. ఏకారణాల వల్ల ఆ విషయంలో డ్రాపయ్యారు? ఎందుకంటే, సుమారు రూ.6,000 కోట్లు నుంచి రూ.7,000 కోట్లతో ఆ ప్రతిపాదన సైంటిఫిక్‌గా ఉంది, implementable అని శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వంలో ఆలోచించి పెట్టారు. దానిని ఈ ప్రభుత్వం డ్రాప్ చేశారు. కనీసం ఈ కారణాల వల్ల డ్రాప్ చేసినట్లుగా మాకు తెలియజేస్తే మేము సంతోషిస్తాము.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఏమిటంటే, ప్రస్తుతం ఏ సోర్సెస్ ద్వారా మేము సరఫరా చేస్తున్నామనే విషయం చెప్పడం జరిగింది. రెండవది, వారు చెప్పింది వాస్తవం, చిత్తూరు జిల్లాలో లేదా రాయలసీమలో బోర్లు వేయాలన్నా 1500 అడుగుల లోతుకు వెళ్లినా నీరు వచ్చే పరిస్థితి లేదు. దానిలో కూడా నాణ్యత కలిగిన నీరు కూడా రాని పరిస్థితిని మనం చూశాము. మొన్ననే సుమారు 140 గ్రామాలకు నీటిని రవాణా చేసిన పరిస్థితిని కూడా మనం చూశాము. అయితే, వీటన్నింటినీ శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలంటే ఒక నూతన పథకాన్ని ప్రవేశపెట్టవలసిన అవసరముంది. దీనికోసం ప్రభుత్వం ఆలోచించి దానికి ఎస్టిమేట్లను కూడా తయారుచేయడం జరిగింది. నేడు చిత్తూరు జిల్లాలో మంచినీటి సమస్య లేకుండా చేయాలంటే కొన్ని రిజర్వాయర్లు ఉన్నాయి. జెర్రికోన రిజర్వాయరు, గార్గేయ నది, సత్యసాయి తెలుగుగంగ కాలువ, అరనియర్ రిజర్వాయరు, పాపాగ్ని నది మొదలైన వాటన్నింటినీ కూడా ఉపయోగించుకుని చిత్తూరు జిల్లాకు నీటిని సరఫరా చేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. దీనికోసం ప్రభుత్వం ఎస్టిమేట్లను తయారుచేసి సుమారు రూ.1130 కోట్లు ఖర్చవుతుందని ఒక అంచనా వేయడం జరిగింది. దానికి ప్రభుత్వం ఆర్థికశాఖ ద్వారా మంజూరుచేయడం కూడా జరిగింది. త్వరలోనే కేంద్రప్రభుత్వంతో కూడా చర్చలు జరిపి ఆ పథకం మంజూరైన తర్వాత చిత్తూరు జిల్లాకు శాశ్వతంగా మంచినీటి సమస్య లేకుండా చేయడం జరుగుతుందని, ప్రభుత్వం దీనికోసం రూ.1130 కోట్లతో ఒక నూతన పథకాన్ని సిద్ధంచేయడం జరిగిందని తమరిద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ బి.చంగల్‌రాయుడు (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, 14 వ ఫైనాన్స్ కమీషన్‌లో సి.పి.డబ్ల్యు. పథకాలను నిర్వహించడానికి జిల్లాలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జిల్లాపరిషత్‌లకు, మండల పరిషత్‌లకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మీకు తెలుసు, ఒకటిన్నర సంవత్సరం నుంచి ఓ అండ్ ఎమ్ చెల్లింపులన్నీ చేయకుండా అలాగే పెట్టుకుని ఉన్నారు. వాటిని ఆదుకోవడానికి మనం ఏదైనా ప్రయత్నం చేస్తున్నామా? 13 వ ఫైనాన్స్ కమీషన్ నిధుల్లో జిల్లాపరిషత్ కు మరియు మండలపరిషత్‌కు కూడా నిధులివ్వడం జరిగింది. 14వ ఫైనాన్స్ కమీషన్‌లో అలా చేయలేదు. దానివల్ల సి.పి.డబ్ల్యు. పథకాలన్నీ నిర్వహించడం చాలా కష్టంగా ఉంది.

మరొక విషయం, నీటి రవాణా బిల్లులన్నీ అనంతపురం, చిత్తూరు మరియు కడప జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్నాయి. ఆ బిల్లులు ఈ సంవత్సరం కాదు, గత సంవత్సరం మార్చి నెలకు సంబంధించినవి. వాటి గురించి త్వరితగతిన ఏదైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, 13వ ఫైనాన్స్ కమీషన్ నిధుల్లో జిల్లాపరిషత్‌కు కొంత వాటా, మండలాలకు కొంత వాటా, మిగిలిన వాటాను పంచాయితీలకు పంపించేవాళ్లం. అయితే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఈ మధ్యనే తీసుకున్న నిర్ణయం వల్ల 14వ ఫైనాన్స్ కమీషన్ నిధులు డైరెక్టరుగా పంచాయితీలకు వెళ్లే పరిస్థితి వచ్చింది. దానివల్ల గౌరవసభ్యులు చెప్పినట్లు వాటర్ స్కీముల నిర్వహణ గానీ, జీతాలకు గానీ ఇబ్బందులు వచ్చాయి. అయితే, ఆ డిపార్టుమెంటు కార్యదర్శి, మేము గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడి ఈ సంవత్సరం నిర్వహణ ఖర్చులకు, వారి జీతాలకు ఇబ్బందులు లేకుండా కొంత మొత్తాన్ని జిల్లాపరిషత్తుకు కేటాయిస్తున్నాము. ఆ సమస్య ఈ సంవత్సరం ఉండదని నేను మనవిచేస్తున్నాను.

రెండవది, గత సంవత్సరం తీవ్ర కరవు పరిస్థితులు రావడం అందరికీ తెలుసు. ఎక్కువ గ్రామాలకు నీటిని రవాణా చేయడం జరిగింది. కొన్ని బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని త్వరలోనే చెల్లించడం జరుగుతుందని తమరిద్వారా సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ పీరుకట్ల విశ్వప్రసాదరావు (స్థానికసంస్థలు–శ్రీకాకుళం): అధ్యక్షా, 2013–14 సంవత్సరంలో ఫేజ్-1 క్రింద బోర్లను మంజూరుచేయడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి సుమారు 140 బోర్లను గ్రామాల్లో వేయడం జరిగింది. ఫేజ్-2 క్రింద ఓవర్‌హెడ్ ట్యాంకులు గానీ, పైపులైన్లు గానీ మంజూరుచేయడం లేదు. మంచినీటి సమస్య ఎక్కువగా ఉన్నది కాబట్టి బోర్లు వేసిన చోట త్వరితగతిన ఓవర్‌హెడ్ ట్యాంకులు మరియు పైపులైన్లు వేసి ప్రజలకు నీటిని సరఫరా చేయవలసిందిగా నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, ఇటువంటి కార్యక్రమాలన్నీ చేయడం కోసం జిల్లా కలెక్టరు వద్ద వెనుకబడిన జిల్లాకు సంబంధించిన గ్రాంటు కూడా ఉంది. బోర్లు, పైపులైన్లు లేదా ఇతర చిన్న పనుల కోసం ఆ గ్రాంటు నుంచి నిధులను విడుదల చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలను జారీచేయడం జరిగింది.

## గిరిజన ఉపాధ్యాయుల సర్వీసుల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం . 9349 (13)
శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన గిరిజన సంక్షేమశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్న టిటిసి & బి.ఎడ్. గిరిజన ఉపాధ్యాయుల సర్వీసులను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ రావెల కిషోర్ బాబు)

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు లేదా గురుకుల పాఠశాలల్లో కాంట్రాక్టు పద్ధతిలో ఉపాధ్యాయులుగా టి.టి.సి. మరియు బి.ఎడ్. పూర్తిచేసిన వారిని మాత్రమే తీసుకుంటున్నారు. వారిలో చాలామంది ఒక సంవత్సరం నుంచి 14 సంవత్సరాల వరకూ సర్వీసును పూర్తిచేసి ఉన్నారు. నేను గతంలో కూడా మంత్రిగారిని దీనికోసం అడగడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఏ రెగ్యులర్ ఉపాధ్యాయుల కంటే వారు తక్కువేమీ కాదు. వారు పనిచేసే పాఠశాలల్లో హాస్టల్ కూడా ఉంటుంది కాబట్టి ఉదయం 8 గంటల నుంచి రాత్రి వరకూ వారు ఆ పాఠశాలల్లో

పనిచేస్తున్నారు. ముఖ్యంగా, గత మూడు, నాలుగు నెలల నుంచి గిరిజన పాఠశాలల్లో కొద్దిమంది విద్యార్థులు మరణించడం జరిగింది కాబట్టి వారికి రాత్రిపూట కూడా డ్యూటీని వేయడం జరుగుతోంది. అదే కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తోన్న బి.సి. లేదా ఎస్సీ పాఠశాలల్లో పనిచేసే కాంట్రాక్టు ఉపాధ్యాయులకు సుమారు రూ.16,000 నుంచి రూ.18,000 జీతాన్ని ఇవ్వడం జరుగుతోంది. కానీ, గిరిజన పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు టీచర్లకు కేవలం రూ.5,000 నుంచి రూ. 7,000 మాత్రమే జీతంగా చెల్లించడం జరుగుతోంది. జీతం విషయంలో కూడా వారికి నష్టమే జరుగుతోంది. సర్వీసు విషయంలో కూడా బి.ఎడ్. మరియు టీచర్ ట్రైనింగ్ కోర్సు పూర్తిచేసినా వారిని రెగ్యులరైజ్ చేయడం లేదు. వారు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వ పాఠశాలలకు చాలా సర్వీసు చేస్తున్నారు. మంత్రిగారు ఈ ప్రతిపాదన లేదు, ఉత్పన్నమే కాదు అని అనడం చాలా విచారకరమైన విషయం. 23 లేదా 24 సంవత్సరాల వయస్సులో వారు కాంట్రాక్టు ఉపాధ్యాయునిగా చేరిన తర్వాత 14 సంవత్సరాల సర్వీసును పూర్తిచేసినట్లయితే సుమారు 40 సంవత్సరాల వయస్సులో వారికి బయట ఎలా పర్మినెంట్ ఉద్యోగం వస్తుంది? కాబట్టి ఆ కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయడం కోసం కన్సిడర్ చేయాలని తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం –ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చాలా కఠినమైన సమాధానం చెప్పారు. బహుశః ఒక కఠినమైన వాస్తవాన్ని ఆయన చెప్పారేమో! ఈ అంశం గతంలో కూడా ప్రస్తావనకు వచ్చింది. అప్పుడు మంత్రిగారు ఈ విధంగా సమాధానం చెప్పలేదు. దానిని పరిశీలిస్తామనే సమాధానం చెప్పారు. దానిపై ఒక హామీ కూడా ఉంది. అది హామీల కమిటీ సమావేశంలో కూడా చర్చకు వస్తూ ఉంది. ఆ హామీని తిరగేసి ఇచ్చేది లేదని ఒక కొత్త హామీని ఇచ్చారు. అది ప్రతికూల హామీ. అది ఎలా కరెక్టు సార్? ప్రస్తుతం గిరిజన సంక్షేమం మరియు సాంఘిక సంక్షేమంలో ఏమి జరుగుతున్నదంటే, జిల్లాపరిషత్ మరియు మునిసిపల్ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులను ఆశ్రమ పాఠశాలలనే పేరుతో గిరిజన పాఠశాలలకు, సాంఘిక సంక్షేమ పాఠశాలలకు పంపించడం జరుగుతోంది. దాదాపు 3.23 లక్షలమందిని ఆవిధంగా పంపిస్తున్నారు. వీరందరూ వెళ్లే పాఠశాలలు ఏవిధంగా ఉంటున్నాయంటే, అక్కడ పార్ట్‌టైమ్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగు, గెస్ట్ లాంటి సకల నామధేయాలతో ఉండే ఉద్యోగులతో ఆ పాఠశాలలను నడిపిస్తున్నారు. అసలు, ఇది ప్రభుత్వ పాలసీయేనా అని నేను ప్రశ్నిస్తున్నాను.

ఉ. 10.30

రెగ్యులర్ ఉపాధ్యాయులు ఉన్నచోట చదువురాదు, పార్టుటైం ఉపాధ్యాయులు ఉన్నచోటే చదువు వస్తుంది కాబట్టి అలాంటి వ్యవస్థే మాకు కావాలనుకుని గిరిజన సంక్షేమంలోనూ, సాంఘిక సంక్షేమంలోనూ అమలుపరచాలనే విధానపరమైన నిర్ణయమేదైనా మీ ప్రభుత్వం తీసుకుందా అని నేను అడుగుతున్నాను.

ఈమధ్య పార్ట్‌టైం టీచర్లతోనే నిర్వహించే ఒక పాఠశాలలో మంచి ఫలితాలు వచ్చాయని ఆ పాఠశాల ప్రిన్సిపాల్‌కు గజారోహణకు తక్కువ కానటువంటి సన్మానాన్ని చేశారు. అంటే ఇలాంటి వాళ్ళతోనే చదువు చెప్పించడం గొప్ప విషయమనే ఉద్దేశంతో ఆ విధంగా చేసి ఉంటే అది చాలా బాధాకరమైన విషయం. మీరు మంచి చదువు కావాలనుకున్న తరువాత దయచేసి మంచి

ఉపాధ్యాయులు అక్కడికి రావాలంటే మీరు రెగ్యులర్ స్కేల్ ఇవ్వండి. అప్పుడు పోటీ ఉంటుంది. మంచి ఉపాధ్యాయులు వస్తారు. మంచి చదువు వస్తుంది. ఉపాధ్యాయులేమో బలహీనులుగా ఉండాలి. విద్యార్థులేమో బలవంతులుగా ఉండాలనే వైవిధ్యం మాకు అర్థం కావడంలేదు.

ఈ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులమీద భయంకరమైన నియంతృత్వం కూడా తాండవిస్తోంది. ఎందుకని ఆ కార్యదర్శిగారు అంత ఉత్సాహంగా ఉన్నారో మాకైతే తెలియదు కానీ 20, 25 సంవత్సరాల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులను చిన్న చిన్న కారణాలతో డిస్మిస్ చేసి పెన్షన్ కూడా రాకుండా చేశారు. ఇది ఎంతవరకు సమంజసం? మీరు మంచి పాఠశాలలు కట్టడాన్ని మేము ఆహ్వానిస్తున్నాము, అలాగే వాటిమీద నాకు చాలా గౌరవముంది. కానీ, ఆ పాఠశాల ఉపాధ్యాయుల మీద మీ వైఖరి మాత్రం గందరగోళపరిచే పరిస్థితి వస్తోంది. ఆ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల పక్షాన రాబోయే నెలల్లో మేము ఒక పెద్ద ఉద్యమాన్ని తీసుకురావాలని కూడా అనుకుంటున్నాము. మీరు దయచేసి కార్యదర్శిగారితో మాట్లాడండి. ఆ ఉపాధ్యాయులను అంత నియంతృత్వంగా చూడకండి. వారిని గౌరవప్రదంగా చూడండి. విద్య అనేది ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉంటుంది. మీరు నియంతృత్వంతో ప్రజాస్వామ్యానికి ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇది చాలా బాధాకరంగా ఉంది. కేవలం మూడు నెలల్లో 9 మందిని డిస్మిస్ చేశారు. 25 మందిని సస్పెండ్ చేశారు. 29 మందిని జోనల్ ట్రాన్స్‌ఫర్స్ చేశారు. ఇంకా రకరకాలైన వేధింపులకు గురవుతున్నవారి సంఖ్య అయితే లెక్కనేలేదు. ఎందుకండీ ఈ రకమైన పాఠశాలలు పెడతారు మీరు? వీళ్ళను చూసి పిల్లలు ఏమనుకోవాలి? ఇది చాలా సీరియస్ అయిన అంశం. We are going to take up a big agitation also. అదికూడా మీ సమక్షంలోనే మంత్రిగారికి చెప్పదలచుకున్నాము.

గతంలో అయిదు సంవత్సరాల సర్వీసు పూర్తిచేసిన కాంట్రాక్టు ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించే వాళ్ళు. ఇప్పుడు మీరు కూడా ఆ విధంగా చేయండి. వాళ్ళందరూ పూర్తిగా అర్హులైన వాళ్ళు. నిరుపేదలు, గిరిజనులు, ఎన్నో తంటాలుపడి వచ్చారు. వాళ్ళను గౌరవంగా చూడండి. మంచి జీతాలు వాళ్ళకిచ్చి విద్యార్థులకు మంచి చదువు చెప్పించండి. అంతేతప్ప బలహీనమైన ఉపాధ్యాయులతో బలమైన విద్య వస్తుందనే సిద్ధాంతానికి మీరు రూపకల్పన చేస్తే మాకు చాలా నష్టం వస్తుంది.

శ్రీ రాము సూర్యారావు (ఉపాధ్యాయ నియోజకవర్గం – తూర్పు, పశ్చిమగోదావరి): అధ్యక్షా, మంచి ఉపాధ్యాయులైతే మంచిగా పాఠాలు చెప్పడానికి అవకాశముంటుంది. వాళ్ళని ఏడిపించడమనేది ఈ సమాజానికి మంచిది కాదు. ముఖ్యమంత్రి గారి స్పందన బాగానే ఉంది. కానీ, అధికారులు ఇలా ఏడిపించడం గురించి అవసరమైతే మంత్రిగారి సహకారంతో ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్ళి ఈ సమస్య పరిష్కరించమని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: చెప్పిందే చెప్తున్నారు.

శ్రీ బి.చంగల్‌రాయుడు: సార్, దీనిమీద పెద్ద హామీ ఇచ్చి ఉన్నారు.

మిస్టర్ ఛైర్మన్: చెప్పిందే చెప్తున్నారు. కొత్తగా చెప్పేది ఏముంది?

డా. బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజకవర్గం –కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, నేను మంత్రిగారిని కోరేదేమంటే కాంట్రాక్టు ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించాలనే అంశంమీద ప్రభుత్వంవారు నలుగురు మంత్రులతో కలిసి ఒక జీ.ఓ విడుదల చేశారు. జీ.ఓ వచ్చినప్పటినుంచి ఒక నెలలోపల ప్రభుత్వానికి నివేదిక సమర్పించమని జీ.ఓలో పొందుపరిచారు. కానీ మంత్రిగారి సమాధానంలో అలాంటి ప్రస్తావన ఏదీ లేదు. అయితే దానిని రెగ్యులర్ చేయడానికి మాత్రం ఒక జీ.ఓ విడుదలచేశారు. అది వాస్తవమా కాదా తెలియజేయమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా పి.ఆర్.సికూడా అందరికీ అమలు చేశారు. గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, గిరిజన పాఠశాలలకు మాత్రం ప్రతిపాదనలు జరుగుతున్నాయన్నారు. కానీ మాకు తెలిసిన సమాచారం ప్రకారం రెసిడెన్షియల్ పాఠశాలలకు మాత్రమే పి.ఆర్.సి అమలుచేసి మిగిలిన వాళ్ళకు అమలుచేయకుండా ఉండడానికి అవకాశం ఉందని తెలిసింది. కాబట్టి గురుకుల పాఠశాలలకు, గిరిజనపాఠశాలలకు కూడా పి.ఆర్.సి అమలుచేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి.చంగల్‌రాయుడు: అధ్యక్షా, నోరులేని గిరిజనుల గురించి మాట్లాడుకుంటున్నాము కదా సార్. ఎంత సమయమిచ్చినా దీనికి తప్పులేదు సార్. The literacy among Girijans is very less. The literacy among Girijan women is very very less. దీనిని బలపరచేదానికి మనం చర్యలు తీసుకోవాలంటే 2014లోనే మంత్రిగారు కొత్తగా పదవి చేపట్టిన సందర్భంలోనే మంచి మాట చెప్పారు. అప్పుడు పరిష్కారం కనుగొన్నారని సంతోషించాము. ఆ ఉపాధ్యాయులకు కనీస వేతనాలనైనా ఇవ్వాల్సిన అవసరం లేదా సార్? మీరు మంత్రిగా చాలా అనుభవం ఉన్నవారు. కేంద్రంలోకూడా పి.ఏగా పనిచేశారు. మా దగ్గర మూడువేలమంది విద్యార్థులుంటే 11 మంది ఉపాధ్యాయులున్నారు. వారు నెలకు రూ.4000 వేతనంతోనే పనిచేస్తున్నారు. మీరు ఇవ్వకపోయినా ఫరవాలేదు వచ్చి చూడమని చెప్పాను. కడపజిల్లా ఇంఛార్జీగా ఉన్నప్పుడు కూడా వారు అడుగుపెట్టలేదు. అక్కడ పనిచేస్తున్నవాళ్ళని క్రమబద్ధీకరించడానికి మీకొచ్చిన కష్టమేంటి? రూ.4000తో ఎలా నడుపుతారు అక్కడ?

శ్రీ రావెల కిశోర్‌బాబు: అధ్యక్షా, గిరిజన సంక్షేమశాఖలో 1510 మంది సిఆర్‌టిలు ఉన్నారు. వారిలో 646 మంది ఇంటర్మీడియట్ చదివి టిటిసి చదివినవాళ్ళే. 864 మంది బిఇడి చదివినవాళ్ళున్నారు. వాళ్ళని స్కూల్ అసిస్టెంట్స్ అంటాము. ముందు వీరి వేతనాలను గురించి మాట్లాడతాను. వీరికి సంబంధించి గత సమావేశాల్లో శాసనపరిషత్తు సభలో హామీ ఇచ్చినమాట వాస్తవమే. అయితే ప్రస్తుతం వారి వేతనం రూ.5500 ఉంది. ఈ వేతనాన్ని పెంచడానికి ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపించాము. ఆర్థికశాఖలో ఫైలుమీద ఒక ఒపీనియన్ ఇచ్చారు. ప్రస్తుతం అర్హత కలిగిన ఈ స్థాయి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రూ.12,000 వేతనం ఇవ్వడం జరుగుతోంది. ఈ ఉపాధ్యాయులను కూడా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా ట్రీట్‌చేస్తే, వారికి రూ.12000 వేతనం వస్తుందని ఆర్థికశాఖవారు పేర్కొన్నారు. మరొకపక్క గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌కు ఈ ఉపాధ్యాయుల వేతనాల పెంపుదల గురించి పంపించారు. అది కూడా పరిశీలనలో ఉంది. త్వరలోనే వీరియొక్క వేతనాలు పెంచుతామని మనవి చేస్తున్నాను. అదేవిధంగా క్రమబద్ధీకరణకు సంబంధించి గౌరవ సభ్యులు చెప్పినట్లుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు ఉద్యోగులున్నారు. వీరందర్నీ క్రమబద్ధీకరించడానికి, ఏ విధంగా చేయాలి, ఎవరికి చేయాలనే

అంశాల పరిశీలనకు కేబినెట్ సబ్ కమిటీ వేశారు. అది వారి పరిశీలనలో ఉంది. కనుక అక్కడ్నుంచి నివేదిక వచ్చిన తరువాత క్రమబద్ధీకరణ ప్రాసెస్ మొదలుపెడతాము.

డిస్మిస్, సస్పెన్షన్, ట్రాన్స్‌ఫర్స్ మొదలైన అంశాల గురించి గౌరవ సభ్యులు ప్రస్తావించారు. తప్పకుండా వీటన్నింటినీ పునఃపరిశీలిస్తాము. ఆ కేసులన్నీ నేను ప్రత్యేకంగా మళ్ళీ ఒకసారి సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటాను. ఉపాధ్యాయుల నియామకాలకు సంబంధించి రాబోయే సంవత్సరంలో ముందుగానే ప్రాసెస్ మొదలుపెట్టి విద్యా సంవత్సరం మొదలుకాకముందే అప్పాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చే విధంగా కూడా చేస్తాము. పి.ఆర్.సికి సంబంధించి ఆర్థికశాఖ మంత్రిగారి నుంచి మార్గదర్శకాలు రాగానే అమలుచేయడం జరుగుతుంది. ఏ.పి.ఆర్.జె.సికి, ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో ఉన్నటువంటి రెసిడెన్షియల్ పాఠశాలలకు అనుమతులిచ్చినట్లు సభ్యులు చెప్తున్నారు. వాటిని పరిశీలించి మా డిపార్టుమెంట్‌లోని సొసైటీ టీచర్స్‌కు కూడా దానిని వర్తింపచేసే విధంగా ఆర్థికశాఖ నుండి అవసరమైన మార్గదర్శకాలు రాగానే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాము.

ఉ.10.40

ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయం ఒకటి చెప్పదలచుకున్నాను. గిరిజనులలో అక్షరాస్యత తక్కువ ఉన్న మాట వాస్తవం. బాలికల అక్షరాస్యత చాలా తక్కువగా ఉంది. ఒక వైపు అక్షరాస్యత పెంచాలి, మరో ప్రక్క క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వాలి, చివరిగా వీరందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ఈ మూడు చర్యలు కూడా ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నాయి. అందుకోసం క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వడం కోసం మొత్తం గిరిజన శాఖలో ఉన్న హాస్టల్స్ అన్నింటిని కూడా రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చడం జరిగింది. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ యొక్క నిర్వహణలో చాలా రిఫార్మ్స్ తీసుకుని వస్తున్నాము. సి.సి టివి కెమెరాలను ఇన్‌స్టాల్ చేసి అక్కడ జరుగుతున్న బోధనా పద్ధతులు, సౌకర్యాలను రియల్ టైమ్‌లో గమనించే విధంగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నాము. దీని ద్వారా చాలా వరకు క్వాలిటీ ఎడ్యుకేషన్ వస్తుందని ఆశిస్తున్నాము.

రెండవది 22 యూత్ ట్రైనింగ్ సెంటర్స్ మొత్తం 13 జిల్లాలలో 7లక్షల ఎస్.ఎఫ్.టి విస్తీర్ణంలో భవనాలు ఉన్నాయి. ఈ భవనాలన్నింటినీ కూడా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు ఇవ్వడం జరిగింది. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా ముప్పైవేల మంది నిరుద్యోగులైన గిరిజన యువతకు యూత్ ట్రైనింగ్ సెంటర్స్‌లో సుమారు వంద కోట్లకు పైగా నిధులు వెచ్చించి వారికి ట్రైనింగ్ ఇస్తూ, ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నాము. పెద్దఎత్తున ట్రైబల్ వెల్ఫేర్‌లో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చి వారియొక్క జీవనశైలిని మెరుగుపర్చుటకు, అభివృద్ధి పర్చుటకు తగిన చర్యలు తీసుకుంటున్నాము.

# నగరి, పుత్తూరు పురపాలక సంఘాలలో ఉద్యోగులు

ప్రశ్న నెం. 9304 (14)
శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) నగరి మరియు పుత్తూరు మునిసిపాలిటీలలో అనేక పదవులు ఖాళీగా ఉన్నాయా ?
ఆ) అయితే, ఆ పదవులు భర్తీ చేయడానికి తీసుకున్న చర్యలేమిటి ?

గౌరవనీయులైన పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (డా. పి. నారాయణ) :
అ) అవునండీ.
ఆ) నేరు నియామకం ఖాళీలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా భర్తీ చేయడానికి చర్యలను తీసుకోవడమవుతున్నది. పదోన్నత ఖాళీలను అర్హులైన అభ్యర్థులతో భర్తీ చేయవలసిందిగా సంబంధితులకు ఆదేశాలను జారీ చేయడమయింది.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు (స్థానిక సంస్థలు – చిత్తూరు): అధ్యక్షా, నగరిలో మంజూరైన పోస్టులు 44 ఉంటే ప్రస్తుతం 14 మంది ఉన్నారు, 30 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పుత్తూరులో మంజూరైన పోస్టులు 42 ఉంటే 23 మంది ఉన్నారు. 19 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నగరి 2005లో 11 పంచాయితీలు కలిపి ఒక మున్సిపాలిటీగా చేశారు. అక్కడ 95 శాతం మంది ఎస్టీలు, బీసీలు ఉన్నారు. మున్సిపాలిటీ వద్దని అప్పటి నుండి ఇప్పటి వరకూ పన్నులు కట్టకుండా ధర్నాలు చేస్తున్నారు. అక్కడ సిబ్బంది కూడా లేరు. పని చేసేవారు లేరు. మాకు మున్సిపాలిటీ అవసరం లేదు, మమ్మల్ని గ్రామ పంచాయితీ క్రిందే ఉంచండి, మాపని మేము చేసుకుంటాము, నిధులు ఇచ్చినా ఇవ్వకపోయినా మా బాధలు మేమే పడుతామని అంటున్నారు. మున్సిపాలిటీని రద్దుచేసి గ్రామ పంచాయితీ కిందే ఉంచితే ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏం ఉంటుంది? దానిని డీ నోటిఫై చేస్తే వారి బాధలేవో వారు పడతారు. నిధులు రావు, సిబ్బంది ఉండరు. They are agitating since 2005, Until now they are not paying taxes and they are not going to the Municipal Office. వారికి మున్సిపాలిటీ రరద్దు చేయాలని కోరుతున్నారు. రెండవది రిక్రూట్‌మెంట్ చేస్తామంటున్నారు, రిక్రూట్‌మెంట్ చేసేలోపు ఇక్కడ పనులకు ఇబ్బంది లేకుండా వేరే మున్సిపాలిటీలలో ఎక్కువ ఉన్నవారిని ఇక్కడకు బదిలీ చేయాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. పి. నారాయణ: అధ్యక్షా, నగరిలో మంజూరైన పోస్టులు 44 ఉంటే ప్రస్తుతం 27 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా పుత్తూరులో మంజూరైన పోస్టులు 42 ఉంటే 18 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయితే నగరిలో ఈ రోజు మనం సీనియర్ అసిస్టెంట్స్‌ను తీసుకుంటే 6 పోస్టులకు గాను 4 ఖాళీగా ఉన్నాయి, జూనియర్ అసిస్టెంట్స్ 8 కి గాను 5 ఖాళీగా ఉన్నాయి. బిల్ కలెక్టర్స్ 8 ఉంటే 4 ఖాళీగా ఉన్నాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లు మొత్తం రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలలో కూడా ఖాళీలు ఉన్నాయి. స్టేట్ మొత్తం తీసుకుంటే ఈ రోజు 1416 పోస్టులు

ఖాళీగా ఉన్నాయి. దీనికి గల కారణం 16.05.2014 వరకు రాష్ట్ర విభజన వల్ల రిక్రూట్‌మెంట్‌పై బ్యాన్ పెట్టారు. తరువాత ప్రమోషన్స్‌కు, రిక్రూట్‌మెంట్స్‌కు బ్యాన్ లిఫ్ట్ చేశారు. తరువాత ప్రమోషన్స్ గురించి వర్కౌట్ చేస్తూ, ఎవరైతే ప్రమోషన్‌కు అర్హులో వారిని ప్రమోట్ చేసి, తర్వాత ఏపిపియస్‌సి ద్వారా రిక్రూట్‌మెంట్ చేసి వీలైనంత త్వరలో నగరి, పుత్తూరుకు తగినంత సిబ్బందిని ఇస్తాము.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు: అధ్యక్షా, స్మార్ట్ విలేజెస్, అమృత్ విలేజెస్ అని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ఎక్కడైనా వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారా, లేదంటే బాగా అభివృద్ధి చెందిన ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి చేస్తారా? వెనుకబడిన ప్రాంతాలను, స్లమ్స్‌ను అభివృద్ధి పరచాలి గాని, దశాబ్దాల క్రితం ఏర్పడిన విశాఖపట్నం, కాకినాడ, హైదరాబాదు, విజయవాడ, తిరుపతి, వరంగల్‌లను స్మార్ట్ సిటీస్‌గా చేస్తారంట. చిత్తూరు జిల్లాలో కొత్తగా ఏర్పడిన 4 మున్సిపాలిటీలు ఎప్పుడో ఏర్పడ్డాయి. వాటిని అభివృద్ధి పరిచేది లేదు, వాటికి నిధులు రావు. ఎందుకు ఇటువంటి పాలసీలను ప్రారంభిస్తారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా రోడ్లు, డ్రైనేజీ, ఇళ్లు వంటి వాటిని అభివృద్ధి చేయకుండా స్మార్ట్ సిటీస్ ను అభివృద్ధి చేస్తారంట. మున్సిపాలిటీల యొక్క పరిధిలో ఉన్న జనాభాని బట్టి నిధులు విడుదల చేయకుండా ఇలాంటి పాలసీల ద్వారా ప్రజలు నష్టపోతున్నారు. రెండవ అంశం మున్సిపాలిటీల రద్దు. నగరిలో పన్నులు విపరీతంగా వేసారు దానిని తగ్గించమంటున్నారు. అందుకు మంత్రిగారు సమాధానం చెప్పాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

డా. పి. నారాయణ: అధ్యక్ష, ఇండియాలో 100 నగరాలను స్మార్ట్‌సిటీస్‌గా అభివృద్ధి పరచడం కోసం కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు ముఖ్యమైన ప్రాంతాలను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా మూడు నగరాలను ఎంపిక చేసారు. అమృతలో ఒక లక్ష కంటే ఎక్కువగా ఉన్న నగరాలను తీసుకున్నారు. మన రాష్ట్రంలో ఆ విధంగా 33 నగరాలు ఉన్నాయి. ఒక లక్ష కంటే తక్కువగా ఉన్న నగర పంచాయితీలున్నాయి. వాటికి ఎక్కువగా ఇబ్బందులు ఉన్నాయి. వాటికి కూడా నిధులు కావాలని కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడుగారిని అడగడం జరిగింది. వాటికి కూడా పాలసీలు తయారు చేసి వీలైనంత తొందరలో నిధులు సమకూరుస్తామన్నారు. ఖచ్చితంగా ఆ పాలసీలు రాగానే నిధులు విడుదల చేస్తామని తెలియజేస్తున్నాను.

## పురపాలక ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్

ప్రశ్న నెం. 9272(15)
శ్రీ ఎం.వి.ఎస్. శర్మ, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) బొబ్బిలి మున్సిపాలిటీ క్రింద పనిచేస్తున్న ఉపాధ్యాయుల పిఎఫ్ అకౌంట్లు సక్రమంగా నిర్వహించడం లేదన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (డా. పి. నారాయణ):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యం.వి.యస్ శర్మ: అధ్యక్షా, అకౌంట్స్ సరిగా నిర్వహించడం లేదనే విషయం వాస్తవం కాదు అని అనను. 2009వ సంవత్సరంలో 010 హెడ్ క్రింద జీతాలు ఇవ్వడం మొదలు పెట్టారు. అప్పటి నుండి విడివిడిగా ఉద్యోగులకు పి.ఎఫ్, జి.పి.ఎఫ్ ఖాతాలు తెరవాలి. ఇప్పటి వరకు ఆ డబ్బులు ఎక్కడ ఉన్నాయో, మిస్‌లేనియస్ ఖాతా తెరచి దానిలో వేస్తున్నారు. మిస్‌లేనియస్ ఖాతాలో పి.యఫ్ నిర్వహించడం సక్రమమైన పని అవుతుంది అని మున్సిపల్ మంత్రిగారు అనుకుంటున్నారా? is it proper way ? రెండవ అంశం ఏమిటంటే డి.ఏ. ఎరియర్స్ వచ్చినప్పుడు ఎక్కడ జమ అవుతున్నాయో తెలియదు.

మూడవ అంశం ఏమిటంటే పి. ఎఫ్. అకౌంట్ ప్రతి సంవత్సరం Annual Statement of P.F. సంబంధిత ఉద్యోగికి ఇవ్వాలి. అలా ఇవ్వక ఏడు సంవత్సరాలు గడిచింది. మేము సక్రమంగా నిర్వహిస్తున్నామని క్రింద అధికారులు రాసి పంపిస్తే దానినే మంత్రిగారు ఇక్కడ చదువుతారు. ఎందుకండీ ఇలాంటి ప్రశ్నలన్నీ మేము వేయడం? 2009వ సంవత్సరం నుండి జరుగుతోంది. ఇప్పుడు 2016వ సంవత్సరం. ఉద్యోగులకు లోన్ పెట్టుకోవడానికి లేదు మరియు పి.ఎఫ్ కట్ అవుతుందో లేదో తెలియదు. ఇది బొబ్బిలి మున్సిపాలిటీలోనే కాదు అధ్యక్షా, రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. దీనిని ఎంత కాలం భరించాలని అడుగుతున్నాను అధ్యక్షా.

ఉ.10.50

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఇది చాలా సులభంగా పరిష్కారం అయ్యే విషయం. ఇప్పటికే ఆర్థిక శాఖ వారు దీనికి సంబంధించిన అంగీకారాన్ని కూడా తెలియజేశారు. కాకపోతే, మున్సిపాలిటీలకు సంబంధించిన ఆడిట్ జరిపి, ఆ వివరాలు తెలియజేయండని అడిగారు. నాకు తెలిసి 90 శాతం పైగా మున్సిపాలిటీలలో ఆడిట్ జరిగింది. ఆర్థికశాఖ వాళ్లు దీనికి వ్యతిరేకమేమీ కాదు. వాళ్లు స్పష్టంగా జిపియఫ్ ఇవ్వడానికి అంగీకారం తెలియజేశారు. మంత్రిగారు, ఈ పనిని కనుక చేసినట్లయితే చరిత్రలో చాలా గొప్ప పాత్రను పోషించినటువంటి వారవుతారు. రెండు సంవత్సరాల నుంచి ఈ విషయం అటూఇటు తిరుగుతూనే ఉంది. ఈ సమస్య అన్ని మున్సిపాలిటీలలో ఉంది. డి.ఏ వచ్చినప్పుడు పియఫ్ ఖాతాల్లోకి వచ్చేది జమ కావడం లేదు. నెల్లూరులోనే కాదు అన్ని చోట్ల ఈ సమస్య ఉంది. పదవీ విరమణ జరిగినప్పుడో లేదా మరణించినప్పుడో పి.ఎఫ్ రావడం చాలా గగనంగా ఉంది. కమీషనర్లు వారి సొంత అకౌంట్లలో వేసుకున్న పరిస్థితులు కూడా కొన్ని చోట్ల ఉన్నాయి. కాబట్టి దీనిని శాశ్వతంగా నిలిపివేసే ఏర్పాట్లు చేయమని కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.యస్. శర్మ : అధ్యక్షా, పిఎఫ్ అనేది వాళ్ల హక్కు. దానికి సంబంధించిన చట్టం కూడా ఉంది.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఈ మున్సిపల్ టీచర్లకు సంబంధించిన సర్వీసు రూల్స్ ఫైల్ అంతా పూర్తయిపోయి, ఫైనాన్స్ వాళ్లందరూ అప్రూవ్ చేసుకొని మీ దగ్గరకు వచ్చి రెండు సంవత్సరాలైంది. దాని మీద సంతకం పెట్టి ఆ సర్వీసు రూల్స్‌ని బయటకు తీయండి. అదే విధంగా విద్యాశాఖకు, మున్సిపాలిటీలో పనిచేసే టీచర్లకు సంబంధమే లేకుండా పోయింది. అందువల్ల వారిచ్చే పోస్టులు గానీ, నిధులు గానీ, వాళ్లిచ్చే అదనపు తరగతి గదులు గానీ వీళ్లకు రావు. కొత్త పాఠశాలలు ప్రారంభించాలన్నా అవకాశం లేదు. కాబట్టి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని, మున్సిపాలిటీశాఖ ముఖ్య కార్యదర్శిని ఇద్దరినీ ఒకచోట సమావేశ పరిచి, విద్యాశాఖకు ఉన్నటువంటి పథకాలు, అవకాశాలు మున్సిపాలిటీ వాళ్లకు కూడా ఇవ్వమని చెప్పి ఒక సమావేశం ఏర్పాటు చేయండి. అలాగే, మేము కన్నబాబు (డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) వద్దకు వెళ్లి ఈ మొత్తం వివరాల గురించి దాదాపు మూడున్నర గంటల పాటు మాట్లాడి వచ్చాము. ఆయన నిము షాలతో సహా రాసుకున్నారు. దయచేసి మీరు దాని మీద మనసు పెట్టండి. మంత్రి గారిది కూడా నెల్లూరు జిల్లానే. కానీ మాకు సార్ అందుబాటులో ఉండరు. ఇక్కడైతే అందుబాటులో ఉంటారు కాబట్టి, మాకు కొంచెం మాట్లాడడానికి అవకాశమివ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : బాల సుబ్రహ్మణ్యంగారు ఇది టూమచ్. మంత్రిగారు అందరి వాడని అందరూ అంటుంటే, మీరు అందని వాడని అంటున్నారు.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : అందరి వాడే సార్. నెల్లూరు వాడు కాదు. మీరు కొద్దిగా దానిని టేకప్ చేయండి సార్. It is a matter of one week for you.

డా. బచల పుల్లయ్య : అధ్యక్షా, మంత్రిగారికి నేను విన్నవించేదేమంటే, మిత్రుడు చెప్పినట్లుగా, మున్సిపల్ శాఖ యాజమాన్యంలో చాలా సంవత్సరాల నుంచి కూడా పాఠశాలలు నడ పబడుతున్నాయి. వారికి సర్వీసు రూల్స్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరముంది. చాలా మంది ఉపాధ్యాయులు ఈ విషయంలో బాధ పడుతున్నారు. అదేవిధంగా రెండవ అంశం – ఉపాధ్యాయులకు సంబంధించిన ఏ జీ.ఓ. వచ్చినా కూడా జిల్లాపరిషత్తులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు అంటున్నారే గాని మున్సిపాలిటీ ఉపాధ్యాయులని ఎక్కడా వివరించడం లేదు. మళ్లీ మున్సిపాలిటీకి సంబంధించి ప్రత్యేకంగా ఒక జీ.ఓ రావాల్సిన అవసరముంది. ఆ రకంగా కాకుండా ఉపాధ్యాయులందరికీ ఒకే జీ.ఓ. వస్తే బాగుంటుందని చెప్పి, మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం– శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): అధ్యక్షా, 2004వ సంవత్సరం తరువాత కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంలో ఉద్యోగులు జాయిన్ అవుతున్నారు. దానిలో 10 శాతం ప్రభుత్వం, 10 శాతం ఉద్యోగి నగదును డిపాజిట్ చేయాలి. అది కూడా వాళ్ల అక్కౌంట్లో ఎక్కడా జమ అవడం లేదు. పి.ఎఫ్ అక్కౌంట్లు లేకపోవడం వల్ల ఈ సమస్య ఎదురౌతోంది. దయచేసి 010 హెడ్ ఇచ్చినప్పుడు జిల్లాపరిషత్తుల్లో పియఫ్ ఏ రకంగా నడిపిస్తున్నామో, అదేవిధంగా వీరికి కూడా చేయాలి. అసలు పియఫ్ అనేది మున్సిపాలిటీకి లేదు సార్. కేవలం మున్సిపల్ కమీషనర్లు, ఉద్యోగులు కలిసి దానిని నిర్వహిస్తున్నా

రు. అంతే తప్ప అది ఎక్కడా లేదు. దయచేసి వారికి ఆ సౌకర్యాన్ని పునరుద్ధరించమని మిమ్మల్ని కోరుతున్నాను.

డా. పి. నారాయణ : అధ్యక్షా, బొబ్బిలి మున్సిపాలిటీలో మొత్తం 101 మంది టీచర్లు ఉన్నారు. అందులో 01.09.2004 ముందు నియమించబడిన వారు 65 మంది కాగా, 01.09.2004 తర్వాత నియమించబడిన వారు 31 మంది ఉన్నారు. ఈ 31 మందికి ఈరోజు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అప్లై అయ్యి, దాని ద్వారా పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. అంతకు ముందు నియమించబడిన 65 మందికి మాత్రం గ్రామీణ వికాస బ్యాంకు, బొబ్బిలిలో నిర్వహిస్తున్నారు. దానికి సంబంధించిన వివరాలు మొత్తం నా దగ్గర ఉన్నాయి. ఆ వివరాలను సభ్యులకు పంపిస్తాను. అదేవిధంగా మిగతా సభ్యులు చెప్పినట్లుగా, సర్వీసు రూల్స్ అనేది చివరి దశలో ఉన్నది. దానిని వీలైనంత తొందరగా పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. అలాగే విద్యాశాఖలో కూడా కో-ఆర్డినేట్ చేసుకొని ఆ జీ.ఓ.లు ఎప్పటికప్పుడు మున్సిపల్ పాఠశాలలకు కూడా వర్తించేలా చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, జనరల్ ప్రావిడెంట్ ఫండ్ క్రింద మార్చడానికి ఫైనాన్స్ డిపార్ట్‌మెంటుకి మున్సిపల్ అక్కౌంట్స్ ఆడిట్ కానందువల్ల వాళ్లు వివరాలు ఇవ్వలేదు. అది ఆగిపోయింది. ఆ వివరాలు కావాలంటే మేము ఇస్తాము.

డా. పి. నారాయణ : అధ్యక్షా, ఆర్థిక శాఖతో దాని గురించి చర్చిస్తాము.

## నీరు–చెట్టు పథకం

ప్రశ్న నెం.9357 (16)
సర్వశ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పిల్లి సుభాష్‌చంద్రబోస్, దేవసాని చిన గోవిందరెడ్డి, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన సాగునీరు, ఆయకట్టు అభివృద్ధి మరియు జలవనరుల శాఖ మంత్రిగారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) 2014-15, 2015-16 మరియు 2016-17 ఆర్థిక సంవత్సరాల కొరకు నీరు–చెట్టు పథకం క్రింద విడుదలైన వివరాలు జిల్లా వారీగా తెలపండి?

ఆ) ఈ పథకం అమలు చేయడంలో ఏవేని అవకతవకలను గుర్తించడమయిందా?

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకొన్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన సాగునీరు ఆయకట్టు అభివృద్ధి మరియు జల వనరుల నిర్వహణ శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు)

అ) నీరు–చెట్టు పథకం క్రింద సంవత్సరం వారీగా విడుదలైన నిధుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.
2014-15 - 0.37కోట్లు

2015-16 - 496.63కోట్లు

2016-17 - 184.75కోట్లు ( 02-09-2016 తేదీ నాటికి)

జిల్లా వారీగా వివరణలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

NEERU – CHETTU- Year Wise Funds Released

| Sl. No. | District | Funds released Rs. In Crores | | |
|---|---|---|---|---|
| | | 2014-15 | 2015-16 | 2016-17 |
| 1. | SRIKAKULAM | | 21.61 | 20.8165 |
| 2. | VIZIANAGARAM | | 4.54 | 17.0941 |
| 3. | VISAKHAPATNAM | | 5.55 | 5.8679 |
| 4. | EAST GODAVARI | | 2.3 | 0.9419 |
| 5. | WEST GODAVARI | | 47.82 | 6.299 |
| 6. | KRISHNA | 0.1571091 | 65.24 | 28.0835 |
| 7. | GUNTUR | | 24.19 | 12.8827 |
| 8. | PRAKASAM | | 87.24 | 23.1479 |
| 9. | SPSR NELLORE | | 71.12 | 8.4355 |
| 10. | YSR KADAPA | 0.0860997 | 28.18 | 12.0551 |
| 11. | KURNOOL | 0.0326542 | 10.95 | 18.5757 |
| 12. | ANANTHAPUR | 0.0948409 | 28.07 | 28.2915 |
| 13. | CHITTOR | | 99.82 | 2.2626 |
| | **Total** | **0.3707039** | **496.63** | **184.7539** |

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (స్థానికసంస్థలు – గుంటూరు): అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన దానిలో అంకెలు తప్ప, మిగతాచోట్ల లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని చాలా సులువుగా సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలు చాలా ప్రతిష్టాత్మకమైనవి. అందరూ కూడా అవి చాలా ఉపయోగకరంగా ఉంటాయని ఆశించారు. కానీ ఏ గైడ్‌లైన్స్ కూడా దీనిలో అనుసరించడం లేదనేది అందరిలో, ప్రజల్లో కూడా ఉన్న ఆలోచన. ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి ఎక్కువగా నిధులు వస్తున్నాయి. ఈ పనులు చేపట్టే ప్రాంతాల్లో ఎక్కువగా గ్రామ సభలు గానీ, పంచాయితీ తీర్మానం గాని లేకుండానే జరుగుతున్నాయి. వాళ్లు నేరుగానే పనులు చేస్తున్నారు. అది మీ దృష్టికి వచ్చిందా? అంతేగాకుండా, దానిలో చాలా అవకతవకలు ఉన్నాయి. రెండవది – జన్మభూమి కమిటీ. దాని తరువాత నీటి సంఘాలు. ఈ నీటి సంఘాలన్నింటిని మీరు యూనానిమస్‌గా పార్టీకి సంబంధించిన వారికే ఇచ్చారు. గతంలో వేసిన నామినేషన్ మీద ఐదు లక్షల రూపాయల నుండి పది లక్షల రూపాయలకు పెంచారు. కోటి రూపాయలుంటే దానిని పది భాగాలు చేసి రూ.10 లక్షలు ఇస్తున్నారు. బెంచ్ మార్క్ సర్వే జరగాలి. ప్రతి పని చేసేప్పుడు బెంచి మార్క్ లెవల్స్ తీసేయాలి. ఆ లెవల్స్ ప్రకారం పని జరిగిందా లేదా అనేది చెక్ మెజర్‌మెంట్స్ తీయాలి. ఈ పనులేవి జరగడం లేదు సార్. అదేవిధంగా ఈ మధ్య జరిగిన పనులకు సంబంధించి దాదాపు రూ.230 కోట్లు బకాయిలు ఉన్నాయనే మాట విరివిగా వినపడుతోంది, వాటి విషయం కూడా దయచేసి చెప్పవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 11.00

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, నీరు–చెట్టు పథకం చాలా ఉన్నతమైన పథకం. ఈనాడు జూలై మాసం చివరి ప్రాంతంలో గానీ, ఆగస్టు మాసంలో గానీ వర్షపాతాలలో వచ్చిన తేడాల వల్ల రైతాంగం కొంచెం ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయి. ఈనాడు సుమారుగా రాష్ట్ర వ్యాప్తంగా 45,000 చెరువులలో పెద్దఎత్తున ఈ నీరు–చెట్టు పథకం ద్వారా జలసంరక్షణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అందుకోసం వాటర్ రిసోర్సెస్ డిపార్టుమెంటు గానీ, ఉపాధి హామీ పథకం ద్వారా రూరల్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంటు చేసిన పనుల వల్ల, కాలువలలోను, చెరువులలోను నిలచిన నీరు వల్ల పంట సంజీవని కార్యక్రమం క్రింద దాదాపు 71,000 కుంటలలో త్రవ్విన నీటి వల్ల కూడా ఈ కష్టకాలంలో నీరు ఆదుకోవడానికి అవకాశం ఉంది.

జూన్ మాసంలో దాదాపు 93 మిల్లీ మీటర్ల వర్షపాతానికి గాను 158 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వాటివల్ల రైతాంగమంతా సంతోషంతో పెద్దఎత్తున వ్యవసాయ పనులను మొదలు పెట్టారు. జూలై మాసంలో 151 మి.మీ.కు గాను 121 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. అంటే దగ్గర దగ్గరగా –20 శాతం తక్కువ వర్షం పడింది. దానివల్ల పొలాలలో తడి ఎక్కువగా లేని పరిస్థితి వచ్చింది. ఆగస్టు మాసంలో 158 మి.మీ.లకు గాను, కేవలం 88 మి.మీ.ల వర్షం పడింది. అందువలన దాదాపు –44 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఈ సెప్టెంబర్ మాసంలో కూడా ఇప్పటి వరకు 42 మి.మీ.లకు గాను కేవలం 23 మి.మీ.ల వర్షం పడింది. ఈ నెలలో దాదాపు 45 శాతం తక్కువగా ఉన్నది.

ఈ నీరు–చెట్టు పథకం కానీ, ఉపాధి హామీ పథకం కానీ అన్నీ కూడా గైడ్‌లైన్స్ ప్రకారం గ్రామ సభల ద్వారా కానీ, అన్ని శాఖల ద్వారా తగిన జాగ్రత్తలు తీసుకుని అన్ని కార్యక్రమాలను చేపట్టాము. అందువలనే మొన్న పంటతడి ఇచ్చే కార్యక్రమంలో కానీ, పంట సంజీవనీ ద్వారా కుంటలు కానీ, చెరువులలో నీరు మొదలైనవన్నీ కూడా చాలా పెద్దఎత్తున రైతులను కాపాడినాయి. రైతులు నమ్మకంతోను, విశ్వాసంతోను దాదాపు 90 లక్షల ఎకరాలలో పంటలను పండించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాలన్నింటిని ముఖ్యమంత్రిగారు కూడా స్వయంగా పర్యవేక్షించారు. అలాగే చిత్తూరు జిల్లాలోని గుమ్మసముద్రం దగ్గర చెరువులలో పనులను మొదలు పెట్టేటప్పుడు కూడా చాలామంది ధర్నాలు చేసి, అడ్డంపడ్డారు. ఆ చెరువులకు నీళ్ళు రావు. అది రాయలు త్రవ్విన చెరువులు. దాదాపు 30 సంవత్సరముల నుంచి అందులో నీళ్ళు లేవు. ఆ చెరువులో నీరు–చెట్టు కార్యక్రమం చేస్తున్నారని నేను, ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతాలకు వెళుతుంటే, మేము వెళ్ళకుండా చాలా మంది మాకు అడ్డం పడి, ధర్నాలు కూడా చేశారు. కానీ, చిత్తూరు జిల్లాలోని గుమ్మసముద్రంలో నీరు–చెట్టు కార్యక్రమాన్ని ప్రారంభం చేసిన తరువాత బ్రహ్మాండంగా నీళ్ళు వచ్చాయి. ఈరోజుకి కూడా అక్కడ నీళ్ళు ఉన్నాయి. మొన్న నేను ఆ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు కూడా చూసి వచ్చాను.

అధ్యక్షా, ఎందుకంటే ఈ కార్యక్రమాల ద్వారా వేల సంఖ్యలో పనులు జరిగాయి. క్వాలిటీ కంట్రోల్ ద్వారా, విజిలెన్స్ ఎంక్వైరీ ద్వారా, ఉపాధి హామీ ద్వారా, గౌరవ మంత్రివర్యులు చెప్పిన దాని ద్వారా అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకోవడం వలన ఈనాడు రాష్ట్రంలోని అన్ని చెరువులు కూడా జలసిరితో కళకళలాడుతున్నాయి. గౌరవ సభ్యులు చెప్పిన సూచనలను కూడా తప్పకుండా

పరిగణనలోకి తీసుకుంటాము. గౌరవ సభ్యుల దృష్టికి ఏమైనా అంశాలు వచ్చినట్లయితే, వాటిని తమకు తెలియజేస్తే తక్షణమే ప్రతిస్పందించి, అవసరమైతే ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువెళతామని తమ ద్వారా సభకు తెలిజేస్తున్నాను. అలాగే, ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొట్టమొదటి మాట ఈ రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, నీటికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. ఈ రోజున నీరు-చెట్టు కార్యక్రమం ద్వారా ఏకాభిప్రాయం కలిగిన వారు దాదాపు 36,000 మంది నీటి సంఘాల సభ్యులుగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాలలో భాగస్వాములయ్యారు. అదేవిధంగా గౌరవ సభ్యులు ఏవైనా వారి దృష్టికి వచ్చిన అంశాలు చెప్పినట్లయితే, వాటిని కూడా తప్పకుండా పరిశీలిస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఎక్కడైతే భూసార పరిరక్షణకు సంబంధించిన ఫలితాలు తక్కువగా వస్తున్నాయో, అక్కడ వ్యవసాయ అధికారుల సలహాలను తీసుకోవడమే కాకుండా, వివిధ రకాల సమాచారాన్ని అంతా క్రోఢీకరిస్తున్నాము. అలాగే, ఉష్ణోగ్రతలు మరియు వర్షపాత నమోదు వివరాలను మరియు ఉపగ్రహ సమాచారాలను కూడా దగ్గర పెట్టుకుంటున్నాము. అలాగే సాయిల్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ, నీటి పారుదల శాఖ, అటవీ శాఖ ద్వారా కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని తీసుకుంటున్నాము. అలాగే, గ్రామీణాభివృద్ధి ద్వారా ఉపాధి హామీ పథకాల ద్వారా సమగ్ర జల విధానం కార్యక్రమాలను చేపడుతున్నాము. అలాగే, పట్టిసీమ ద్వారా దాదాపు 15.9 టిఎంసిలు అనగా 16 టిఎంసీల నీరు కూడా అందుబాటులో ఉంది. ఆ నీరు కృ ష్ణాడెల్టాను కాపాడడం వల్ల రాయలసీమ ప్రాంతంలో జూలై, ఆగస్టు మాసాలలో నీరు అందివ్వగలిగాము.

ఆగస్టు మాసంలో నీరును అందించడం ద్వారా పుష్కరాల సమయంలో దాదాపు 7 లక్షల మంది అనంతపురం, కర్నూలు జిల్లాలలోను, జీడిపల్లి రిజర్వాయరులో లక్షలాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. జీడిపల్లి, డోన్, పత్తికొండ మొదలైన ప్రాంతాలలో నీటిని అందించాము. రాబోయే రోజులలో ఇంకా పెద్దఎత్తున నీటిని అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటాము. ప్రక్క రాష్ట్రాలలో కూడా మా మీద ఫిర్యాదుల మీద ఫిర్యాదులు పెట్టినా, రాయలసీమలోని నాలుగు జిల్లాలలోని అన్ని ప్రాంతాలకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తూ, ఎప్పటికైనా ఈ కార్యక్రమాల ద్వారా అభివృద్ధిని ముందుకు తీసుకువెళతామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, గౌరవ మంత్రిగారి ప్రక్కనే డెప్యూటీ ఛైర్మన్‌గారు ఉన్నారు. ఆయన మంత్రిగారితో కూడా ఇంత లెంగ్తీ ఆన్సర్ ఎందుకని చెపితే బావుండేది. మేము మంత్రిగారు పుష్కరాల దగ్గర నుంచి చెపుతారని ఊహించలేదు. ఆ సమాచారాన్ని కూడా చెప్పినందుకు చాలా సంతోషం. మేము అడిగిన విషయం చెప్పకుండా, పుష్కరాల నుంచి ఉన్న సమాచారం అంతా ఇచ్చారు. మేము ముందుగానే ఈ పథకం చాలా మంచిదని చెప్పాము. ముఖ్యమైన పథకం కాదనేది ఎక్కడా లేదు. కానీ, ఈ పథకాలు అమలు జరిగేదానిలో ఉన్న లోటుపాట్లు ఏమైనా గౌరవ మత్రిగారి దృష్టికి వచ్చాయా, వస్తే వాటిని ఏమైనా సరిదిద్దారా అని అడిగాను. గ్రామసభలలో ఎక్కడా పనులు జరగడం లేదు, వాటిని గౌరవ మంత్రిగారు ఒకసారి పరిశీలిస్తే బావుంటుంది. ఎక్కడా గ్రామ సభలు పెట్టి, వాటిల్లో తీర్మానాలు తీసుకోవడం లేదు.

వాళ్ళు తక్షణమే పనులన్నింటిని విడగొట్టి నామినేషన్ పద్ధతిలో ఇస్తున్నారు. వాటికి సంబంధించి మంత్రిగారిని పరిశీలించమని అడిగాను. నెల్లూరు, చిత్తూరు ప్రాంతాలలో కూడా గతంలో పడ్డ వర్షాల వలన నీటి వృద్ధి కూడా పెరిగింది. అందులో ఎటువంటి అనుమానం లేదు. నేను వాటి గురించి చెప్పడంలేదు. మీరు చేపట్టిన కార్యక్రమాలలో కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి, వాటి అమలు విషయంలో ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా, అవి మీ దృష్టికి వస్తే మంత్రిగారిని సరిచేయమని అన్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఉపాధి హామీ కార్యక్రమం క్రింద అన్ని జాగ్రత్తలను తీసుకుని, సంబంధిత అధికారులు కానీ, మంత్రులు కానీ, ఉపాధి హామీ కార్యక్రమం ద్వారా ఖర్చు పెట్టే డబ్బు అంతా కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గైడ్‌లైన్స్ ప్రకారం సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలను చేపడుతున్నాము. మా శాఖ పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఆయా జిల్లా కలెక్టర్లను బాధ్యులుగా పెట్టి, వారు అన్ని జాగ్రత్తలు తీసుకుని, ఈ కార్యక్రమాన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్ళాలో తీసుకువెళతాము. గౌరవ సభ్యుల దృష్టిలో ఇంకా ఏవైనా అంశాలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా వాటిని కూడా పరిశీలిస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య (శాసనసభా నియోజకవర్గం) (మైకు లేదు) : సార్, నేను గౌరవ మంత్రిగారిని ఒక రిక్వెస్ట్ చేస్తున్నాను. ఎప్పుడు మా సతీష్‌ని (శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి) గడ్డం బారి నుండి విముక్తి చేస్తారో, దానిని త్వరగా చేయమని కోరుతున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి (శాసనసభా నియోజకవర్గం) (మైకు లేదు) : అది సప్లిమెంటరీ ప్రశ్నగా అడగండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, గత రెండు సంవత్సరాల నుంచి పాపాలు వెంటాడుతున్నాయి. ఆ పాపాలన్నీ కూడా వదిలించుకుని, అవుకు రిజర్వాయరు దగ్గరకు వచ్చి చేరాము. ఆ రిజర్వాయరులో ఒక దగ్గర కొంచెం ఇబ్బంది వచ్చింది. అక్కడ కూడా దేశంలో టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌ని పిలిపించి అవుకు టన్నెలులోని ఫాల్ట్ జోన్ నుంచి బయటపడితే, నీరు పారుతుంది. అదేవిధంగా ఎస్ఆర్‌బిసి, అవుకు మొదలైన వాటికి సంబంధించి గౌరవ సభ్యులందరికీ తెలుసు. ఈరోజున అన్ని రిజర్వాయర్లలో, ట్యాంకులలోను, చెరువులలోను బ్రహ్మాండంగా నీరు అందుతోంది.

శ్రీ సి. రామచంద్రయ్య : (మైకు లేకుండా) ఆ దెయ్యాలు, భూతాలు మీ దగ్గరే ఉన్నారు. ముందు వాటిని కంట్రోల్ చేయండి చాలు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు ఏవైతే సూచనలు, సలహాలు చేశారో, ఈ కార్యక్రమాల ద్వారా తీసుకు వెళ్ళే నీటిని అంతా తప్పనిసరిగా ఫుల్‌ఫిల్ చేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ రాము సూర్యారావు : అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయం తమ ద్వారా తెలియజేయాలి. ఉభయ గోదావరి జిల్లాలను కలుపుతూ . . . . . .

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ రాము సూర్యారావు గారు దయచేసి కూర్చోండి.. ప్లీజ్.

శ్రీ రాము సూర్యారావు : సార్, ఇది చాలా ముఖ్యమైన విషయం. మీరు నిన్న కూడా ఇలాగే చేశారు. ఇది ఇంపార్టెంట్ విషయం.

మిస్టర్ ఛైర్మన్ : ప్లీజ్, ప్లీజ్ కూర్చోండి...

శ్రీ రాము సూర్యారావు : (మైకు లేకుండా) అధ్యక్షా, ఉభయ గోదావరి జిల్లాలను కలుపుతూ వంతెన వేశారు. అక్కడ మొక్కలు ఎండిపోతున్నాయి. వాటి గురించి చెపుతున్నాను మీకు. ఒక ప్రక్కన మొక్కలు ఎండిపోతుంటే, వాటిని మంత్రిగారి దృష్టికి తీసుకురావద్దా? వనం–మనం కార్యక్రమాన్ని కూడా పెట్టారు.

మిస్టర్ ఛైర్మన్ : రామూ గారు ప్లీజ్ సిట్‌డౌన్. Nothing will go on record. Now, I am going to take-up Question No. 9323. Mr. Thippe Swamy, please, put your Question.

## <u>పరిశ్రమలకు ప్రోత్సాహకాలు</u>

ప్రశ్న నెం.9323(17)
శ్రీ గుండుమల తిప్పేస్వామి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో పరిశ్రమ ఏర్పాటుకు సమకూర్చిన ప్రోత్సాహకాల వివరాలు ఏమిటి?

(ఆ) జిల్లా వారీగా వాటి కోసం సేకరించిన భూమి విస్తీర్ణం ఎంత?

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి తరఫున ఆర్థిక శాఖా మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు)

(అ) వివిధ సెక్టోరల్ పాలసీల క్రింద రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటు కోసం అనేక ప్రోత్సాహకాలను ఇవ్వడం జరుగుతున్నది. అవేవంటే పెట్టుబడి సబ్సిడీ, వ్యాట్/ సిఎస్‌టి తిరిగి చెల్లింపు, విద్యుత్ ఖర్చుల తిరిగి చెల్లింపు, స్టాంపు డ్యూటి తిరిగి చెల్లింపు, వడ్డీ సబ్సిడీ తిరిగి చెల్లింపు మున్నగునవి.

(ఆ) భూ సేకరణ ఒక నిరంతర ప్రక్రియ. పారిశ్రామికీకరణ ప్రక్రియ అవసరాల ఆధారంగా ఏపిఐఐసి ఏర్పడినప్పటి నుండి అది ఈ ప్రక్రియను చేపట్టింది. ప్రస్తుతం వివిధ జిల్లాలలో లభ్యంగా ఉన్న భూమి వివరాలను అనుబంధంలో ఇవ్వడమయింది.

## అనుబంధం – 1

**పరిశ్రమల ఏర్పాటు కోసం జిల్లావారీగా సేకరించిన భూమికి సంబంధించి శ్రీ గుండుమల తిప్పేస్వామి, ఎం.ఎల్.సి. అడిగిన ప్రశ్న నెం.9323లోని (బి) ప్రశ్నకు సమాధానం.**

| ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కోసం జిల్లావారీగా ఏపిఐఐసి స్వాధీనంలో ఉన్న భూమి వివరాలు | | |
|---|---|---|
| **వరుస సంఖ్య** | **జిల్లా** | **విస్తీర్ణం (ఎకరాలలో)** |
| 1. | శ్రీకాకుళం | -- |
| 2. | విజయనగరం | 36.21 |
| 3. | విశాఖపట్టణం | 1011.73 |
| 4. | తూర్పు గోదావరి | 142.35 |
| 5. | పశ్చిమ గోదావరి | -- |
| 6. | కృష్ణా | 1144.93 |
| 7. | గుంటూరు | -- |
| 8. | ప్రకాశం | 4289.35 |
| 9. | నెల్లూరు | 1565.56 |
| 10. | చిత్తూరు | 2541.65 |
| 11. | కడప | 128.06 |
| 12. | అనంతపురము | 4024.98 |
| 13. | కర్నూలు | 12652.98 |
| | **మొత్తం** | **27537.80** |

అధ్యక్షా, ఏపిఐఐసికి సంబంధించి ఇప్పటివరకూ దాదాపు 27,537.80 ఎకరాల భూమి ఉంది. అనంతపురమునకు సంబంధించినంతవరకూ దాదాపు 4,024.98 ఎకరాలు ఉంది. మిగిలిన వాటికి సంబంధించిన అనుబంధం అంతా సభలో పెట్టడం జరిగింది. అధ్యక్షా, ఇన్‌సెన్‌టివ్స్‌కు సంబంధించి చాలా వరకు మంజూరు చేశాము. ఎందుచేతనంటే జవాబులు అంతా అనుబంధంలో పెట్టాము కాబట్టి, ఇప్పటి వరకు గత ప్రభుత్వంలో ఇవ్వనటువంటి ఇన్‌సెన్‌టివ్స్‌ను కూడా అంటే దాదాపు రూ.1400 కోట్లను విడుదల చేయడం జరిగింది. కాబట్టి, ఏవైతే పరిశ్రమలకు సంబంధించిన అంశాలు ఉన్నాయో అందుకు సంబంధించి ఇవ్వవలసినవన్నీ ఇచ్చేశాము. అదేవిధంగా జూన్, 2014 తరువాత కూడా కొన్ని నిధులను మంజూరు చేశాము. ఇప్పటివరకూ దాదాపు రూ.715 కోట్లను మంజూరు చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం దాదాపు రూ.2,084 కోట్లను పాత బాకీలతో సహా విడుదల చేసింది. అదేవిధంగా ఇంకా రూ.775 కోట్ల వరకూ అనుమతులు ఇచ్చాము. మరొక రెండొందలు, మూడొందల కోట్ల రూపాయలను కూడా త్వరలో మంజూరు చేస్తాము. వాటిని కూడా తక్షణమే విడుదల చేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాము. ఇప్పటివరకు ఉన్న తాజా సమాచారం ఇది.

ఉ11.10

శ్రీ గుండుమల తిప్పేస్వామి (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పరిశ్రమల రంగానికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతోంది. అనంతపురం జిల్లాలో కూడా పెద్ద ఎత్తున పరిశ్రమల్ని ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం అనేకమైన కార్యక్రమాల్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా మంత్రి గారు మాట్లాడుతూ సబ్సిడీలు కూడా వివరంగా చెప్పారు. మీ ద్వారా నేను మంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరేదేమంటే మడకశిరలో ఏపీఐఐసీ ద్వారా 1500 ఎకరాల భూముల్ని ప్రభుత్వం సేకరించడం జరిగింది. ఇందులో 500 ఎకరాల భూములకు నష్టపరిహారం చెల్లించారు. మరో 1000 ఎకరాలకు ఇంకా నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది. దయచేసి, ఇది చాలా రోజుల నుండి పెండింగులో ఉంది కాబట్టి, వెంటనే ఆ 1000 ఎకరాలకు సంబంధించిన నష్టపరిహారాన్ని రైతులకు చెల్లించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, రైతులకు ఇవ్వవలసిన బ్యాలెన్స్ ఏదైతే ఉందో..

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: అధ్యక్షా, ఒక్క నిమిషం.. ఈ ప్రశ్నకు సంబంధించినదే సార్.

మిస్టర్ ఛైర్మన్: ప్రింటెడ్ లిస్టులో మీ పేరు లేదు. ఇప్పటికే ఉ.11.15 అయ్యింది.

డా.ఎం.వి.వి.ఎస్.మూర్తి(స్థానిక సంస్థలు – విశాఖపట్నం): సార్, నాకు ఒక చిన్న డౌటుంది.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా...

డా.ఎం.వి.వి.ఎస్.మూర్తి: మా జిల్లాకు సంబంధించింది సార్.

మిస్టర్ ఛైర్మన్: వద్దండీ, మీకు అవకాశమిస్తే మళ్లీ మరొకరికి అవకాశమివ్వాలి. I am not allowing anybody.

డా.ఎం.వి.ఎస్.మూర్తి: నాకు ఒక్క అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్: ఇప్పటికే ఉ.11.15 అయ్యింది. డిప్యూటీ సీఎం గారు 'కరవు' మీద రిప్లై ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: అధ్యక్షా..

మిస్టర్ ఛైర్మన్: శ్రీనివాసరెడ్డి గారూ, కూర్చోండి. Next question, Tippe Swamy garu, please put your Question.

DR.M.V.V.S.MURTHI: Sir, small clarification, it is a very important issue.

మిస్టర్ ఛైర్మన్: మీరు పార్లమెంటు సభ్యునిగా పనిచేశారు. క్వశ్చన్ అవర్‌లో మూడు నాలుగు సప్లిమెంటరీలకు అవకాశమిస్తున్నాను కదా. పార్లమెంటులో ఈ ప్రాక్టీసే లేదు. అయినా ఉన్న సమయాన్ని అందరం సర్దుకుంటున్నాము. Next question…

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః సార్, సార్..

MR.CHAIRMAN: Srinivasa reddy garu, don't press me like this.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: సార్, ప్రెషర్ కాదు. రిలేటెడ్‌గా కాకపోతే, అన్‌రిలేటెడ్‌గా ఏదో డిస్క్రిప్షన్‌కు, సొంత పొగడ్తలకో అవకాశమిస్తున్నారు గానీ, రిలేటెడ్‌గా మాట్లాడటానికి మాత్రం అబ్జెక్షన్ చెబుతున్నారు. I am very sorry… I am very sorry…

MR.CHAIRMAN: Please take your seat. Please take your seat. I am not allowing you.

SRI.YANDAPALLI SRINIVASULU REDDY: OK Sir.

DR.M.V.V.S.MURTHI: Chairman Sir…

MR.CHAIRMAN: I have denied your request. Please sit down.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: ఎవరివరికో అవకాశమిచ్చి, సంబంధం లేని అంశాలను ఈ సభలో చెప్పించుకోండి. వన్ సైడెడ్‌గా జరుపుకోండి.

మిస్టర్ ఛైర్మన్: అందరూ చేసేదే మీరూ చేస్తున్నారు.

డా.ఎం.వి.వి.ఎస్.మూర్తి: సార్, ఒక చిన్న క్లారిఫికేషన్. విజయనగరం జిల్లాలో..

MR.CHAIRMAN: No clarification. Murthi garu, please sit down.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: పరిశ్రమలకు భూములిచ్చిన వాళ్లు, ఇచ్చిన ప్రోత్సాహకాలు చెప్పి నోళ్లు కొట్టుకుంటున్నారు. ఆ విషయాలను ఇక్కడ ప్రస్తావించడానికి అవకాశం లేదు.

మిస్టర్ ఛైర్మన్: ఆ ప్రశ్న మీరన్నా వేసుంటే, I could have allowed.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడి: ప్రశ్నలిస్తే అలా చేయలేదు. కాబట్టే, అడుగుతున్నాము.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, సభ్యులు తిప్పేస్వామి గారు చెప్పిన విధంగా రైతులకివ్వవలసిన బకాయిల్ని ఇమ్మీడియట్‌గా రిలీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

## కల్లు దుకాణాలు

ప్రశ్న నెం. 9335(18)
శ్రీ గుండుమల తిప్పే స్వామి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, మద్యనిషేధం – ఆబ్కారీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కల్లు దుకాణాల యజమానులను వేధిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకొన్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, మద్యనిషేధం – ఆబ్కారీ శాఖా మంత్రి
(శ్రీ కొల్లు రవీంద్ర)

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గుండుమల తిప్పేస్వామి: అధ్యక్షా, మంత్రి గారికి వాస్తవ దూరమైన సమాధానాన్ని అధికారులిచ్చారనేది దీని ద్వారా తెలుస్తోంది. ఎక్సైజ్ డిపార్టుమెంట్లో స్క్వాడ్ ముసుగులో పేదవారిని చాలా హెరాస్ చేస్తున్నారు. కల్లు వ్యాపారం చేసుకునే వారికి డెయిలీ రెండు, మూడొందలు వ్యాపారం జరిగితే ఎక్కువ. అటువంటి వారిని మొన్న మడకశిరలో అనంతపురం నుండి వచ్చిన ఎక్సైజ్ ఏసి స్క్వాడ్ వాళ్లు C.H (Chloral Hydrate) తెప్పించి, వాళ్ల మనిషి ద్వారానే వేరే మనిషి దగ్గర సీసాలు పెట్టించి 'ఈ సరుకు నీదే' అని తప్పుడు కేసులు కూడా బుక్ చేయడం జరిగింది. ఈ రోజు కల్లుగీత కార్మికులు జీవనం చేయడానికే దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అవినీతి కార్యక్రమాల కోసం గీత కార్మికుల్ని అధికారులు స్క్వాడ్ ముసుగులో బాగా హెరాస్ చేస్తున్నారు. ఇది వాస్తవమైన విషయం. అయితే, వాస్తవదూరమైన సమాచారాన్ని మాత్రమే అధికారులు మంత్రిగారికి ఇవ్వడం జరిగింది.

ఏదేమైనా వెంటనే ప్రభుత్వం స్పందించి కల్లుగీత కార్మికుల మీద జరుగుతున్న వేధింపుల్ని ఆపాలని కోరుతున్నాను. లేదంటే, రైతులు ఏవిధంగా ఆత్మహత్యలు చేసుకున్నారో, అదేమాదిరిగా కల్లుగీత కార్మికులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుంది. ఒక అధికారి, పై అధికారుల మెప్పు పొందడం కోసం సి.హెచ్‌ని ఆయనే తెప్పించి వేరే అధికారి ద్వారా పెట్టించి ఫలానా వాళ్లకు నువ్వు ఇచ్చావని చెప్పి అనవసరమైనటువంటి, అక్రమమైనటువంటి, అన్యాయమైనటువంటి కేసుల్ని బనాయించి ఈ రోజు అనంతపురం జిల్లాలో వేధిస్తున్నారు. మరీ ముఖ్యంగా మడకశిర ప్రాంతంలో చాలా వేధిస్తున్నారు. వెంటనే ఆపకపోతే కల్లుగీత కార్మికులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుంది. దీనికి మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, రాష్ట్రంలో మొత్తం 4324 గీత కార్మిక సహకార సంఘాలున్నాయి. అలాగే, 2344 వ్యక్తిగతంగా కల్లు గీసుకునే చెట్లు ఉన్నాయి. దాదాపు 82 వేల మంది కల్లుగీత కార్మికులు ఈ వృత్తి మీద ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. అయితే, గౌరవ సభ్యులు తిప్పేస్వామి గారు చెప్పినట్లుగా కేసులైతే గత సంవత్సరాల్లో చూస్తే చాలా తక్కువుగా ఉన్నాయి. గత 2011–2012కు సంబంధించి కల్తీ కల్లు విషయంలో 14 కేసులు నమోదైతే, 2012–2013 లో 29 కేసులు, 2013–2014లో 151 కేసులు నమోదయ్యాయి. 2014–2015వ సంవత్సరానికి వచ్చేసరికి 4 కేసులు, 2015–2016వ సంవత్సరానికి వచ్చేసరికి 5 కేసులు మాత్రమే

నమోదయ్యాయి. కల్లు అక్రమ విక్రయాలకు సంబంధించి గతంతో పోలిస్తే ఇప్పుడు తగ్గాయి. 2013-2014కు వచ్చేసరికి 48 కేసులుంటే, 2015-2016కు వచ్చేసరికి 25 కేసులు వచ్చాయి. ఈ రోజున గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎక్కడన్నా ఇబ్బందులున్నట్లయితే, తప్పకుండా దాని మీద చర్యలు తీసుకుంటామని కూడా తెలియజేస్తున్నాను. ఈ రోజున కల్లుగీత కార్మికుల సంక్షేమంలో భాగంగా 55 సంవత్సరాలకే పెన్షన్లు ఇస్తున్నాము. అలాగే, ఏదైనా ప్రమాదవశాత్తూ చనిపోయినప్పుడు వారిక్కూడా రెండు లక్షల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వడం జరుగుతోంది. 2013-2014వ సంవత్సరంలో 92 కేసులు వస్తే, దాదాపు రూ.82 లక్షలు పరిహారం క్రింద ఇవ్వడం జరిగింది. 2014-2015వ సంవత్సరంలో రూ.77 లక్షలు పరిహారం క్రింద ఇచ్చాము. 2015-2016 సంవత్సరంలో డెత్, పార్షియల్ డిజబిలిటీ, పర్మనెంట్ డిజబిలిటీ క్రింద 413 మందికి రూ.1 కోటి 38 లక్షల పరిహారాన్ని ఇవ్వడం కూడా జరుగుతోంది. అక్రమంగా ఎవరి మీదా, ఎటువంటి కేసులు బుక్ చేయడం లేదు. ఎక్కడన్నా టాడీ అడల్ట్రేషన్ జరిగిందని కంప్లెయింట్ వస్తే, దాని మీద మాత్రమే చర్యలు తీసుకుంటున్నాము. తప్పకుండా సభ్యులు చెప్పినట్లు ఏదన్నా ఉన్నట్లయితే, దాని మీద కూడా చర్యలు తీసుకుంటాము.

శ్రీ గుండుమల తిప్పేస్వామి: అధ్యక్షా, జిల్లాల్లో టిఎఫ్‌టి లైసెన్సులు కావాలంటే కమీషనర్ వరకు రావాలి. కూటికి లేని పేదవాడు లైసెన్సు తీసుకోవాలంటే కమీషనర్ వరకు వచ్చి లైసెన్సు తీసుకోవడం చాలా కష్టమౌతోంది. అది జిల్లా లెవల్లోని డిప్యూటీ కమీషనర్‌కో(ఎక్సైజ్), కలెక్టర్‌కో అధికారమిచ్చి పేదవాళ్లకు Toddy for Taper (TFT) Licence ఇచ్చే విధంగా చూడాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను పరిగణనలోకి తీసుకుని తప్పకుండా వాటిని అమలు చేయడానికి ప్రయత్నిస్తాము.

## రహదారులపై మద్యం దుకాణాలు

ప్రశ్న నెం. 9340(19)
శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు, శ్రీమతి టి. రత్నాబాయి, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, మద్యనిషేధం – ఆబ్కారీ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) సుప్రీంకోర్టు ఉత్తరువుల ప్రకారం రాష్ట్రంలోని జాతీయ, రాష్ట్ర రహదారులపై ఉన్న మద్యం దుకాణాలను తొలగించడానికి ఏదైనా చర్య తీసుకోవడమయిందా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, మద్యనిషేధం – ఆబ్కారీ శాఖా మంత్రి
(శ్రీ కొల్లు రవీంద్ర)

అ – ఆ)

రోడ్డు భద్రతపై గౌరవ భారత సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కమిటీ జారీ చేసిన మార్గదర్శకాలను పురస్కరించుకుని, జాతీయ రహదారులు/రాష్ట్ర రహదారుల నుండి 100 మీటర్ల ఆవలకు వారి మద్యం దుకాణాలను తరలించవలసిందిగా లైసెన్సు దారులందరికీ నోటీసులు జారీచేసి, ప్రస్తుతమున్న ఆవరణల నుండి అట్టి ఎ4 దుకాణాలను తరలించడానికి సంబంధించిన ప్రతిపాదనలను సమర్పించాలని రాష్ట్రంలోని ఆబ్కారీ శాఖ అధికారులందరికీ సర్క్యులరు ఆదేశాలు జారీ చేయడమయింది. ఆ ప్రకారంగా, రహదారుల నుండి 100 మీటర్ల ఆవలకు వారి మద్యం దుకాణాలను తరలించాలని మద్యపాన నిషేధ – ఆబ్కారీ శాఖ సూపరింటెండెంట్లు లైసెన్సుదారులకు నోటీసులు జారీ చేశారు.

రాష్ట్ర మద్యపాన నిషేధ – ఆబ్కారీ శాఖ జారీ చేసిన నోటీసుల ద్వారా నష్టపోయిన ప్రభావిత లైసెన్సుదారులు రిట్ పిటీషన్లు దాఖలు చేశారు. డబ్ల్యు.పి.ఎం.పి.నెం.1247/2016 మరియు కొన్ని కేసుల విషయంలో గౌరవ హైకోర్టు ఈ క్రింది ఉత్తరువును ఇచ్చింది.

"రాష్ట్ర/జాతీయ రహదారుల నుండి 50 మీటర్ల ఆవల వైన్ దుకాణాల ఏర్పాటును చట్టబద్ధ నియమావళి అనుమతిస్తున్నందున, చట్టబద్ధ నియమావళి ప్రకారం రహదారి నిర్వచనాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవలసి ఉన్నందున నియమ రీత్యా పరిస్థితిని సవరించకుండా దూరం విషయంలో కొత్త షరతును విధించేందుకు ఆబ్కారీ అధికారులకు అనుమతి ఉండదు".

సంబంధిత నియమావళిని సవరించేందుకు ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. ప్రస్తుతం ఈ విషయం కోర్టు విచారణలో ఉంది.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి జడ్జిమెంట్‌పై లైసెన్సుదారులు సవాలు చేయడం, హైకోర్టు వారు ఈ నిబంధనల్ని సవరించకుండా 100 మీటర్లు దూరంలో వైన్‌షాపులు పెట్టమనడం చెల్లదనే ఒక అబ్జర్వేషన్ చేయడం జరిగింది. దీంట్లో నేను గౌరవ మంత్రి గారిని ప్రశ్నిస్తున్నదేమిటంటే సుప్రీంకోర్టు ఆదేశాలు వచ్చిన తరువాత, దానికి తగినటువంటి విధి విధానాలు రూపొందించలేదు. మన విధి విధానాల్లో 50 మీటర్లు అని ఉంది, సుప్రీంకోర్టు డైరెక్షన్లో 100 మీటర్లు అని ఉంది. కాబట్టి, మన విధి విధానాలను 100 మీటర్లకు సవరించుకోకుండా వైన్‌షాపుల లైసెన్సుదారులకు ఆదేశాలు ఎలా ఇస్తారు? ఇదంతా చూస్తుంటే – డిపార్టుమెంటు వారే ఈ లైసెన్సుదారులతో మిలాఖత్ అయినటువంటి వ్యవహారంగా అర్థం చేసుకోవాల్సిన అవసరముందని ప్రజలందరూ భావిస్తున్నారు. 'మేం దీనికి ఈ విధంగా వేస్తాము, నిబంధనల ప్రకారం మీరు కోర్టుకు వెళ్లండి, మేము సుప్రీంకోర్టు ఆదేశాలను అమలుచేసినట్లుగా మీకు నోటీసులిస్తాము, మీరేమో విధివిధానాలను ఉల్లంఘించినట్లుగా హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోండి, మీ పని అయిపోతుంది, మా పని అయిపోతుంది' అని చెప్పి విషయాన్ని పక్కనపెడుతున్నారు. ఈ రోజున మన దేశంలో గానీ, మన రాష్ట్రంలో గానీ జాతీయ, రాష్ట్ర రహదారులపై తాగి యాక్సిడెంట్లు అవుతున్న సంఘటనలు అనేకం జరుగుతున్నాయి. రోడ్లపై ఎక్కువ సంఖ్యలో మరణిస్తున్న వాళ్లు ఎవరంటే – మన దేశంలో ఆకలితో చనిపోయేవారు, రైతులు, ఇతర మరణాలు ఏవైతే జరుగుతున్నాయో వాటికి సమానమైన సంఖ్యలో హైవేల మీద జనాలు చనిపోతున్నారు.

ఉ. 11.20

ప్రతిరోజు మనం చూస్తే 9,10,20 సంఖ్యల్లో రోడ్లమీద మరణాలు జరుగుతున్నాయి. ఇంత సీరియస్ మేటర్‌ని సుప్రీంకోర్టు పరిశీలించినటువంటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పరిపాలన పట్ల గౌరవం లేకుండా, విధివిధానాలను సవరించకుండా, రహదారి ప్రమాదాల కారణంగా చనిపోతున్న వారి విషయంలో సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలను ఏ విధంగా అమలు చేయాలనే స్పృహ లేకుండా, కేవలం మేము లైసెన్స్‌దారులందరికి ఆదేశాలు ఇచ్చినామని చెప్పి, వారందరూ కోర్టుకి వెళ్లి విధివిధానాలు గురించి ఆర్డర్లు తెచ్చుకున్న విషయం రాష్ట్ర ప్రభుత్వాలకి తెలియదా, లేకపోతే చచ్చేవాళ్లు చస్తుంటారు, పొయ్యేవాళ్లు పోతారనే నిర్లక్షం ఎందుకు?

మిస్టర్ ఛైర్మన్: 100 మీటర్లు సుప్రీంకోర్టు జడ్జిమెంటేనా, కాదా?

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, అది సుప్రీంకోర్టు జడ్జిమెంట్ కాదు. సుప్రీంకోర్టు రోడ్ సేఫ్టీ మీద ఒక కమిటీ వేశారు. వారు ఇచ్చినటువంటి రిపోర్టులో కొన్ని షరతులు పెట్టారు. దానిలో ఇది కూడా ఒక భాగం. అయితే దీని మీద నోటీసులు జారీ చేశాము. అయితే దీని మీద వారు హైకోర్టుకి వెళ్లటం, హైకోర్టు కొన్ని విధివిధానాలను మార్చుకోమని చెప్పటం జరిగింది. అది పరిశీలనలో ఉన్నది. త్వరలో విధివిధానాలను పరిష్కారం చేసి తప్పకుండా షిఫ్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు: అధ్యక్షా, ఇప్పటికైనా చేశారా? హైకోర్టు ముందుకి వెళ్లి మేము చేశాము, దానిని మీరు వెకేట్ చేయమని చేప్పారా? మీకు తెలుసో తెలియదో కానీ, జాతీయ రహదారుల మీద ఎక్కువగా ప్రయాణం చేస్తుంటారు కాబట్టి, అలవాటు లేని వారికి కూడా రుచి చూపించాలనే ఉత్సాహంతో ఉన్నారు.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, మేము ఈ రోజు చేసింది కాదు. గతంలో నుంచి కూడా వస్తోంది, తరువాత 50 మీటర్లు చేయడం జరిగింది. ఇప్పుడు 100 మీటర్లు అన్నారు. తప్పకుండా దానిని అమలు చేయడం జరుగుతుంది.

శ్రీమతి టి. రత్నాబాయి(నామినేటెడ్): అధ్యక్షా, గిరిజన ప్రాంతాల్లో ముఖ్యంగా గిరిజన దేవతలు ఉన్న చోట గ్రామం లేకపోయినా, ఉదాహరణకి గండి పోచమ్మ గుడి ఉంది. ఆ గుడి దగ్గర రోడ్డు మీదనే ఈ రకంగా యాక్సిడెంట్‌లు జరుగుతున్నాయి. అదే కాకుండా చాలా చోట్ల గిరిజన ప్రాంతాల్లో విచ్చలవిడిగా మద్యం దుకాణాలు పెడుతున్నారు. దయచేసి మంత్రిగారు వీటి మీద చర్య తీసుకుంటారని నేను మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: దుకాణాలు కూడా కాకుండా, చాలా వరకు ప్రమాదం జరిగిన తరువాత పోస్టుమార్టం రిపోర్టులో చూస్తే డ్రంక్ అండ్ డ్రైవ్ ఉంది.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, దేవాలయాలకు సంబంధించి ఎండోమెంట్ దేవాలయాలలో వంద మీటర్లకి దూరంలో ఎక్కడా కూడా దుకాణాలకి అనుమతి ఇవ్వటం లేదు. గౌరవ సభ్యురాలు చెప్పినట్లుగా దాని మీద ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం.

# ఏనుగుల వల్ల పంట నష్టం

ప్రశ్న నెం. 9305 (20)
శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన మరియు సహకార శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) కుప్పం, పలమనేరు, పూతలపట్టు నియోజక వర్గాలలో ఏనుగులు మనుషులకు, జంతువులకు మరియు పంటలకు నష్టం కలిగిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ బెడదను నియంత్రించేందుకు తీసుకున్న చర్యలు ఏమిటి?

ఇ) ఈ విషయంలో చెల్లించిన నష్టపరిహారం వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన మరియు సహకార శాఖ మంత్రి (శ్రీ బి. గోపాల కృష్ణారెడ్డి):

అ) అవునండీ.

ఆ) ఏనుగుల బెడదను నివారించేందుకు తీసుకున్న చర్యల వివరాలను సభా సమక్షంలో 1వ అనుబంధంగా ఉంచడమయింది.

ఇ) 2013-2014 నుండి 2016–2017 వరకు కుప్పం, పలమనేరు, పూతలపట్టు నియోజక వర్గాలలోని ఏనుగుల బెడదగల ప్రాంతాలలో ప్రాణాలు కోల్పోయినవారి న్యాయ వారసులకు, పశువులను మరియు పంటలను కోల్పోయిన వారికి సంబంధించి చెల్లించిన నష్టపరిహారం వివరాలను సభాసమక్షంలో 2వ అనుబంధంగా ఉంచడమయింది.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు : అధ్యక్షా,దాదాపు 1985లో తమిళనాడు, కర్ణాటక నుంచి ఒక 10,15 ఏనుగులు కూడా వచ్చాయి. అంతకు ముందు చిత్తూరు జిల్లాలో ఎక్కడ కూడా ఏనుగులు లేవు. తమిళనాడు నుంచి ఏనుగులు రావడం అప్పటి నుంచి ఏనుగుల బెడద ప్రారంభమయింది. అపుడు నష్టపరిహారం ఉండేది కాదు. నేను మంత్రిగా ఉన్నప్పుడే పంటలకు, మనషులకు నష్టపరిహారం ప్రారంభించాము. మనిషి చనిపోతే రూ.2,50,000/- ఇచ్చామని చెప్పారు. మళ్లీ రూ.5,00,000/- పెంచామని కూడా చెప్పారు. చాలా చర్యలు తీసుకుంటున్నారు. వాటికి ఖర్చులు పెట్టడం, సోలార్ ఫెన్సింగ్ పెట్టడం, రోడ్ల దగ్గర గేట్లు పెట్టడం, అదేవిధంగా చాలా చర్యలు గుర్తుచేసుకుంటున్నారు. అయినప్పటికీ కూడా ఏనుగులు ఏదో ఒకదారిలో వచ్చి ఊర్ల మీద పడటం ధ్వంసం చేయడం, ప్రజలంతా భయభ్రాంతులకు గురి కావడం, మనుషులు చనిపోవడం, పంటలను నాశనం చేయటం జరుగుతూ ఉంది. వీటిని తమిళనాడు, కర్ణాటక నుండి రానివ్వకుండా మన బార్డర్‌లో పెద్ద గోడను నిర్మించి వాటిని రానివ్వకుండా ఏమైనా చేస్తారా? రెండవది – ఈ ఏనుగులనంతా పట్టుకొని తిరుపతిలో the biggest area వేంకటేశ్వర జూలాజికల్ పార్కు ఉంది 2 వేల ఎకరాల్లో, గోడ కట్టి అక్కడ వాటిని వదిలి సఫారిగా తయారుచేసి, వాటికి ఫీడింగ్

వేసి ఆ ఏనుగులను బయటికి రానివ్వకుండా, అడవులకి పోనివ్వకుండా చేస్తారా? కుప్పం నుండి మొదలయితే రేణిగుంట దాకా వస్తున్నాయి. ఎప్పుడు ఎక్కడికి వస్తాయో, ఏం ధ్వంసం చేస్తాయో తెలియదు. దాదాపుగా 10,15 మండలాల్లో ఏనుగుల బెడద ఉంది. దీని మీద సక్రమంగా చర్యలు తీసుకోవాలి. 980 ఎకరాల్లో పంటలు నష్టపోయారని చెప్పారు. మీరు రూ.1.37 లక్షలు ఇచ్చారు. అంటే ఎకరాకి రూ.13,758 వస్తుంది. దీనిని కూడా పెంచడానికి ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా? మనిషి చనిపోతే ఇచ్చే నష్టపరిహారం పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారా? ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక నుండి రానివ్వకుండా ప్రయత్నం చేస్తారా?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: అధ్యక్షా, ఈ ఏనుగుల బెడదలాగే మా కడప జిల్లాలో జింకల బెడద చాలా ఎక్కువగా ఉంది. ఎక్కడ చూసినా పంట పొలాల్లో వందల కొద్దీ జింకలు తిరుగుతున్నాయి. ఈ జింకలు పంటలను నాశనం చేస్తున్నాయి. అటువంటి రైతులకు నష్టపరిహారం ఇచ్చేటువంటి ప్రక్రియను మీరేమైనా చేపడతారా అని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, కడప జిల్లాలో ఏనుగులు, జింకలు ఎలా ఉన్నాయో, మా బాపట్ల ప్రాంతంలో కోతుల బెడద చాలా ఎక్కువగా ఉంది. మొక్కజొన్న పంట వేసిన తరువాత చేతికి అందివచ్చినప్పుడు మొత్తం పాడుచేస్తున్నాయి. ఈ రకమైనటువంటి ఇబ్బంది మాకు కోతులతో ఏర్పడుతోంది. తెనాలి ప్రాంతంలో 2007-08లో వస్తే మేము అటవీ శాఖ వారికి చెబితే వారు పట్టుకెళ్లి నల్లమల అడవులలో వదిలివేశారు. దయచేసి, ఈ కోతుల బెడదను కూడా ఆలోచించాలి. ఈ కోతులు మనుషుల మీద కూడా దాడి చేస్తున్నాయి. ఈ కోతుల బెడదను కూడా తప్పించాలని నేను కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, నేను మూడు సార్లు కౌన్సిల్‌లో చెప్పాను. కుట్లూరు మండలంలో జింకల బెడద ఎక్కువగా ఉంది. 30 గ్రామాల్లో పంట నష్టం జరుగుతుంది. ఈ రోజు వరకి ఎలాంటి చర్య లేదు. లేకపోతే మేము ఏమైనా పూర్తిగా నివారణ చేస్తామంటే జంతు హింస అని మమ్మల్ని అరెస్ట్ చేసి జైలుకి తీసుకెళ్లారు. మీరు నివారణ చేయరు, మమ్మల్ని నివారణ చేయనీయరు. దయచేసి ఏదో ఒక కార్యక్రమం చేపట్టండి.

ఉ.11.30

డా.ఎం.వి.వి.ఎస్.మూర్తి : ఏనుగులను జూలో పెడితే బాగానే వుంటుంది. కానీ, వాటిని అక్కడ పోషించడం కష్టం కాబట్టి ఒక్కొక్కరు ఒక్కో ఏనుగును దత్తత తీసుకుంటే బావుంటుంది. గౌరవ సభ్యులు ఎవరైనా ముందుకు వచ్చి మంత్రి గారికి ఆ లిస్ట్ ఇస్తే ఒక్కొక్కరు ఒక్కో ఏనుగును దత్తత చేసుకోవచ్చు. రెండవదది జింకలబెడద గురించి చూస్తే ఏమవుతుందంటే, పులుల సంఖ్య తగ్గిపోయింది. ఆ పులులు వుంటే రెండూ సమానం చేసి సరి అవుతూ వుంటాయి. ఆ పులుల సంఖ్య ఎందుకు తగ్గిపోయింది అనే దాని మీద మంత్రిగారు రీసెర్చ్ చేసి వాటిని పెంచడానికి అవకాశం ఉంది. ఇక మూడవది కోతుల బెడద, అవి ఎక్కువ అయ్యిపోయి సభలలోకి కూడా వచ్చేస్తున్నాయి. వీటన్నిటి బెడదను తగ్గించాలి.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి : సభ్యులు చెప్పినట్లు ఏనుగుల గురించి మాట్లాడితే వాస్తవానికి ఏనుగులు మొదలగు అడవి జంతువులను సంరక్షించే బాధ్యత అందరి పైనా వున్నది అధ్యక్షా.

ప్రపంచవ్యాప్తంగా వున్న పరిస్థితి అది. ఏనుగులను రానివ్వకుండా వుంచే పరిస్థితి లేదు. జింకల వలన, కోతుల వలన దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇప్పించే ప్రయత్నం చేస్తాము.

MR. CHAIRMAN: Now, the Question Hour is completed.

## 3. సభా కార్యక్రమం – ప్రకటన:

**ANNOUNCEMENT**

MR. CHAIRMAN: The Hon'ble Members are informed that the Legislators' Forum on Child Rights in the State is being formed under the Chairmanship of Hon'ble Speaker and the knowledge building sessions of the Forum is facilitated by UNICEF.

Those of you who desire to join the Forum may give their consent today at 3-00 p.m. and the Forum will be inaugurated in the Committee Hall No.3. The Members are requested to attend the inauguration function.

Now, the House is adjourned for Tea Break for 15 Minutes.

(Then, the House adjourned at 11-34 a.m.)

* * *

మ.12.20

(తేనీటి విరామానంతరం సభ మ. 12.22ని. లకు ప్రారంభమయింది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

MR. CHAIRMAN: Now, Special Mentions

## 4.ప్రత్యేక ప్రస్తావనలు:

డా. ఎం. గేయానంద్: అధ్యక్షా, కర్నూలు జిల్లా కోవెలకుంట్ల మండలం జలదోరాశి గ్రామం మరియు రాజోలు గ్రామాల మధ్య కుందూ నది మీద రిజర్వాయర్లు నిర్మాణం చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ, ఆ పనులు పూర్తవ్వడంలో జాప్యం జరుగుతోంది. నిజానికి కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం పెద్దముడి మండలం వద్ద కూడా రెండు రిజర్వాయర్లకు పునాది రాళ్లు వేశారు. చాలా వేగంగా జరగవలసిన ఈ రిజర్వాయర్ల నిర్మాణం అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటోంది. రాజోలి గ్రామం వద్ద రిజర్వాయర్ విషయంలో మాత్రం దాదాపు 11 వేల ఎకరాల భూ సేకరణ పూర్తి చేసుకుని రైతులకు నష్టపరిహారం ఇవ్వడానికి సిద్ధపడగా, జలదోరాశి రిజర్వాయర్ క్రింద 2,180 ఎకరాలు సర్వే చేయడానికి ఉండగా, అందులో 800 ఎకరాలను సర్వే జరపకుండా పెండింగ్‌లో ఉంచారు.

కుందూ నదిమీద రిజర్వాయర్లను నిర్మించడానికి ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన విధంగా తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(ప్రత్యేక ప్రస్తావనను గౌరవఛైర్మన్‌కు అందజేశారు.)

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : రాష్ట్రంలో ఉన్న 13 యూనివర్శిటీలలో ఆంధ్రా యూనివర్శిటీ నుండి మొదలు పెట్టి ద్రవిడ యూనివర్శిటీ వరకూ మొత్తం అన్ని యూనివర్శిటీలలో కన్సాలిడేటెడ్ వేజెస్ మీద టీచర్లు, లెక్చరర్లు పనిచేస్తున్నారు. దాదాపు 15 సంవత్సరాలుగా కన్సాలిడేటెడ్ వేజెస్ మీద పనిచేస్తున్న వారున్నారు. వారు నెలకు రూ.8,000 నుండి రూ.15,000, రూ.20,000 దాకా జీతం తీసుకుంటూ పనిచేస్తున్నారు. ఇటువంటి వారు మొత్తం 500 మంది ఉన్నారు. ప్రభుత్వం వైపు నుండి వీరికి ఇప్పటివరకూ ఒక్క హామీ కూడా రాలేదు. ఏడుగురు సభ్యులుగల కమిటి ఇంటర్వ్యూ చేసి, అందులో క్వాలిఫై అయ్యాకనే వారిని నియమించుకున్నారు. ఈనాడు 1104 పోస్టుల కొరకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. ఇది సంతోషించదగ్గ విషయమే. అయితే, కన్సాలిడేడెట్ వేజెస్‌తో పనిచేసేవారిని మిగతావారితో కలిపి సెలక్షన్‌కు పోటీ పడమంటే కష్టమైన విషయమే. 15, 16 సంవత్సరాలు సర్వీసు చేసిన వారు మిగతా వారితో కంపీట్ చేయడమంటే సులభతరమైన పని కాదు. మేము కోరేదేమంటే, ఎవరైతే 500 మంది కన్సాలిడేటెడ్ వేజెస్‌తో పనిచేస్తున్నారో వాళ్లందరినీ రెగ్యులరైజ్ చేసి, మిగతా పోస్టులను బయట వారితో భర్తీ చేస్తే బాగుంటుందని నా విన్నపం. వారిని రెగ్యులరైజ్ చేయకపోతే వారిమీద ఆధారపడిన కుటుంబాలు అన్యాయమైపోతాయి. కాబట్టి, వారిని రెగ్యులరైజ్ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

(ప్రత్యేకప్రస్తావనను గౌరవ ఛైర్మన్‌కు అందచేశారు.)

శ్రీ మేకా శేషుబాబు: అధ్యక్షా, గతంలో ఖరీఫ్ సమయంలో జరిగిన ప్రకృతి వైపరీత్యాల కారణంగా జరిగిన నష్టానికి రైతులకు ఇంతవరకూ నష్టపరిహారం అందలేదు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఖరీఫ్‌కు సంబంధించి సుమారు 45,000 మంది సన్నకారు, చిన్నకారు రైతులు ఉన్నారు. అటు రెవెన్యూ శాఖ, ఇటు వ్యవసాయ శాఖ వారు కూడా ఎన్యూమరేషన్ చేయడం జరిగింది. సుమారు రూ.82 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ రిలీజ్ చేయాల్సి ఉంది. ఆ విషయాన్ని గతంలో వ్యవసాయ శాఖామంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. కానీ, ఇంతవరకూ ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయలేదు. రైతులందరూ ఎదురు చూస్తున్నారు. వెంటనే ఆ సొమ్ము మంజూరు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గతంలో ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మంత్రివర్యులు, ఇతర శాసనసభ్యులు అందరూ వెళ్లి జరిగిన నష్టాన్ని స్వయంగా చూడడం జరిగింది. కొన్ని చోట్ల క్రాప్ హాలిడే కూడా ప్రకటించారు. వ్యవసాయానికి నీరు కూడా అందడం లేదు. రైతులకు ఎక్కడా అప్పు కూడా పుట్టడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో పశ్చిమ గోదావరి జిల్లాతో బాటు రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితులు ఎక్కడ ఉన్నాయో అక్కడ ఇన్‌పుట్ సబ్సిడీని రిలీజ్ చేసి రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(ప్రత్యేకప్రస్తావనను గౌరవ ఛైర్మన్‌కు అందచేశారు.)

## 5.అర్జీ సమర్పణ:

MR. CHAIRMAN: Now, presentation of Petition.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : పరిశ్రమల కోసం రాష్ట్రప్రభుత్వం భూసేకరణ చేస్తూ కొన్ని హామీలను, ప్రోత్సాహకాలను ఇవ్వడం జరిగింది. చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు అనుసంధానంగా ఉన్న శ్రీసిటీ ఏర్పాటుకు వేలాది ఎకరాల భూసేకరణ జరిగింది. ఉద్యానవనాలు, మోటార్లు, పంపులు అన్నీ ఉన్న విలువైన భూములను ఆనాడు హ్యాండోవర్ చేయడం జరిగింది. అప్పుడు ఇంటికొక ఉద్యోగం ఇస్తామని చెప్పారు. ఇప్పటికి కేవలం పది ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. నైపుణ్యం లేదని రకరకాల కారణాలు చెబుతున్నారు. ఇంతవరకు స్కిల్డ్, సెమి స్కిల్డ్, అన్ స్కిల్డ్ ఉద్యోగాలు ఏవీ ప్రొవైడ్ చేయలేదు. గతంలో రైల్వే శాఖ వారు రేణిగుంట దగ్గర శెట్టిపల్లి ప్రాంతంలో భూములను హ్యాండోవర్ చేసుకున్నప్పుడు నష్టపరిహారంతోబాటు ఇంటికొక ఉద్యోగాన్ని ఇచ్చారు. శ్రీసిటీలో మాత్రం భూములు మావి, ఉద్యోగాలు తమిళనాడు రాష్ట్రం వారివి అయిపోతున్నాయి. ఇది చాలా అన్యాయంగా ఉన్నది.

కృష్ణపట్నం పోర్టు విషయంలో కూడా అక్కడ ఉన్న చిన్న చిన్న రైతుల నుండి విలువైన భూములు తీసుకుని కొంతకాలం స్థానికులకు చిన్న చిన్న ఉద్యోగాలు ఇచ్చినా, వాళ్లను దొంగలుగా లెక్కగట్టి వాళ్లను వెనక్కి పంపించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలకు విలువైన భూములే లేని విధంగా అయిపోతోంది. ఈ భూములిచ్చిన వాళ్లకు ఇంటికొక ఉద్యోగం కల్పించకపోవడం అత్యంత ప్రధానమైనటువంటిది. నైపుణ్యమనేది నేర్పితే వస్తుంది. చాలామంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు, గ్రాడ్యుయేట్లు, రకరకాల సాంకేతిక నైపుణ్యం గల వారు ఉన్నారు. రాష్ట్రప్రభుత్వం ఈ విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. ఉద్యోగాలిస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకూ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. అక్కడి ప్రజలు భూములు కోల్పోయిన అనాథలుగా మిగిలిపోతున్నారు. శ్రీసిటీ, కృష్ణపట్నంలో భూములిచ్చిన రైతులు అక్కడే కూలీలుగా మారిపోయారు. ఈ విషయాన్ని సభ దృష్టికి తెస్తూ, పిటీషన్‌ను సమర్పిస్తున్నాను.

(పిటీషన్‌ను గౌరవ ఛైర్మన్‌కు అందచేశారు.)

## 6. సంతాప తీర్మానాలు:

1. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ దాచూరి రామిరెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది. "

శ్రీ దాచూరి రామిరెడ్డి గారు 1938, జనవరి 15న, ప్రకాశం జిల్లా పాకల గ్రామంలో జన్మించారు. వీరు గ్రేడ్-1 తెలుగు పండిట్‌గా పనిచేసి, 44వ ఏటనే స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. యూటీఎఫ్ (యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్) వ్యవస్థాపకునిగా, ఆ సంఘానికి 20 ఏళ్లు రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారు. జాతీయ స్థాయిలో ఉపాధ్యాయుల వేదిక అయిన స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా స్థాపనలో రామిరెడ్డి గారి చొరవ మరువలేనిది. 1982-1985, 2007-2011 సంవత్సరాల కాలానికి శాసనపరిషత్ సభ్యునిగా పనిచేశారు. 2007 నుండి 2011 వరకు ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పి.డి.ఎఫ్.) ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. శాసనమండలి సమావేశాలకు సైతం సైకిల్ మీదే వచ్చిన నిరాడంబరుడు రామిరెడ్డి గారు. శాసనపరిషత్ సభ్యునిగా ఉండి ప్రభుత్వం

ఇస్తానన్న విలువైన ఇంటి స్థలాన్ని ఆయన తిరస్కరించారు. శాసనపరిషత్ సభ్యునిగా ఆయనకు వచ్చే జీతం మొత్తాన్ని యూటీఎఫ్‌కు ఇచ్చారు.

శ్రీ దాచూరి రామిరెడ్డి గారు 02-05-2016వ తేదీన 78 సంవత్సరాల వయస్సులో మరణించారు.

మ.12.30

2. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనపరిషత్తు మాజీ సభ్యులు శ్రీ బైరెడ్డి శేషశయనారెడ్డి గారి మృతిపట్ల ఈసభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ బైరెడ్డి శేషశయనారెడ్డి గారు 1928వ సంవత్సరంలో కర్నూలు జిల్లాలో జన్మించారు. కర్నూలు మండలంలోని గార్గేయపురం ఆయన స్వగ్రామం. 1972 నుండి 1978 వరకు శాసనపరిషత్ సభ్యునిగా ఆయన పనిచేశారు. వీరు నందికొట్కూరు నియోజకవర్గం నుంచి 1978, 1983 మరియు 1989లో శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. వీరు 1982లో గృహనిర్మాణశాఖ మంత్రిగా పనిచేశారు.

శ్రీ బైరెడ్డి శేషశయనారెడ్డి గారు 14.07.2016 వ తేదీన 88 సంవత్సరాల వయస్సులో స్వర్గస్తులైనారు.

వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలపాటు మౌనం పాటిద్దాము.

3. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనపరిషత్తు మాజీ సభ్యులు శ్రీ జి.వి.శేషు గారి మృతిపట్ల ఈసభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ జి.వి.శేషు గారు 1945, మే 2న, ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం జమ్ములపాలెం గ్రామంలో జన్మించారు. నిరుపేద, దళిత విద్యార్థులకోసం వీరు ఒంగోలులో శాంతినికేతన్ ట్యుటోరియల్‌ను ప్రారంభించారు. 1989లో సంతనూతనపాడు నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా ఎన్నికై పాడిపరిశ్రమలు, క్రీడాశాఖా మంత్రిగా ఆయన పనిచేశారు. 2007 నుండి 2009 వ సంవత్సరం వరకు శాసనపరిషత్ సభ్యునిగా ఆయన పనిచేశారు.

శ్రీ జి.వి.శేషు గారు 23.07.2016 వ తేదీన 71 సంవత్సరాల వయస్సులో స్వర్గస్తులైనారు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలపాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాలపాటు మౌనం పాటించింది.)

## 7. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు:

MR. CHAIRMAN: Now, Item No: III - PAPERS TO BE LAID ON THE TABLE

1. Copies of the 51st, 52nd and 53rd Annual Reports of the Andhra Pradesh Industrial Development Corporation Limited, for the years, 2011-2012, 2012-2013 and 2013-2014 respectively, as required under Section 619 (2) of the Companies Act, 1956.
2. A copy of the Annual Report of the Andhra Pradesh Power Development Company Limited, for the Year, 2014-2015, as required under Section 394 of the Companies Act, 2013.
3. A copy of the Audit Report on the Accounts of the Andhra Pradesh State Financial Corporation, for the Year, 2014-2015, as required under Section 619 (2) of the Companies Act, 1956.
4. Copies of the Annual Reports of the Andhra Pradesh Handicrafts Development Corporation Limited, for the Years, 2011-2012, 2012-2013 and 2013-2014, as required under Section 619 (2) of the Companies Act, 1956.
5. A copy of the Eighth Annual Report of the Overseas Manpower Company Andhra Pradesh Limited, for the Year, 2013-14, as required under Section 619-A of the Companies Act, 1956 and Article No.69 of Memorandum of Articles of Association of OMCAP.

## 8. సభా సమక్షంలో పెట్టబడిన పత్రం :

Now, Item No: IV - PAPER TO BE PLACED ON THE TABLE

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 8th September, 2016.

## 9. లఘుచర్చ – రాష్ట్రంలో కరవు పరిస్థితి :

MR. CHAIRMAN: Now, short discussion on Drought.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, రాష్ట్రంలో కరవు పరిస్థితి చాలా తీవ్రంగా ఉంది. కరవు పరిస్థితి ఈ ఒక్క సంవత్సరమే కాక అనేక సంవత్సరాలుగా మన రాష్ట్రంలో ఉంటూనే ఉంది. అయితే, ఈ సంవత్సరం rainfall distribution చాలా erraticగా ఉన్నది కాబట్టి ఈ సంవత్సరం కరవు తీవ్రత చాలా ఎక్కువగా కనపడుతోంది. గత కొన్ని సంవత్సరాల సగటును చూసినట్లయితే, సాధారణంగా, ఖరీఫ్ పంటలో మనకు 43.5 లక్షల హెక్టార్ల భూమిలో పంటలు వేయవలసి ఉంటే, ఈ సంవత్సరం 40.9 లక్షల హెక్టార్ల భూమిలో పంటను సాగుచేయడం జరిగింది. ఈ సంవత్సరం వర్షాలు జూన్ నెల మొదటి, రెండు వారాల్లో పడ్డాయి. సహజంగా నెలవారీ వర్షపాతాన్ని ఈ నెల వర్షపాతం ఈ విధంగా ఉంది, గత సంవత్సరం ఇదే నెలకంటే ఎక్కువగా ఉంది, తక్కువగా ఉందని అంతవరకే మనం సంతృప్తి చెందుతున్నాము. రెండు లేదా మూడు రోజులు వర్షం వచ్చినపుడు భూమిని సాగుచేస్తున్నారు. ఆ తర్వాత మళ్లీ వర్షం లేకపోతే పంటలు ఎండిపోతాయనేది మనం పరిగణనలోకి ఎక్కువగా తీసుకోవడం లేదు. మొన్న రాయలసీమ జిల్లాల్లో ప్రత్యేకంగా అనంతపురం జిల్లాలో ఇదే విధంగా జరిగింది. దానికి సంబంధించిన వివరాలు మళ్లీ నేను చెబుతాను.

అధ్యక్షా, కరవు రెండు రకాలు. వర్షాధారమైన మెట్ట పంటలు వర్షం సరిగా పడకపోతే రైతులు ఇబ్బందిపడడం వల్ల విపరీతంగా నష్టపోవడం ఒక రకమైతే, డెల్టా ప్రాంతంలో కూడా గత సంవత్సరం, ఈ సంవత్సరం కూడా వేసిన పంటలు ఎండిపోయాయి. కృష్ణా డెల్టా మరియు

గుంటూరు జిల్లాలో కూడా వేసిన పంటలు బాగా ఎండిపోయాయి. ఈ సంవత్సరం ఇంతవరకూ భూమి సాగు కూడా సక్రమంగా జరగడం లేదు. కొన్నిసార్లు మనుష్యుల తప్పిదాల వల్ల మరి కొన్నిసార్లు ప్రకృతి వైపరీత్యం వల్ల కరవు ఏర్పడుతుంది. కృష్ణా డెల్టాలో ఏమైంది? వ్యవసాయశాఖ మంత్రిగారు కూడా గుంటూరు జిల్లాకు చెందినవారు కాబట్టి ఆయన ప్రతిరోజూ చూస్తూ ఉంటారు. జూన్‌లో వర్షాలు పడితే వెంటనే కొందరు నాట్లు వేయడం జరిగింది. పట్టిసీమ నుంచి నీళ్లు సరిపోయేంత వస్తాయి, కృష్ణాడెల్టాకు పూర్తిగా ఇస్తామని, కృష్ణాడెల్టాకు కావలసిన నీళ్లు తీసుకోకుండా పైన రాయలసీమ జిల్లాలకు నీటిని పంపిస్తే, రాయలసీమ కూడా సస్యశ్యామలం అవుతుందని మనకు ఇచ్చిన అభిప్రాయం. మంత్రిగారు చెప్పాలి, ఈ సంవత్సరం పులిచింతలలో నీళ్లు ఉన్నాయి. పులిచింతల నుంచి నీటిని విడుదల చేయడం లేదు. కారణాలు ఏమిటో నాకైతే తెలియదు. పట్టిసీమలో ఆశించిన మేరకు, ప్రభుత్వం చెప్పిన మేరకు నీరు రావడం లేదు. ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు లేవు. ఆగస్టు 25వ తారీఖు తర్వాత కురిసిన వర్షాలు తప్ప మధ్యలో వర్షాలు పడలేదు. ప్రస్తుతం కూడా వర్షాలు పడడం లేదు. దీనివల్ల పోసిన నార్లు ఎండిపోతున్నాయి. వేసిన నాట్లు కూడా ఎండిపోతున్నాయి. నాట్లు వేయకుండా దాదాపు 30 శాతం భూమి ఆ డెల్టాలో మిగిలిపోయి ఉంది. కృష్ణా డెల్టా ప్రాంతంలోనే పంటలు సక్రమంగా పండకపోతే ఆహారధాన్యాల దిగుబడి పూర్తిగా తగ్గిపోయే ప్రమాదముందని నేను ఒక హెచ్చరికగా చెబుతున్నాను.

మొన్న ఆగస్టు 25వ తేదీ తర్వాత వర్షాలు పడ్డాయని కొందరు రైతులు నార్లు వేయడం జరిగింది. సెప్టెంబరు నెలలో నాట్లు వేయాలి. దీనిని ఖరీఫ్ పంట అని పిలవాలా లేదా ఎర్లీ రబీ పంట అని పిలవాలా తెలియదు. ఖరీఫ్ పంట కనుక సకాలంలో వేసుకుంటే, రెండవ పంట పల్సస్, లేదా మా ప్రాంతమంతా మొక్కజొన్న పంటను వేస్తున్నారు. ఆ పంట రెండవ పంటగా వేసుకోవడానికి వీలుంటుంది.

మ. 12.40

ఇప్పుడు అన్ సీజన్ కాబట్టి ఒక పంట కంటే ఎక్కువ రావడానికి అవకాశంలేదు. క్రిందటి సంవత్సరం నాగార్జునసాగర్ ప్రాంతంలో నీళ్ళులేక పంటలు ఎండిపోయాయి. ఇప్పుడు కృష్ణా నదికి సంబంధించిన వివాదాలను సక్రమంగా మనం పరిష్కరించకపోవడం, సకాలంలో నీళ్ళు రాకపోవడంతో డెల్టా ప్రాంతంలో ఒకపక్క పంటలు దెబ్బతింటున్నాయి. సరైన సమయంలో వర్షాలు రాకపోవడంవల్ల మెట్టపంటలు దెబ్బ తింటున్నాయి. వ్యవసాయరంగం లాభసాటిగా లేకపోవడంతో పూర్తిగా దెబ్బతింటోంది. 2014-15లో 260 మండలాలను, 2015-16లో 359 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. క్రానలాజికల్‌గా చూస్తే ఏదైతే కరువు మండలం, కరువు జిల్లాగా ఉందో కరువు గ్రామాలుకూడా అదేవిధంగా ఉంది. కొన్ని కొన్ని గ్రామాలలో అది శాశ్వతంగా ఉంది. నాకు తెలిసీ 14, 15 సంవత్సరాలుగా కరువు గ్రామాలున్నాయి. ఆ గ్రామాల్లో భూగర్భ జలంకానీ, బావుల్లో నీళ్ళుకానీ ఉండవు. ఎక్కడా నీళ్ళు వచ్చే సోర్స్ ఉండదు. ఆ విధంగా చాలా ఇబ్బందులు పడుతున్నాము.

ఈ సంవత్సరం నాలుగు జిల్లాల్లో దాదాపు 22లక్షల ఎకరాల్లో వేరుసెనగ పైరు వేస్తే అందులో 11లక్షల ఎకరాలవరకూ ఎండిపోయింది. ఇటీవల ముఖ్యమంత్రిగారు, మంత్రులందరూ ఉండి రెయిన్ గన్స్ అనే కొత్త పద్ధతిని ప్రవేశపెట్టి నీళ్ళు అందిస్తామన్నారు. అది సంతోషమే.

వ్యవసాయంలో అదునులో నీళ్ళిస్తేనే ఆ తడి పంటకు ఉపయోగపడుతుంది. వేరుసెనగ విత్తనాలు నాటిన తరువాత 25 రోజులకు పూత వస్తుంది. పూత వచ్చి పెగ్గింగ్ దిగి ఆ పూత ముల్లుగా వెళ్ళి భూములోకి గుచ్చుకుపోయి కింద కాయ కాయడానికి 35రోజుల సమయం పడుతుంది. 25 నుండి 35రోజులు దానికి పెగ్గింగ్ సమయం. అయితే ఆ సమయంలో కరువు రావడంవల్ల భూమిలోకి పెగ్స్‌పోలేదు. దాదాపు పంటంతా దెబ్బతింది. మనవాళ్ళు వెళ్లినప్పుడు ఆ పైరు చూస్తే పైన మాత్రం పచ్చగా కనబడుతోంది కానీ కింద మాత్రం ఊడల్లేవు. కారణమేమంటే ఆ సమయంలో నీరు లేకపోవడంవల్ల భూమి లూజుగా లేదు. 25, 35 రోజుల మధ్య రెయిన్‌గన్స్ ద్వారా అయినా నీరు అందించి ఉంటే పెగ్గింగ్‌కు ఉపయోగపడేది. పంట నాటిన 60రోజుల తరువాత నీరిస్తే ఉపయోగముండదు.

జూన్ మొదటి, రెండు వారాల్లో పడిన వర్షంమీద ఆధారపడి, ఈ సంవత్సరం వర్షపాతం బాగా ఉంటుందని ప్రభుత్వం ఇచ్చిన అభిప్రాయంతో జూన్‌లో వేరుశెనగ పంటవేశారు. 55 నుంచి 65రోజుల పంట సమయంలో మీరు రెయిన్‌గన్స్‌ను వాడితే ఉపయోగముండదు. మీరు చేసిన ప్రయోగాలు సకాలంలో చేయగలిగితే ఉపయోగపడేది తప్ప, ఆ పదును సరైన సమయంలో ఇవ్వకుండా మీరు చేసింది ప్రయోగంగా పనికివస్తుందే తప్ప రైతులకు లాభదాయకంగా ఉండే అవకాశంలేదు.

అదేవిధంగా గత రెండు సంవత్సరాలుగా ఉన్న కరువు మండలాలకు ఇంతవరకూ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. రైతులేమో బ్యాంకుల్లో ఋణాలు తీరకుండానే మళ్ళీ ఋణాలు తెచ్చుకుని పూర్తిగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ అందని పరిస్థితి కనబడుతోంది. ఇన్‌పుట్ సబ్సిడీతోపాటు ప్రభుత్వం ప్రకటించిన మూడవ విడత ఋణమాఫీ ఇంతవరకూ ప్రారంభించలేదు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: ఇప్పుడు చేస్తున్నది రెండవ విడత ఋణమాఫీనే. రాబోయే సంవత్సరంలో మూడవ విడత ఋణమాఫీ ఉంటుంది.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: రెండు విడతలకు కలిపి రూ.11,000కోట్ల మాత్రమే మంజూరు చేశారు. మొత్తం రూ.87,000కోట్లు బకాయిలున్నాయి. వాటిలో బంగారం మీద బకాయిలు కూడా ఉన్నాయి. బ్యాంకుల నుండి రైతులు తీసుకున్న బంగారంపై ఋణాల రికవరీకొరకు వారి బంగారాన్ని ఫలానా రోజు వేలం వేయడం జరుగుతుందని ఒక రెండు పేజీలలో దినపత్రికల్లో బ్యాంకులు ప్రకటన ఇస్తే గ్రామాల్లో ఉన్నవారెవరూ దానిని చూడడానికి అవకాశం లేకపోవడంతో తమ బంగారం వేలం వేశారని తెలియక వెసులుబాటు ఉన్నప్పుడు కొంత డబ్బులు కట్టుకుందామని బ్యాంకుకు వెళ్తే మీ బంగారం వేలం వేశాము కదా అని అనడం జరుగుతోంది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఈరోజు రైతాంగం ఉంది. బ్యాంకులు బంగారం కొనే ట్రేడర్స్‌ను దగ్గర పెట్టుకుని బంగారాన్ని వేలంవేసి వాళ్ళకు అప్పజెప్పేస్తున్నారు.

ఋణమాఫీ సక్రమంగా జరగడంలేదు. 24, 25వేల కోట్ల రూపాయలు మాఫీ చేస్తామన్నారు. సగం కాలం గడిచిపోయింది. ఇంతవరకూ అది పూర్తికాలేదు. బ్యాంకులవాళ్ళేమో బంగారాన్ని వేలం వేసుకుంటున్నారు. కొత్త ఋణాలు అరా, కొరా మాత్రమే ఇస్తున్నారు.

రూ.76,000కోట్లు ఋణ ప్రణాళిక ఉంది ఇచ్చామంటున్నారు. దీంట్లో 90 శాతం పాత ఋణాలను రెన్యూవల్ చేసుకోవడమే తప్ప ఇప్పుడు కొత్తగా ఇస్తుంది కూడా ఏమీలేదు. ఈ పరిస్థితి ఇలాగే కనుక కొనసాగితే రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఆహారధాన్యాల ఉత్పత్తిలో లోటు రాష్ట్రంగా వచ్చే పరిస్థితి ఉంది.

గత సంవత్సరం ఆహారధాన్యాల ఉత్పత్తిలో దాదాపు పదిలక్షల టన్నులు తగ్గింది. ఈ సంవత్సరం కూడా అదేవిధమైన పరిస్థితి ఉంది. పై నుంచి నీళ్ళు వస్తున్నాయన్నా, నీళ్ళు ఇస్తామని చెప్పుకొచ్చినా ఉపయోగంలేదు. రాయలసీమలో చూస్తే కృష్ణా డెల్టా నుండి సుమారు 15,000 క్యూసెక్కుల నీరు ఇవ్వాలి. ఎంత ఇస్తున్నారు? మరొకపక్క నాగార్జునసాగర్ కుడికాలువ రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. కుడికాలువ దగ్గర ఎక్కడాకూడా నాట్లు వేసుకోవడానికి అవకాశం లేదు. కె.సి కెనాల్‌లో 120 కిలోమీటర్ల వరకూ రైతుల పరిస్థితి అయోమయంగా ఉంది. దానిగురించి తెలియడంలేదు. హంద్రీనీవాలోని 12 పంపులలో ఎన్ని పంపులు పనిచేస్తున్నాయో ఎవరికీ తెలియదు. అనంతపూర్ సాగునీరు అక్కడికి చేరడంలేదు. పట్టిసీమనుంచి తీసుకెళ్ళి అక్కడిదాకా ఇస్తామన్నారు అదీ ఇంతవరకూ రావడంలేదు. గండికోట నుండి 2016 జూన్‌లోనే నీళ్ళు వస్తాయన్నారు. ఇంతవరకూ వచ్చిన దాఖలాలు కనబడడంలేదు. వనంచెర్ల రెగ్యులేటరీ నుండి రాయలసీమకు ఎన్నివేల క్యూసెక్కుల నీళ్ళిచ్చారో ఇంతవరకూ తెలియకుండా ఉంది. ఈ సంవత్సరం ఎన్ని కరువు మండలాలు వస్తాయో ఇంతవరకూ తెలియకపోయినా ఈ పరిస్థితుల్లో వ్యవసాయ రంగం మాత్రం చాలా ఇబ్బందుల్లో ఉంది.

కర్నూలులో ఉల్లిరైతులు పంటను రోడ్డుమీద పారబోస్తున్నారు. అలాగే చిత్తూరు జిల్లాలో టమాటా కొనేవారు లేక ఆ రైతులుకూడా పండిన పంటను పారబోస్తున్నారు. ఇంత హెచ్చు తగ్గులు ఉన్నాయి. ఒక రూ.5000కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటుచేసి విపత్తులు వచ్చినప్పుడల్లా కొంటామని ప్రభుత్వం చెప్పినా ఆ విధంగా జరగడంలేదు. రైతాంగం ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఆదుకోవాలి కానీ తరువాత తీరికగా ఆదుకుంటామంటే మాత్రం అది కరెక్టు కాదు. కరువు మాత్రం విలయతాండవం చేస్తోంది. కరువు గురించి ప్రత్యేకమైన దృష్టి సారించాల్సిన అవసరమెంతైనా ఉందని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

మ.12.50

శ్రీ బి. చంగల్ రాయుడు: అధ్యక్షా, కరువులో పుట్టి, కరువులో పెరిగి, కరువు జిల్లాలో పుట్టి, వ్యవసాయంలో అంతో ఇంతో నైపుణ్యం కలిగిన నాకు కరువు మీద మాట్లాడేందుకు అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు. మీరు కూడా కరువు జిల్లాలోనే పుట్టారు. గౌరవ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు గుంటూరు జిల్లాలో పుట్టినప్పటికీ కరువు ప్రాంతం నుండే రిప్రజెంట్ చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్: చంగల్ రాయుడు గారు, సమయం తక్కువగా ఉంది, సబ్జెక్టు ప్రొజెక్ట్ చేయండి, అసలు విషయాన్ని చెప్పండి, సలహాలు ఇవ్వండి.

శ్రీ బి. చంగల్ రాయుడు: సమయంకు కూడా కరువేనా సార్.  కరువు గురించి 3 గంటల వరకూ మాట్లాడుకుందాం సార్.  మంత్రిగారు రాసుకుంటున్నారు, మీరు సమయం ఇవ్వండి సార్. సమస్య పరిష్కారం అవుతుంది, మన జిల్లాలు బాగుపడుతాయి.

మిస్టర్ ఛైర్మన్: టైమ్ సేవ్ చేయాలి, కంటిన్యూ చేయండి.

శ్రీ బి. చంగల్ రాయుడు: వర్షం లేక ఒక కరువు, టైం ఇవ్వక మరొక కరువు.  ఇక్కడ రెండు కరువులున్నాయి.  మీరు ఒక గంట సమయం ఇస్తే నేను కరువు గురించి చెబుతాను.

మిస్టర్ ఛైర్మన్: పది నిమిషాలు.

శ్రీమతి పమిడి శమంతకమణి: మీరు చంగల్ రాయుడుగారికే ఎక్కువ సమయం ఇస్తారు, మీ దత్తపుత్రుడు అయినట్లు.

శ్రీ బి. చంగల్ రాయుడు: అనంతపురం జిల్లాలో 18లక్షల ఎకరాలు వేరుశనగపంట సర్వనాశనం అయిపోయింది. శమంతకమణి గారికి అవకాశం ఇవ్వండి మాట్లాడతారు.

శ్రీమతి పమిడి శమంతకమణి: 18లక్షలు అని చెబుతున్నారు, మీరు వచ్చి సర్వే చేశారా?

శ్రీ బి. చంగల్ రాయుడు: అధ్యక్షా, కరువుకు, చెరువుకు, అరువుకు, పరువుకు లింక్ ఉంది సార్.  చెరువులో నీళ్లు ఉంటే కరువు లేదు సార్.  చెరువులోకి నీళ్లు అంటే వర్షం సార్. చెరువులో నీళ్లు ఉంటే ఎరువులు కావాలి సార్.  ఎరువు కావాలంటే అరువు కావాలి.  ఇవన్నీ లేకపోతే మన పరువు పోతుంది.  9సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న అనుభవంతో, 10సంవత్సరాలు ఫ్లోర్ లీడర్‌గా ఉన్న అనుభవంతో నేను ఏదైనా చేయాలనే తపనతో ఉన్నానని నిన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు, నేను చాలా సంతోషపడ్డాను.  అంతో ఇంతో జరిగింది, నేను కాదని అనడం లేదు.  వచ్చిన ప్రతీ నాయకుడు వ్యవసాయ రంగం నుండే వస్తున్నాడు.  ఆంధ్రప్రదేశ్‌లో గెలిచిన ముఖ్యమంత్రులు అందరూ వ్యవసాయ రంగం నుండే వచ్చారు, అయితే రాజకీయాలలోకి వస్తూనే వారి పదవులు తీసుకుంటూనే వ్యవసాయాన్ని మరిచిపోయి, ఏ సాయం ఎరుగని వ్యవసాయంకు అంతో ఇంతో చేయూతని ఇస్తామని చెప్పడం మరిచిపోయి, మిగతా పనులన్నీ జరుగుతున్నాయి. ఎన్ని కరువు మండలాలు మన రాష్ట్రంలో ఉన్నాయి, ఎన్ని సంవత్సరాల నుండి కరువులో ఉన్నాయనే లెక్కలు మంత్రిగారు ఇచ్చారు, సంతోషం.  కొన్ని మండలాలైతే గత పది సంవత్సరాల నుండి శాశ్వతంగా కరువులోనే ఉన్నాయని చెప్పారు.  ఇక్కడ కరువుకు, చంద్రబాబు నాయుడు గారికి దగ్గరి రిలేషన్ ఉంది సార్.

SRI SATISH KUMAR REDDY SINGAREDDY:  This is highly objectionable Sir.  He has to withdraw that word.  It has lot of meaning.

(అంతరాయం)

శ్రీ బి. చంగల్ రాయుడు: నన్ను కంటిన్యూ చేయనీయండి సార్, అప్పుడు వారే విత్‌డ్రా చేసుకుంటారు.

మిస్టర్ ఛైర్మన్: సబ్జెక్టు చెప్పండి.

శ్రీ బి. చంగల్ రాయుడు: గత నవంబరు 22వ తేదీ నుండి డిశంబరు 8వ తారీకు వరకు వర్షాలు పడటం వల్ల ఆ అపవాదు పోయిందిసార్.

MR.CHAIRMAN: I will not give any more time after 10 minutes.

శ్రీ బి. చంగల్ రాయుడు: నేను స్టేట్‌మెంట్ మీదే చెబుతున్నాను సార్.

మిస్టర్ ఛైర్మన్: ఇంతసేపు మాట్లాడారు, సబ్జెక్టు గురించి ఏమైనా మాట్లాడారా మీరు?

శ్రీ బి. చంగల్ రాయుడు: సార్ ఇది కూడా సబ్జెక్టే. సార్ మీరు 'లా' లో చాలా పుస్తకాలు రాశారు, కౌన్సిల్ నడిపే దానిమీద కొన్ని పుస్తకాలు రాశారు.

మిస్టర్ ఛైర్మన్: మరలా ఇప్పుడు నా మీద.

శ్రీ బి. చంగల్ రాయుడు: ఆ పుస్తకాలకు ప్రియాంబుల్ రాయరా సార్. It is nothing but preamble Sir. I am in the preamble stage.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: We don't have so much time to tell preamble and everything. If you want to talk for hours, we also want to talk for hours.

శ్రీ బి. చంగల్ రాయుడు: నేను మాట్లాడను, మీరే వ్యవసాయం గురించి మాట్లాడి, మీరే సమస్యలు పరిష్కరించండి.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: It is a short discussion and it has to be completed in half an hour.

శ్రీ బి. చంగల్ రాయుడు: మీరు (సభ్యులు శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి గార్ని ఉద్దేశించి) అక్కడ (ఛైర్‌లో) కూర్చున్నప్పుడు టైం గురించి మాట్లాడండి సార్. అక్కడ ఛైర్మన్ గారు ఉన్నారు. In the absence of the Chairman, Vice-Chairman will act as Chairman. నన్ను చెప్పనివ్వండి సార్. వ్యవసాయ రంగం మీద చాలా చర్యలు తీసుకున్నట్లు దాని ద్వారా ప్రతిఫలం పొందినట్లు కూడా ఉన్నాయి. చిన్న ఉదాహరణలు రెండు చెబుతాను. నేను వేరుశనగ రైతును. ఇందాక గౌరవ సభ్యులు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు చెప్పారు, స్టాటిస్టిక్స్ అన్నీ ఇచ్చారు, మనం దున్నుకునేందుకు, విత్తనం వేసుకునేందుకు ఒక్కొక్క రైతుకు రూ.12,000/-ఖర్చు అవుతుంది. ఆరుసార్లు దున్నాలి, వేరుశనగ విత్తనంలో ఎరువు కలిపి వేసేందుకు ఎకరానికి రూ.12,000/-ఖర్చు అవుతుంది. విత్తనం వేసిన తరువాత 30రోజుల కల్లా తడి పారాలి. తడి పారేందుకు అగ్రికల్చర్‌లోకి ఈ ప్రభుత్వం ఒక గన్ కల్చర్ తీసుకుని వచ్చింది. I am appreciating it, while appreciating this, అది ఎంతవరకు సక్సెస్ అవుతుందనేది కూడా

మీకు చెబుతాను. వేరుశనగకు పూత వచ్చిన పది రోజుల లోపు నీళ్ల తడి వేస్తే పువ్వు విత్తుగా మారేందుకు శక్తి వస్తుంది. కొంచెం లేట్‌గా అయినా సరే తెలిసో తెలియకో కొన్ని న్యూస్ ఛానల్స్‌లో చెప్పారు, నేను చూశాను. కొన్ని చోట్ల చేసేదేదో ముందే చేసి ఉంటే బాగుండేదని కొంచెం 5యంయం అంటున్నారు, కనీసం 12 యంయం అయినా నీళ్లు పెడితే బాగుంటుందని రైతులు అడిగారు అని చెప్పారు. పుల్లారావు గారు చేసినట్లు నారాయణ గారు వ్యవసాయం చేయలేదు, కానీ రైతులు చెప్పింది విని చెప్పారు. కానీ ఏదో చెప్పారని రెయిన్ గన్ కల్చర్ ఎలా ఉంటుందో చూద్దామని తంబళ్లపల్లి వెళ్లాను. నేను విమర్శిస్తే విమర్శించి చెప్పాను అంటారు. వాళ్లు చెప్పిందల్లా- అయ్యా, విత్తనం ఎలాగూ పట్టలేదు, చెట్టు పచ్చగా ఉంది, పశువులు తినేందుకు ఉపయోగపడుతుంది గానీ, విత్తనం వచ్చేందుకు ఉపయోగపడదని దాదాపు 70శాతం మంది చెప్పారు.

మ. 1.00

అధ్యక్షా, కదిరి విషయానికి వస్తే, కదిరిలో ఒక పరిశోధనాశాల ఉంది. నేను అంతకు ముందెప్పుడూ, అక్కడికి వెళ్లలేదు. మొదటిసారిగా నేను వేరుశెనగ నూనె విత్తనం పరిశోధనాశాలకు వెళ్లాను. అక్కడ ఒక ఐదారుగురు శాస్త్రవేత్తలు ఉన్నారు. వాళ్లు కొన్ని నిజాలు చెప్పిన తరువాత ఇది మీరు ప్రభుత్వానికి ఎందుకు రికమెండ్ చేయకూడదు. సత్వర చర్యలు తీసుకునే మంత్రిగారు వ్యవసాయ రంగానికి ఉన్నారు, మీరు ఎందుకు వారి దృష్టికి తీసుకువెళ్లలేదని నేను వాళ్లని అడిగాను. సార్, మేము మా ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సి లతో మాట్లాడలేము, మీరు రైతుగా వచ్చారు కాబట్టి మీకు ఈ విషయాలు చెబుతున్నామని వాళ్లు అన్నారు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : చంగల్ రాయుడు గారూ... ఈ విషయంలో మీరు, though you don’t come from a groundnut farmer area, వేరుశనగ గురించి మాట్లాడుతున్నాను. మేము వేరుశెనగ పంట వేస్తాము. మేము విత్తనాలు వేసిన 20 రోజుల తరువాత శాస్త్రవేత్తలను పిలిపించాము. అవి వేసి కూడా రెండునెలల పైన అయింది, అయితే ఇప్పటివరకు ఊడలు దిగలేదు. దానికి పరిష్కారమేంటని మేము ఆ శాస్త్రవేత్తలని అడిగితే, వాళ్లు అదంతా పరిశీలించి, 20 రోజులు గడిచినా కూడా, ఆ విత్తనాలు వర్షం వస్తే, ఊడలొస్తాయని చెప్పారు. కాకపోతే, 130రోజుల్లో రావాల్సిన పంట 150 రోజుల్లో దిగుబడి వస్తుంది. I was there with the scientists. నేను పులివెందులలో ఆ శాస్త్రవేత్తలతో తిరిగి పరిశీలించాను. మీరు ప్రయత్నం చేయలేదనడం మాత్రం సరికాదు. మేము శాస్త్రవేత్తలని సంప్రదించాము.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, శ్రీ సతీష్ కుమార్ రెడ్డి గారు చెప్పిన దానిలో నాకైతే నమ్మకం లేదు. నేను వ్యవసాయదారుణ్ణే. వ్యవసాయ శాస్త్రవేత్తనే. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేశాను. రెండునెలలు గడిచిన తరువాత మళ్లీ పొలంలో నీళ్లు కొడితే, పంట వయసు 20 రోజులు పెరుగుతుందంటే అది వాస్తవం కాదు. మంత్రిగారూ... మీరు ఒకసారి రైతులకి సలహా ఇచ్చే ముందు, ఇక్రిశాట్ శాస్త్రవేత్తలని పిలిపించి కనుక్కోండి.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : ఉమ్మారెడ్డి గారూ... జునాఘడ్ నుంచి రీసెర్చ్ స్టేషన్ సైంటిస్ట్‌లను పిలిపించాము.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : మీరు ఎవరిని పిలిపించినా కూడా, వేరుశెనగ పంట 85 నుండి 90 రోజుల మధ్యలోనే దిగుబడికి వస్తుంది. రెండు నెలల తరువాత నీళ్లు పెడితే, 20 రోజుల తరువాత దాని వయసు పెరిగి ఊడ వచ్చిద్దని అంటే, అది సరికాదు. నేనెందుకు చెబుతున్నా నంటే, మనం ఈ సమాచారాన్ని రైతులకు చేరవేస్తే, దానివల్ల వాళ్లు నష్టపోయి చాలా దెబ్బ తింటారు. అది మీరు కొంచెం వెరిఫై చేసి, రీచెక్ చేయండి.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, సభ్యులు అడిగిన అంశానికి నేను సమాధానం చెప్పేటప్పుడు వివరిస్తాను.

శ్రీ బి. చంగల్‌రాయుడు : అధ్యక్షా, నేను మా పొలంలో పండినవే తింటాను. బయటకు వెళ్లినప్పుడు మాత్రం బయటివి తింటాను. I am an expert in agriculture field. అధ్యక్షా, నేను మీలాగా న్యాయశాస్త్రంలో పి.హెచ్.డి చేయకపోయినప్పటికీ, న్యాయశాస్త్రంలో గ్రాడ్యుయేషన్ చేశాను. కానీ, వ్యవసాయమే నాకు జీవనాధారం. దాని మీదే నేను దృష్టి కేంద్రీకరించాను. ఈ ఉప న్యాసం నా ఒక్కడి కోసం కాదు. జనబాహుళ్యం కోసం. వ్యవసాయ రంగానికి అంతో ఇంతో సహాయ పడదామనే ఉద్దేశంతో చెబుతున్నానే గానీ, వేరే ఉద్దేశం లేదు. 150 రోజుల తరువాత కూడా పిందె వస్తుందంటే, పులివెందులలో ఆయన పరిశోధనాశాల పెట్టించినా మాకు అభ్యంతరం లేదు. గతంలో పులివెందులలో రూ.100కోట్లతో పాడిపరిశ్రమకు సంబంధించిన పరిశోధనాశాల పెట్టించారు. అక్కడ ఇప్పుడు పరిశోధన చేయడానికి ఎవరూ లేరు.

నేను కదిరికి వెళ్లినప్పుడు, అక్కడి రైతులు... మాకు ఎవ్వరి మీద నమ్మకం లేదు, ఆ వరుణ దేవుడి మీద మాత్రమే మాకు నమ్మకం ఉందని, కానీ, ఈ సారి మమ్మల్ని కొంచెం మోసం చేశాడని వాళ్లు అన్నారు. జూన్ నెలలో వర్షం కురవడం వల్ల, మేము పంటలు బాగా పండుతాయని ఆశించి, జూలై నెలలో మొదటి వారంలో పడిన వర్షాలకు విత్తనాలు తెచ్చి వేశాము, తరువాత వర్షాలు పడనందువల్ల మాకు నష్టం వచ్చింది కాబట్టి, చేసే ఈ ప్రయోగం ముందే చేసుంటే మేము బాగు పడేవాళ్లము అని కూడా అన్నారు. రైతులకు సొంతంగా ఉపయోగపడడానికి ఇది నాంది అను కుందాము. ఈ సారి దెబ్బతిన్నా కూడా, వచ్చే సారికి ఇవన్నీ ఉపయోగపడతాయని ఎందుకు అను కోకూడదు అని నేను రైతులను ప్రశ్నించాను. నేను అలా అన్నందుకు సార్, మీరు తెలుగుదేశమా అని ఆయన నన్ను ప్రశ్నించాడు. ఒక ట్యాంకర్ నీటితో ఒక ఎకరానికి నీళ్లు కొట్టిపోయారన్నారు. ఒక ట్యాంకరుకు ఐదువేల లీటర్ల నీరు పడుతుంది. వాటితో ఒక ఎకరాన్ని తడిపిపోయారు. అది మరుసటి రోజుకు ఆరిపోయిందని వాళ్లు నాతో అన్నారు. ఒక ట్యాంకరు నీళ్లు ఒక ఎకరానికి మీరి చ్చిన రెయిన్‌గన్‌తో, 24మీటర్ల వైర్‌తో రెండు దఫాలుగా కొడితే, అది అర్ధెకరానికి మాత్రమే పారు తుంది. ఒక ఎకరానికి 4 ట్యాంకర్ల నీరైతే సరిపోతుంది. 5వేల లీటర్ల ట్యాంకర్ X రెండుగంటలు అర్ధెకరానికి, రెండు దఫాలుగా వేస్తే నాలుగు ట్యాంకర్లు కావాలి. సార్, నాకు తెలిసిన లెక్కల ప్రకారం అనంతపురం జిల్లాలో 18 లక్షల ఎకరాలలో వేరుశెనగ వేశారు. అందులో 12 లక్షల ఎక రాలు ఇరిగేషన్ క్రింద, 6 లక్షల ఎకరాలు రెయిన్ గన్ క్రింద ఉన్నాయి.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, అనంతపురంలో 18 లక్షల ఎకరాలలో వేరుశెనగ లేదు. 15 లక్షల ఎకరాలు, 6.9 హెక్టార్లు.

శ్రీ బి. చంగల్‌రాయుడు : అధ్యక్షా, మంత్రిగారు వారి దగ్గర ఉన్న సమాచారం ప్రకారం చెప్పారు, నేను ఫీల్డ్ స్టడీ చేశాను కాబట్టి ఇది నా దగ్గర ఉన్న సమాచారం. అదేవిధంగా గతంలో కరవు గురించి మాట్లాడుతూ, నేను కర్నూలు జిల్లాలో లక్షాయాభైవేలు దెబ్బతిన్నదని ముఖ్యంగా ఆధోని, మంత్రాలయం ప్రాంతం గురించి చెప్పాను. ఇప్పుడు ఒక్క అనంతపురం గురించి చెబుతాను. వర్షాలు చాలా తక్కువగా ఉన్న జిల్లా అనంతపురం కాబట్టి, అక్కడ ఒక ఎకరానికి నాలుగు ట్యాంకర్ల నీరు కావాలి. మీరన్నట్టు 6లక్షల ఎకరాలు అనుకోండి.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : 6 లక్షల ఎకరాలు కాదు, 6.9 లక్షల హెక్టార్లు. 15 లక్షల ఎకరాలు.

శ్రీ బి. చంగల్‌రాయుడు : మీరు కన్ఫ్యూజ్ అవకండి. 12 లక్షల ఎకరాలు ఇరిగేషన్ కింద, 6లక్షల ఎకరాలు రెయిన్‌గన్ కింద తీసుకోండి. 6 లక్షల ఎకరాలలో ఎకరాకు 4 ట్యాంకర్ల చొప్పున 6X4=24 లక్షలు అవుతుంది. అంటే ఎన్ని ట్యాంకర్లు కావాలి? మీరు ఒక మండలాన్ని తీసుకుని, ముందు దానిని పూర్తిగా రెయిన్‌గన్‌తో తడపండి. ఒకేసారి అన్ని ఎకరాలను తడపడానికి సరి పోయే యంత్రసామాగ్రి సమకూర్చడానికి కష్టమవుతుంది.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, మేము ఎన్ని ఎకరాలకు శాంక్షన్ చేశామనేది నామినల్, ఎందుకంటే బోర్‌వెల్స్ ద్వారానే ఎక్కువ పొలాలకు నీరు అందించాము.

శ్రీ బి. చంగల్‌రాయుడు : సార్, మీరు బోర్ వెల్స్ ద్వారా తీసుకుంది 12 లక్షల ఎకరాలు, ట్యాంకర్ల ద్వారా చేయాల్సింది 6లక్షల ఎకరాలని నేను చెబుతున్నాను. నేను ఆల్‌రెడీ బోర్లు అని, మైనర్ ఇరిగేషన్ అనే పదాలను ఉపయోగించకుండా 12లక్షల ఎకరాలు ఇరిగేటెడ్ అని, 6 లక్షల ఎకరాలు రెయిన్‌ఫెడ్ అని చెప్పాను. మిమ్మల్ని నేను ఎక్కడా తగ్గించి చెప్పలేదు. ఈ సారి చేసిన ప్రయత్నం ఫలితం లేని ప్రయత్నం అని, ఇది భవిష్యత్తులో ఉపయోగపడుతుందని నేను నమ్ముతు న్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, ముందునుంచి రైతులకు పంట సంజీవని పథకం కింద బావులను తవ్వుకోమని ప్రభుత్వం చెప్పింది. రైతులు దానిని పట్టించుకో లేదు. అందువల్ల ప్రభుత్వాన్ని నిందించకూడదు.

శ్రీ బి. చంగల్‌రాయుడు : అధ్యక్షా, పంట సంజీవని క్రింద బావులు తవ్వుకోలేదు కాబట్టి ఆ తప్పు వాళ్లదే. ఒక్కొక్క ఎకరంలో నాలుగైదు బావులు తవ్వుకొని దేనిలోనూ నీళ్లు పడక ఆత్మహ త్యలు చేసుకున్నది కూడా మన జిల్లాల్లోనే.

మ. 1.10

అధ్యక్షా, రైతులు దాదాపు ఆరు బోర్లు వేసుకున్నారు. అరటి తోట కోసం పులివెందుల చుట్టుప్రక్కల ఒక ఎకరాలో దాదాపు 6, 7 బోర్లను వేసుకున్నారు. ఆ బోర్లలో కూడా నీరు పడక చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మళ్ళీ ప్రభుత్వం తుంగభద్ర నుంచి నీటిని ఇస్తే, ఆనందపడ్డారు. రైతులు ఆనందపడ్డారని మీరు చెప్పారు కానీ, వారు ఆత్మహత్యలు చేసుకున్న

విషయం మీరు చెప్పలేదు. సార్, ప్రభుత్వం యొక్క కృషిని మేము తప్పు పట్టడం లేదు. ఇది అన్ టైమ్‌లీ ఎఫర్ట్. టైమ్‌లీ ఎఫర్ట్ కాదు. ఆఫ్టర్ టైం ఎఫర్ట్ అని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇందుకు దాదాపు రూ.3,000లను ప్రభుత్వం తరఫు నుంచి ఖర్చు పెడుతున్నామని లెక్కలు ఇచ్చారు. అందులో రూ.2,400లు ప్రభుత్వం నీటికోసం ఇస్తున్నామని చెప్పింది. మిగతా రూ.600లు రైతులు భరించుకోవాలని చెప్పింది. ఆ రూ.600లను ఒక రైతుకు ఒక ఎకరాకు నీటిని అందించుకునే పరిస్థితిలో ఆ రైతు స్థితి ఉందా సార్? ఈ పంటను కాపాడుకునే ప్రయత్నంలో వారికున్నవన్నీ పెట్టేశారు. మరొక ప్రక్క బ్యాంకుల దగ్గర నుంచి లీగల్ నోటీసులన్నీ తీసుకుంటూ కూడా ఏదో ఒక చిన్న ఆశ కలిగి రూ.600లు కడితే మా భూములకు నీరు వచ్చి, పంట వస్తుందని చెప్పి డబ్బులు కట్టారు. దాదాపు 20 మంది ఐఏఎస్ అధికారులు, 90 మంది డెప్యూటీ తహశీల్దారులు వెళ్ళి, దాదాపు 4 ఎం.ఎం. నీటిని ఇచ్చారు. ఎందుకంటే, వేలు పెట్టి, భూమిని నొక్కితేనే తడి తగులుతుంది. అధికారులు చేసిన ప్రయత్నం శుద్ధ దండగ. వచ్చే సంవత్సరమైనా ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేసి, కనీసం 15 ఎం.ఎం. నీటిని ఇవ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే, అక్కడ వెట్టింగ్ ఉంటేనే పంట వస్తుంది. అనుకూలమైన సమయంలోనే ఈ కార్యక్రమాలను చేపట్టాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే, ఇవన్నీ సాగు పంటలు. ఈ విషయాలన్నీ కూడా గౌరవ మంత్రిగారికి తెలుసు అధ్యక్షా.

అధ్యక్షా, కరవు అంటే కేవలం పొలము, వ్యవసాయమేనా? కరవుకు సంబంధించి అంటే త్రాగు నీరు, సాగు నీరు మొదలైనవన్నీ కూడా వస్తాయి. మంచి నీటికి సంబంధించి గత సంవత్సరం కరవులోనే శ్రీ జి. తిప్పేస్వామి గారి ప్రశ్నకు సంబంధించిన సమాధానంలోనే పంచాయతీ రాజ్ శాఖా మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. గత సమావేశాలలోనే గౌరవ సభ్యులు డా. గేయానంద్ అడిగిన ప్రశ్నకు దాదాపు రూ.200కోట్లు కేటాయించవలసి ఉందని సమాధానం ఇచ్చారు. రైతులు పొలాలలో బోర్లు వేసుకున్నారు. ఆ ప్రాంతాలలో కరంటు ఛార్జీలు కట్టేందుకు పంచాయతీ సర్పంచుల దగ్గర డబ్బులు లేవు సార్. వాటిని కూడా విభజించారు. అందులో 15 శాతం ఎన్ఆర్ఇజిఎస్ గ్రాంటు క్రింద, 25 శాతం ఎనర్జీ ఛార్జెస్ క్రింద, 15 శాతం కంప్యూటరైజేషన్ క్రింద అని పెట్టారు. కానీ, ఇందుకు సంబంధించి సర్పంచుల దగ్గర డబ్బులు లేవు. రైతులు పొలాలలో బోర్లు వేసుకున్నారు. ఆ బోర్లలో నీళ్ళు పడ్డాయనుకుంటే, వాటికి ఎనర్జీ ఛార్జెస్ క్రింద ప్రభుత్వం కట్టవలసింది ఎంత అంటే దాదాపు రూ.40కోట్లు. గౌరవ సభ్యులు శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి గారు కూడా జిల్లా పరిషత్ సభ్యులను అడిగారు. కావాలంటే, ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలోను, మండల ప్రజాపరిషత్తులలోను, ఎక్కడైనా అడిగితే, అక్కడ కాదు, ఇక్కడ అడగమన్నారు. చాలా సంతోషం సార్. నేను గతంలో మండల ప్రజాపరిషత్ ఛైర్మన్‌గా పనిచేశాను. నాకున్నటువంటి అనుభవాలను తీసుకుని ఒక చిన్న ప్రశ్న వేశాను సార్. జిల్లాలలో అన్ కనెక్టెడ్ బోర్‌వెల్స్ ఎన్ని ఉన్నాయని అడిగితే, దాదాపు 320 ఉన్నాయని అన్నారు. వీటన్నింటికి ఎంత ఖర్చు అవుతుందంటే దాదాపు రూ.2కోట్ల 65 లక్షలు అవుతుందని అన్నారు. జిల్లా కలెక్టరు గారు వేరే నిధులను ట్రాన్స్‌ఫర్ చేసి, దాదాపు రూ.28 లక్షల వరకూ నిధులను ఆ ప్రాంతాలకు ఇచ్చారు. ఇక్కడ పంచాయతీ రాజ్ మంత్రిగారు చెపితే, మేమేదో డైరెక్షన్ ఇచ్చామని, తప్పనిసరిగా స్పెషల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా కేంద్రం ఇచ్చిన నిధులతో బోర్‌వెల్స్‌కు, విద్యుత్ ఛార్జీలు కట్టుకోమని ఇచ్చామని అన్నారు. చాలా సంతోషం. ఇప్పుడు మేము ఈ నీటిని ఎక్కడ నుంచి తెచ్చుకోవాలి? మాకు అది కూడా శాపమే. దాదాపు కొన్ని కరవు మండలాలు శాశ్వతంగా ఉంటాయి. తాత్కాలికంగా కరవు వచ్చే మండలాలు మరికొన్ని ఉంటాయి. వాటన్నింటిని యుద్ధ ప్రాతిపదిక పైన

తగు చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం తగిన ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. దీనిని ఒక ఇన్నోవేటివ్‌గా తీసుకోవాలి. లేదా క్రొత్తగా కార్యక్రమాన్ని చేపట్టామని అయినా అనుకోండి. లేకపోతే భవిష్యత్తులో మా ప్రాంతాలకు ఇబ్బంది ఏర్పడుతుంది. కదిరి ప్రాంతంలోని రైతులు ఒకటే మాట చెప్పారు సార్. మాకు తినడానికి పంట లేదు, కనీసం పశువులకైనా మేత లేకుండా పోయిందని అన్నారు.

అధ్యక్షా, ప్రభుత్వం దగ్గర గతంలోనైనా, ఇప్పుడైనా సిపిడబ్ల్యుసి పథకాలను నిర్వహించేది జిల్లాపరిషత్తులే. ఇప్పుడు జిల్లా పరిషత్తులు నిర్వీర్యమైపోయాయి. 14వ ఆర్థిక సంఘం దాదాపు ఒకటిన్నర సంవత్సరాల నుంచి నిధులను మంజూరు చేయకపోవడం వల్ల జిల్లాపరిషత్తులలో డబ్బులు లేవు, సిపిడబ్ల్యుసి పథకాలు కూడా లేవు. దాదాపు ఒకటిన్నర సంవత్సరాల నుంచి కూడా పులివెందులలో సిపిడబ్ల్యుసి పథకాలు లేక అక్కడి ప్రజలు స్ట్రైకులు కూడా చేశారు. ఎం.పి.నో ఎవరో హామీ ఇచ్చారని కూడా నేను విన్నాను. అక్కడ కనీసం శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డిగారు అయినా హామీ ఇస్తే ఎంతో కొంత పురోగతి ఉండేది సార్.

సార్, త్రాగునీటికి సంబంధించిన అంశాన్నే మాట్లాడుతున్నాను. శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారిది కూడా గుంటూరు జిల్లానే అక్కడ అంతా సస్యశ్యామలంగా ఉంటుంది. ఎక్కడ చూసినా నీళ్ళు ఉంటాయి.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (మైకు లేకుండా) : అక్కడ కూడా నీళ్ళు లేవు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (మైకు లేకుండా) : అక్కడ కూడా గన్‌లను ఉపయోగించాము.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, మొత్తం మీద అన్ని ప్రాంతాలలోను గన్నులు వచ్చేశాయి. సార్, ఇప్పుడే అంటే సెప్టెంబరు, అక్టోబరు మాసాలలోనే ఇలాంటి కరవు ఉంటే, ఇక ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే, జూన్ మాసాలలో కరవు పరిస్థితి ఏ రకంగా ఉంటుందో ప్రభుత్వం ఒకసారి గమనించాలని కోరుతున్నాను. అందుకు సంబంధించి ప్రభుత్వం సాగునీటికి, త్రాగు నీటికి కూడా ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోవాలి. గౌరవ సభ్యులు శ్రీ జి. తిప్పేస్వామి అడిగిన ప్రశ్నకు సంబంధించిన హామీ అయితే వచ్చింది కానీ, డబ్బులు రాలేదు. డబ్బులు వచ్చాయేమో ఆయననే చెప్పమనండి. అనంతపురం జిల్లాకు రూ.200కోట్లు బాకీలు ఉన్నాయి, కడప జిల్లాకు దాదాపు రూ.122కోట్లు బాకీలుగా ఉన్నాయి. వీటన్నింటిని తీర్చమని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఎక్సర్‌సైజ్ చేసేటప్పుడు కొన్నింటిమీదే చేస్తున్నది.

అధ్యక్షా, ప్రభుత్వం ఆరోగ్యశ్రీని ప్రజలకు క్రొత్తగా పరిచయం చేసినప్పుడు కేవలం మూడు జిల్లాలలోనే అంటే, ఆదిలాబాదు, శ్రీకాకుళం, అనంతపురంలో పెట్టారు. ఈ మూడు జిల్లాల్లో విజయవంతమైన తరువాత, మిగిలిన 20 జిల్లాలకు ఆరోగ్యశ్రీ సేవలను విస్తరించారు. ప్రభుత్వం ఏదైనా క్రొత్తగా కార్యక్రమాలను అమలు చేసేటప్పుడు ఒకేసారి అన్ని జిల్లాలకు పెట్టకుండా, ప్రయోగాత్మకంగా ఒక మండలంలో ఏర్పాటు చేసి, విజయాలు సాధించినట్లయితే బాగుండేది.

అలాగే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని కనుక ఇచ్చినట్లయితే పెట్టిన పెట్టుబడిలో కనీసం సగమైనా వచ్చేది. ఆ విధంగా రైతులందరూ ఆనందపడేవారు. ఏది ఏమైనప్పటికీ దీనిని ఇన్నోవేటివ్‌గా తీసుకునేటప్పుడు ప్రయోగాత్మకంగానైనా చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటూ, ఇంకా మాట్లాడాలని ఉన్నా బలవంతంగా కూర్చుంటున్నాను సార్, థాంక్యూ.

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, సభలో నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మొట్టమొదటిసారిగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, కేబినెట్ మంత్రులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు, శ్రీ రావెల కిషోర్ బాబు, శ్రీమతి పీతల సుజాత గారు మా జిల్లాకు పర్యటనకు వచ్చారు. మడకశిర ప్రాంతం అమరావతి రాజధానికి దాదాపు 800 కి.మీ.ల దూరంలో ఉంది. అంత దూరంగా ఉన్న మారుమూల ప్రాంతానికి కూడా ముగ్గురు మంత్రులు మా నియోజక వర్గానికి వచ్చి అక్కడి పరిస్థితులను పరిశీలించినందుకు ముందుగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారే కాదు, దాదాపు 10, 12 మంది మంత్రులు, 20 మంది ఐ.ఏ.ఎస్ అధికారులు, ఇతర అధికారులు అక్కడకు వచ్చారు. చరిత్రలో కనీవినీ ఎరుగనట్టుగా మొట్టమొదటిసారిగా అనంతపురం జిల్లా కరవు గురించి, అక్కడి రైతులను కాపాడడానికి వచ్చిన వీరందరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు, కృతజ్ఞతలను కూడా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మీరు కూడా రాయలసీమ వాసులే. గతంలో రాయలసీమ ప్రాంతంలో ఎక్కువగా గన్ కల్చర్ ఉండేది. ఆ గన్ ట్రిగర్ నొక్కితే రక్తం వచ్చేది. ఈ గన్స్‌లో స్విచ్ వేస్తే నీరు వస్తోంది. అటువంటి రెయిన్ గన్స్ తెచ్చిన ఘనత మాత్రం మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడి గారికే దక్కుతుంది. మా ప్రాంతాలలో ఈనాడు గన్స్‌కి స్విచ్ వేస్తే ఆ గన్స్ నుంచి నీరు వస్తోంది. ఆనాడు గన్స్‌లో ట్రిగర్ నొక్కితే బ్లడ్ వచ్చేది. రక్తపు గన్స్ పోయి, నీళ్ళ గన్స్ తెచ్చిన ఘనత కూడా మన రాష్ట్ర ముఖ్యమంత్రిదేనని తమ ద్వారా సభాముఖంగా తెలియజేయడానికి ఏ మాత్రం సందేహించడం లేదు. అధ్యక్షా, ఇది ఒక వినూత్నమైనటువంటి క్రొత్త ప్రయత్నం. అందులో ఉన్నటువంటి లోపాలను ప్రతిపక్ష నాయకులు తమ విలువైన సలహాలు, సూచనల ద్వారా సరిచేసి, తమ అమూల్యమైన సలహాలను ఇచ్చి, అవి మన రైతాంగానికి ఉపయోగపడేవిధంగా చేయవలసిన బాధ్యత ప్రతిపక్ష సభ్యులతోపాటు, పాలకపక్ష సభ్యుల పైన కూడా ఉంటుంది. కేవలం విమర్శలతోను, నిరుత్సాహం, నిస్పృహలను రైతులలో తీసుకువచ్చే ప్రయత్నం చేయడం చాలా తప్పని ఈ సందర్భంగా తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ సంవత్సరం అనంతపురం జిల్లాకు సంబంధించి చాలామంది శాస్త్రవేత్తలు, జ్యోతిష్కులు కూడా చెప్పారు. ఈ ఉగాది పండగ నుంచి ఈ సంవత్సరం ఎప్పుడూ లేని విధంగా జూలై, ఆగష్టు, సెప్టెంబరు మాసాలలో బ్రహ్మాండమైన వర్షాలు వస్తాయని ఆనాడు టి.వి. ఛానెళ్ళు చూసిన వారు కూడా చెప్పారు. గత 10, 15 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం జిల్లాలో రైతులందరూ దాదాపు 15 లక్షల ఎకరాలలో వేరుశనగ పంటను వేశారు. అధ్యక్షా, ఈ జిల్లాలో ఒకసారి గత చరిత్రను పరిశీలిస్తే, ఎప్పుడూ కూడా ఇన్ని ఎకరాలలో వేరుశనగ విత్తనాలను వేయలేదు. ఈ సంవత్సరం మాత్రమే ఆ శాస్త్రవేత్తలు, జ్యోతిష్కులు చెప్పినట్లుగా దాదాపు 15 లక్షల ఎకరాలలో వేరుశనగ పంటను సాగుచేశారు. మాకు గత 10-15 సంవత్సరాల నుంచి ఉన్న అనుభవం ఏమిటంటే, వేరుశనగ పంటకు సంబంధించి విత్తనాలను సరఫరా చేసేటప్పుడు లాటీ

ఛార్జీ మరియు పోలీసు బందోబస్తుల మధ్య ఆ విత్తనాలను పంపిణీ చేసేవారు. పోలీసు బందోబస్తుతోనే ఎరువులను కూడా ఇచ్చేవారు.

మ.01.20

అలాంటిది, రాస్తారోకోలు, బంద్‌లు లేకుండా బయోమెట్రిక్ సిస్టంని తీసుకువచ్చి అర్హులైనటువంటి రైతులందరికీ కూడా ఏమాత్రం ఇబ్బందులు లేకుండా విత్తనాలు అందించినటువంటి ఘనత మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారికి, అధికారులకు దక్కుతుందని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నాను. ఆ విధంగా విత్తనాలిస్తే 15 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేశారు. జూన్‌లో విత్తనాలిస్తే జూన్, జూలైల్లో వర్షాలు వచ్చి బ్రహ్మాండంగా మొక్కలు ఉన్నటువంటి తరుణంలో మధ్యలో నెల రోజులపాటు వర్షం రాకుండా పోయింది.

అధ్యక్షా, గతంలో మా అనంతపురం జిల్లాకు సంబంధించిన వారు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రులు కూడా అయ్యారు. అనంతపురం జిల్లావాసులు ముఖ్యమంత్రులైన సందర్భంలో చేయలేనటువంటి పనిని, మన పక్క జిల్లా చిత్తూరు వాసి అయినా కూడా అనంతపురం జిల్లావాసిగా భావించి మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తన మంత్రివర్గ సహచరుల్ని, ఐఏఎస్ ఆఫీసర్లని తీసుకువచ్చి జిల్లాలోని రైతులకు ఈ రోజు దాదాపు 6,426 రెయిన్ గన్లు ఇచ్చారు. దాదాపు 6000 స్ప్రింక్లర్లు ఇచ్చారు. 4 లక్షల 11 వేల పైపులిచ్చారు. మేము ఎన్నడూ చూడలేదు. ఈ రోజు గ్రామాల్లో ఒకటే మాట మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఇంత కష్టాల్లో ఉంది, ఆదాయం లేదు, ఆస్థి లేదు. మరి ఇన్ని ఇబ్బందులున్నా, లోడ్‌లకు లోడ్‌లు పైపులు ఎలా వస్తున్నాయి, ఆయిల్ ఇంజన్లు వేలకొలది ఎట్లా వస్తున్నాయి, స్ప్రింకర్లు ఎట్లా వస్తున్నాయనేది చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. నిజంగా గ్రామాల్లో చూస్తే మాకే ఆశ్చర్యం కలుగుతుంది. మేం కాదు అధ్యక్షా. రైతాంగం ఆశ్యర్యపోతోంది.

ఏదేమైనా మా రైతాంగం కష్టం తీర్చడానికి ముఖ్యమంత్రి గారు మన వెన్నంటే ఉన్నారని చెప్పేసి ఒక మనోధైర్యాన్ని కలిగించినటువంటి నాయకుడు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు. రైట్... కొద్దిగా ఇబ్బంది అయ్యుండొచ్చు. అది నేను కూడా కాదనడం లేదు. కొద్దిరోజులు లేట్ అయ్యుండొచ్చు. అయినంత మాత్రానికే మనం తప్పు పట్టాల్సిన అవసరం లేదు. ఒక వినూత్నమైన కల్చర్‌ని, వినూత్నమైనటువంటి ప్రయోగాన్ని ప్రవేశపెట్టారు. మరి దీంట్లో ఇంత ఇబ్బంది పడినా నీరు ఇస్తున్నారు. మన జిల్లా అధికారులతో కూడా ఈ రోజు ఉదయం నేను మాట్లాడాను. అక్కడ రెండవ రక్షక తడి ఇస్తున్నారు. చెరువుల్లో, కుంటల్లో దాదాపు 50 వేల ఫార్మ్ పాండ్స్ తవ్వారు. ఫార్మ్ పాండ్స్‌లో నీళ్లు లేకపోయినా పక్కన బోర్లలో గానీ, కుంటల్లో గానీ నీళ్లు తీసుకువచ్చి ఈ రోజు పంటలను కాపాడటానికి మన ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యమంత్రి గారు, మంత్రులు, అధికారులు శతవిధాలా ప్రయత్నం చేస్తున్నారు. ఐఏఎస్ ఆఫీసర్లందరూ కూడా పొలాల్లో ఉండి పని చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిది.

అధ్యక్షా, శాశ్వత కరువు నివారణ కోసం నేను కొన్ని సూచనలు చేయదల్చుకున్నాను. రాయలసీమలోనూ, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో వేరుశెనగ పండించే రైతులకు సంబంధించిన

ఇన్సూరెన్స్ విధానం లోపభూయిష్టంగా ఉంది. గత సంవత్సరం రూ.115 కోట్ల మేర ఇన్సూరెన్స్ కడితే కేవలం రూ.109 కోట్లు మాత్రమే వచ్చింది. ఎకరాకు రూ.350 ప్రకారం రూ.115 కోట్లు కడితే, వచ్చింది మాత్రం రూ.109 కోట్లు. అధ్యక్షా, Weather based insurance అనే విధానాన్ని గత ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. కానీ, అది లోపభూయిష్టంగా ఉంది కాబట్టి, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రింద మన అనంతపురం జిల్లాని, ముఖ్యంగా రాయలసీమని వేరుశెనగ పంట క్రింద చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ విధంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కూడా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రింద చేర్చాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఇన్సూరెన్స్ కూడా ఈ రోజు చాలా ఇబ్బందిగా ఉంది. ఈ సంవత్సరం లోడ్‌లకు లోడ్‌లు రైతులు తీసుకువస్తున్నారు. మీ ద్వారా ప్రభుత్వానికి నా సలహా, సూచనలేమంటే – ప్రతి సంవత్సరం మీరు లోడ్‌లకొద్ది పైపులు, ఆయిల్ ఇంజన్లు తీసుకువచ్చేబదులు 90 శాతం సబ్సిడీతో రైతాంగానికిస్తే వర్షం రాకపోయినా కూడా, పొలాలకు తడిపెట్టి సమయానికి విత్తనాలు వేస్తారు. ఎందుకంటే ఈ సంవత్సరమే వినూత్నమైన ప్రయోగాన్ని ప్రజల్లోకి తీసుకువెళదామని, దాన్ని మోటివేట్ చేయాలని, అవగాహన కల్పించాలని తీసుకువచ్చారు. ఆవిధంగా కాకుండా వచ్చే సంవత్సరం కొద్దిగా ముందుగానే 90 పర్సంట్ సబ్సిడీతో ఆయిల్ ఇంజన్లు గానీ, పైపులు గానీ, స్ప్రింక్లర్లుగానీ, రెయిన్ గన్లు గానీ ఇవ్వాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, దీనికంతటికీ శాశ్వత పరిష్కారం ఏమంటే – హంద్రీనీవా ప్రాజెక్టు పనులు ఇప్పుడు యుద్ధప్రాతిపదికన నడుస్తున్నాయి. దాన్ని వెంటనే పూర్తి చేస్తే ఆ నీళ్లు కాలువ ద్వారా చెరువులకు వస్తే, తప్పకుండా సంవత్సరం పొడవునా వర్షాలు రాకపోయినా ఈ రెయిన్ గన్‌ల ద్వారా వేరు శెనగ పంట వేసుకుంటాము. కాబట్టి, వెంటనే ఈ హంద్రీనీవా నీటి పారుదల పథకాన్ని పూర్తి చేసి వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాను. ఏదైతేనేమి అధ్యక్షా, నిజంగా ఈ రోజు చాలా వినూత్నమైన ప్రయోగాన్ని చేపట్టారు. రైట్.. లోపాలుంటాయి, నేను కాదని చెప్పలేదే. లోపాల్ని మాత్రమే ఎత్తిచూపి రైతాంగానికున్న ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే పరిస్థితిని తీసుకురావద్దని మీకందరికీ నేను చేతులెత్తి మొక్కుతున్నాను. వాళ్లకు మనోధైర్యాన్ని కలిగించాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. ఈ రోజున రైతులందరూ ప్రభుత్వాన్ని అప్రిషియేట్ చేస్తున్నారు. దీన్ని భవిష్యత్తులో కూడా కొనసాగించాలి. 90 శాతం సబ్సిడీతో భవిష్యత్తులో కూడా ఈ రెయిన్ గన్‌లు ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుకుంటూ అవకాశమిచ్చిన మీకందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.సుధాకర్‌బాబుః అధ్యక్షా, ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌పైన చర్చ ఉందా? ఈ రోజుందా, రేపుందా సార్?

మిస్టర్ ఛైర్మన్ః నాకు అర్థం కాలేదు.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు(శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌పైన చర్చ ఉందా?

మిస్టర్ ఛైర్మన్ః నేను అజెండా ప్రకారం వెళుతున్నాను.

శ్రీ ఎం.సుధాకర్‌బాబుః అవును సార్. కరువు పైన చర్చ తరువాత, రెండవ అంశం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అని ఉంది. ఇప్పుడు మ.01.30 అయ్యింది. అజెండా కంటిన్యూ చేస్తారా అని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః మీరేమన్నా బయటకు వెళ్లాలా?

శ్రీ ఎం.సుధాకర్ బాబుః లేదు సార్. మీరు అజెండా ప్రకారం కంటిన్యూ చేస్తే సమయం ఎంతైనా కూర్చుంటాము.

మిస్టర్ ఛైర్మన్ః అజెండా ప్రకారం కరువు మీద చర్చ అయిన తరువాత ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ వస్తుంది కదా?

శ్రీ ఎం.సుధాకర్ బాబుః సార్, సమయం మ.01.30 అయ్యింది. అందరూ వెళ్లిపోతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ః లంచ్ కోసం హౌస్ అడ్జార్న్ చేయమంటారా?

శ్రీ ఎం.సుధాకర్ బాబుః వర్కింగ్ లంచ్ ఉందా, లేదా? షార్ట్ డిస్కషన్స్ కంటిన్యూ చేస్తే పది మందో, ఐదు మందో మిగులుతారు. అందుకే అడుగుతున్నాను. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కూడా ముఖ్యమైన అంశమే.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావుః అధ్యక్షా..

మిస్టర్ ఛైర్మన్ః గేయానంద్ గారూ..

డా.ఎం.గేయానంద్ః సార్, చంద్రశేఖర్ రావు గారు మాట్లాడాక మాట్లాడతాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, ధన్యవాదాలు. ఈ సభలో డ్రౌట్ కండీషన్స్ గురించి గత మూడు సంవత్సరాలుగా వరుసగా చర్చిస్తున్నాము. కొత్త ప్రభుత్వం రాకముందు కూడా దీని మీద మనం చర్చిస్తూ వచ్చాము. మొత్తం మీద మనకు అర్థమౌతున్నదేమంటే – రాష్ట్రంలో 670 మండలాలు ఉంటే దాదాపుగా 350 మండలాల్లో, 279 మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉందని ప్రభుత్వం భావిస్తోంది, మరో 30 మండలాల్లో పరిస్థితి అటూ, ఇటూ కాకుండా కరువు మండలాల్లోకి వచ్చే పరిస్థితి అని చెబుతున్నారు. మొత్తం మీద వరుసగా మూడు, నాలుగు సంవత్సరాలపాటు, కొన్ని ప్రాంతాల్లో అయితే ఆరు సంవత్సరాల పాటు కొన్ని గ్రామాలతోసహా కరువు మండలాలుగా ఉండి దుర్భిక్షం బారినపడుతున్న పరిస్థితుల్లో, వీటిని ఐడెంటిఫై చేసి వీటికి ప్రత్యేకంగా తీసుకుంటున్న చర్యలేమిటనే దానిపైన ప్రభుత్వం వారిచ్చిన స్టేట్‌మెంట్‌లో క్లారిటీ లేదు.

రెండవదేమంటే – ప్రభుత్వం ప్రకటిస్తున్న అంశాల్లో గానీ, వాళ్లు ప్రకటిస్తున్నటువంటి తాత్కాలికమైనటువంటి చర్యలు రెయిన్‌గన్ల ద్వారా గానీ, ఇన్‌పుట్ సబ్సిడీలు ఇవ్వడం ద్వారా గానీ,

ఇంకోపద్ధతి, ఇంకోపద్ధతిలో జరుగుతోంది గానీ, ఆహారధాన్యాలు, పప్పు ధాన్యాలు, మిల్లెట్స్ యొక్క దిగుబడి తగ్గిపోతోంది, రైతుల ఆత్మస్థైర్యం తగ్గిపోతోంది. వ్యవసాయం మీద ఆధారపడదగిన అంశంగా, రైతులు పరిగణించనటువంటి పరిస్థితికి రైతులు నెట్టివేయబడుతున్నారు. ఈ దుర్భిక్షం అనే దానికి ఎప్పటికప్పుడు తాత్కాలికమైన అంశాలపై చర్చించి, ప్రభుత్వం ఎప్పటికప్పుడు గట్టెక్కితే చాలనే వైఖరికంటే రైతులకు మనోధైర్యాన్ని, గ్యారంటీని ఇవ్వగలిగినటువంటి శాశ్వతమైన చర్యల గురించి ప్రభుత్వం నిర్దిష్టమైనటువంటి ప్రణాళికలతో ముందుకురావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నేను మనవి చేస్తున్నాను.

మరొకటేమంటే – జూన్ మాసంలో ఎక్కువ భాగం రాయలసీమ ప్రాంతంలో వేరుశెనగ పంటలు వేశారు. మన వ్యవసాయ శాస్త్రవేత్తలు గానీ, వ్యవసాయ అధికారులు గానీ, రెవిన్యూ అధికారులు గానీ, వ్యవసాయాన్ని డీల్ చేసేటటువంటి వాళ్లు వేరుశెనగ పంటకు సంబంధించి విత్తనాలు వేయడం దగ్గర నుండి క్రమేపి దాని ఎదుగుదల ఏవిధంగా ఉంటుందనేది తెలిసినటువంటి వాళ్లు జూన్ నెలలో విత్తనాలు వేయడం వల్ల 25 రోజుల తరువాత, 35 రోజుల తరువాత రావాల్సిన వర్షం రాకపోతే ఏ ప్రాబ్లమ్స్ వస్తాయనేది ముందుగా అంచనా వేయకపోవడమనేది ప్రభుత్వం యొక్క వైఫల్యంగా కూడా మనం ఆమోదించాల్సిన అవసరం ఉంటుంది. జూన్‌లో వర్షాలు పడ్డాయని చెప్పి లక్షల ఎకరాల్లో వేరుశెనగ వేస్తే, నెల రోజుల తరువాత వర్షాలు తగ్గాయి. సాధారణంగానే 90 శాతం వర్షాలు ఉండవు. ఎప్పుడన్నా పది శాతం వరుణుడు దయతలిస్తే పడతాయి, లేకుంటే లేదు. అటువంటి పరిస్థితుల్లో దాదాపు లక్షల ఎకరాల్లో వాళ్లు పంటలు వేస్తున్నప్పుడు, ఇది సరైనటువంటి అదును కాదని చెప్పి వాళ్లను ఎడ్యుకేట్ చేయలేనటువంటి పద్ధతుల్లోకి పోవడమనేది, ఇంటర్వీన్ కాకపోవడమనేది ప్రభుత్వం పరిశీలన చేసుకోవాల్సిన అవసరముంది.

అసలు ఈ రెయిన్ గన్ అనేది మొట్టమొదట మేమే తీసుకొచ్చామని, ఇదే సర్వాంతర్యామి, ఇంక కరువుండదు అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కరువును గన్‌తో షూట్ చేసేస్తున్నామనే ఇంప్రెషన్, ఒక ఇమేజ్ మంత్రులు గానీ, అధికారులు గానీ, జనం గానీ ఇస్తున్నారు. ఒక్క రైతులు తప్ప, మిగతా జనమంతా కూడా ఇది నిజమేనని అనుకుంటున్నారు. రైతులు మాత్రం ఎవ్వరూ అనుకోవడం లేదు. సమస్య ఏమిటంటే గోదావరి జిల్లాల్లో కూడా రెయిన్‌గన్లు వాడుతున్నారు. అధ్యక్షా, మంత్రివర్యులు పుల్లారావు గారి ఊరి మీద నుండే నేను మా ఊరికి వెళ్లాలి. ప్రకాశం జిల్లాలో పరిస్థితి ఏమిటనేది నాకంటే ఆయనకు ఎక్కువ తెలుసు. మా పశ్చిమ ప్రాంతంలో పరిస్థితులు ఏమిటనేది వారికి బాగా తెలుసు. కంది, పెసలు, మినుములు ఎండిపోతున్నాయి. ఆ పంటలు బోర్ల క్రింద లేవు. మాకు తుళ్లూరు మండల ప్రాంతంలో ప్రతి ఏటా పదివేల ఎకరాల్లో వరి వేసేచోట్ల ఇప్పుడు వంద ఎకరాలు కూడా వేయలేదు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: తుళ్లూరు అంతా క్యాపిటల్ క్రిందకు పోయింది కదా.

మ. 1.30

శ్రీ పి. జె. చంద్రశేఖర రావు: మీ తుళ్లూరు కాదు సార్. మా తుళ్లూరు ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఉంది. కనిగిరి, మార్కాపురం కూడా అటువంటి కరవు ప్రాంతాలే. అక్కడి పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. కందులు, మినుములు, శనగలు వంటి ఏ పంటలూ వేయడం లేదు. మిగిలిన

ప్రాంతాల్లో ఖరీఫ్ పంటని పూర్తిగా వదిలివేసినటువంటి పరిస్థితి ఉంది. నాగార్జున సాగర్ కుడి కాలువ కిందకి వచ్చేటువంటి గుంటూరు, ప్రకాశం జిల్లాలకు సంబంధించినటువంటి వాళ్లు ఖరీఫ్ పంటను వదిలి వేశారు. ఖరీఫ్ పంటని వదిలివేసుకున్న తరువాత ఆహారధాన్యాల దిగుబడి ఏం ఉంటుంది? రెయిన్‌గన్స్‌కి మేము వ్యతిరేకం కాదు, వాటిని వాడాల్సిందే. రెయిన్‌గన్స్‌ను ఇంతకుముందు సినిమా షూటింగ్‌లకు ఉపయోగించుకునేవారు. వాటిని ఉపయోగించి వ్యవసాయ శాస్త్రవేత్తలు నీటి తడులు ఏ విధంగా ఇవ్వచ్చుననేది ఆలోచన చేశారు. ప్రమాదంలో ఉన్నప్పుడు అంబులెన్స్ మాదిరిగా రెయిన్‌గన్స్ ఉపయోగపడతాయేగాని, కరవును శాశ్వతంగా పారదోలేటువంటి ఆయుధం మాత్రం కాదని తెలియజేస్తున్నాను. Let us not depend too much on Rain Guns which are used on temporary basis.

అధ్యక్షా, ఉభయ గోదావరి జిల్లాల్లో కూడా రెయిన్‌గన్స్‌ను వాడుతున్నారు. గత ఐదారు సంవత్సరాల్లో దాదాపు మూడు వేల కోట్ల రూపాయలు కాలువ మరమ్మత్తుల కోసం, సిమెంటింగ్ చేయడానికి, లైనింగ్ చేయడానికి ఖర్చుపెట్టారు. వ్యవసాయ శాఖా మంత్రి గారు గతంలో ఒకసారి మాట్లాడినపుడు చాలా వివరంగా మాట్లాడారు. నేను చాలా సంతోషపడ్డాను. మట్టి పనులకు మాత్రమే రెండు వేల ఐదు వందల కోట్లు ఖర్చు అయ్యాయన్నారు. ఇక లైనింగ్ చేయటం, పూడిక తీయటం వంటి వాటిని పూర్తిగా వదిలేశారు. దీనివల్ల ఉభయ గోదావరి జిల్లాల్లో కూడా గోదావరి నీరు నిరంతరం సముద్రంలో కలిసే ప్రాంతంలో కూడా చేను చివరి భూములకి నీరు అందటం లేదు. గోదావరి జిల్లాకే కరవు వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గురించి, మా ప్రకాశం జిల్లా గురించి, గుంటూరు పక్కన మెట్ట ప్రాంతాల గురించి, రాయలసీమ ఆక్రోశాన్ని గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు.

అధ్యక్షా, నేను మనవి చేసేది ఏమిటంటే – వ్యవసాయం మీద, వర్షాభావ పరిస్థితుల మీద, రాబోయే కరవు మీద అంచనాలు ఉండి, ఒక కంటింజెంట్ ప్రణాళిక తయారు చేసి, ఎటువంటి పరిస్థితి ఉన్నా సరే దానికి ప్రజలను సన్నద్ధులుగా చేసేటువంటి ఒక ముందస్తు కార్యక్రమం లేకపోవడం గాని, ఉన్నా గాని ఇది ప్రజల వరకు తీసుకుపోవడమన్నది ఏదో ప్రచార రూపంలో జరుగుతున్నది కానీ, ఇంకేమీ జరగడం లేదు. నేను మనవి చేస్తున్నదేమంటే – నీళ్లకు సంబంధించి, వేరుశనగ పంట గురించి నేను మొన్న ఒక వ్యవసాయాధికారితో మాట్లాడుతూ ఉంటే రాయలసీమ ప్రాంతంలో ఇప్పుడు ఒక్క వర్షం పడితే మూడు వేల కోట్ల రూపాయలు పై నుంచి పడినట్లే అని చెప్పారు. వాటి లెక్క కూడా చెప్పారు. దానిని కాపాడుకున్నట్లయితే ఎన్ని లక్షల టన్నుల వేరుశనగ వస్తుంది, దాని కనీస మద్ధతు ధర రెండు, మూడు వేల రూపాయలు వేసుకున్నా గాని, మొత్తం ఎన్ని వేల కోట్ల రూపాయలు అవుతాయి? వర్షం పడకపోతే రైతులకు ఎన్నో వేల కోట్ల రూపాయల నష్టం జరుగుతుంది కాబట్టి, ఒక్క వర్షం పడితే మూడు వేల కోట్ల రూపాయలు పై నుంచి పడినట్టే అని అన్నారు.

కాబట్టి, నేను మనవి చేసేదేమిటంటే వర్షం పడేటువంటి అవకాశాలు తక్కువ కాబట్టి, కనుచూపు మేరలో వర్షాలు లేనటువంటి పరిస్థితిలో రెయిన్‌గన్స్‌ను వాడటం అనేది కూడా ఉపయోగమే. కానీ, ఒకసారి ఆరుతడి పెట్టినంత మాత్రాన పంట పండదు. పంటకు రెండు, మూడు సార్లు ఆరుతడి పెట్టవలసి ఉంటుంది. ఎప్పటికప్పుడు దాన్ని పరిశీలన చేయవలసినటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. అయితే వ్యవసాయ విశ్వవిద్యాలయానికి

సంబంధించిన వాళ్లు కూడా పరిశీలన చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో సాంకేతికతని వినియోగించుకొని ప్రజలను ఇన్‌వాల్వ్ చేయవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, నేను మనవి చేసేదేమంటే వారానికి ఒకసారి విజయవాడ నుంచి మా ఊరికి వెళుతుంటాను. మామూలుగా గుండ్లకమ్మలో నీళ్లు లేవు, పై నుంచి కిందకు రావటం లేదు. నీళ్లు లేని నేపథ్యంలో ఆర్.ఓ. ప్లాంట్ నుండి నీళ్లు కొనుక్కొని తాగుతున్నారు. ఒక బాటిల్ ధర రూ. 6/- నుండి రూ. 10/- వరకూ ఉంటోంది. ప్రస్తుతం నీళ్లు లేక ఆర్.ఓ. ప్లాంట్‌లను కూడా మూసివేసే పరిస్థితి ఉంది. నీళ్ల కోసం రెండు ప్లాంట్లు ఉంటే ఒక ప్లాంట్ దగ్గర జనం లైన్ కట్టేసి డబ్బులు పెట్టి కొనుక్కోవలసినటువంటి పరిస్థితి వస్తోంది. ఎన్టీఆర్ సుజల స్రవంతి క్రింద రూపాయికో, రెండు రూపాయలకో నీళ్లు అమ్మే కార్యక్రమాన్ని ప్రకటించారు. దానిని జనం మరచిపోయారు, ప్రభుత్వం కూడా మరచిపోయింది, తెలుగుదేశం వాళ్లు కూడా మరచిపోయారు. జనం మాత్రం నీరు లేక గతంలో ఎట్లాగైతే బాధలు పడుతున్నారో ఆ బాధలు కంటిన్యూ అవుతున్న పరిస్థితి ఉంది. త్రాగునీటి సమస్యవల్ల వచ్చే ఫిబ్రవరి, మార్చి నెలల్లో జనం ఆక్రోశించేటువంటి పరిస్థితిని ముందుగా పసిగట్టి, ప్రభుత్వం చర్యలు తీసుకోవలసినటువంటి అవసరముంది.

అధ్యక్షా, గోదావరి జిల్లాల్లో గాని, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు సంబంధించి కాలువలు ఉన్న దగ్గర లైనింగ్‌లు కట్టండి, సిమెంట్ పనులు చేయించండి, పూడికలు తీయించండి. ఊర్లలో ఉన్నటువంటి చెత్తను తీసుకువచ్చి కాలువల్లో వేస్తున్నారు. ఆ చెత్తను తీసేవారు లేరు, మెయిన్‌టెయిన్ చేసే వారు లేరు. దానికి అకౌంటబులిటి లేదు. అందువల్ల, నీటి యాజమాన్య సంఘాల్లో ఉన్నటువంటి వారికి బాధ్యతలు అప్పజెప్పి, వారితో పనులు చేయించుకునేటువంటి కార్యక్రమం తీసుకోవాలి. ఆ రకంగా వాళ్లని ఇన్‌వాల్వ్ చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

అధ్యక్షా, చివరిగా ఒక మాట చెబుతున్నాను. నేను, డా. ఎ.ఎస్. రామకృష్ణగారు కలిసి వ్యవసాయ శాఖ అధికారులతో ఇటీవల ఒక సమావేశం పెట్టి మాట్లాడాము. వారి దగ్గరి నుండి కొన్ని విషయాలు తెలుసుకోవాలని మాట్లాడితే వారు ఏమన్నారంటే – అయ్యా, మీరు నారా చంద్రబాబునాయుడు గారికి, నీటిపారుదల శాఖ మంత్రి గారికి, ఇంకా ముఖ్యమైనటువంటి వారికి చెప్పవలసిందేమంటే – తుంగభద్ర నీటిని పెన్నా నదికి కలిపే విధంగా ప్రయత్నం చేయండి. అది రాయలసీమకి ఉపయోగపడుతుంది. బళ్లారి ప్రాంతానికి సంబంధించిన రైతులు కూడా దానికి అనుకూలంగానే ఉన్నారు. ఎందుకంటే వారికి కూడా సౌకర్యంగా ఉంటుంది. తుంగభద్ర నది నుంచి నీటిని పెన్నా నదిలో కలిపే పరిస్థితి వచ్చినట్లయితే శాశ్వతంగా రాయలసీమలో నీటి సమస్య తీరుతుంది, రెయిన్‌గన్స్ ఉపయోగించాల్సిన పరిస్థితి లేకుండా ఉంటుందన్నారు. ముఖ్యంగా కడప ప్రాంతానికి సంబంధించి చూసినట్లయితే తుంగభద్ర నుండి పెన్నాకు కలిపినట్లయితే సమస్య పరిష్కారం అయ్యేటువంటి అవకాశం ఎక్కువగా ఉంటుంది. కృష్ణా జలాల మీద ఆధారపడటం సబబు కాదు. కాబట్టి, నా సూచనని దయచేసి మీరు పరిశీలించండి. నేను శాస్త్రవేత్తని కాదు. కొంతమంది అధికారులతో, శాస్త్రవేత్తలతో మాట్లాడితే వారు చెప్పినటువంటి సూచనని మీ ముందు పెడుతున్నాను. మీరు దానిని పరిశీలన చేసి, అది ఉపయోగపడుతుంది అనుకుంటే శాశ్వతమైనటువంటి కరువు నివారణ దిశగా రాయలసీమని కాపాడేందుకు ఆలోచించవలసినదిగా కోరుతూ, అవకాశం ఇచ్చినటువంటి మీకు ధన్యావాదాలు తెలియపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: అధ్యక్షా, వైద్యులు, వైద్యం గురించి మాట్లాడితే బాగుంటుంది. టీచర్లు వారి సమస్య గురించి చెబితే బాగుంటుంది. రైతు కుటుంబం నుంచి వచ్చిన మీరు రైతుల సమస్యలకు ఫస్ట్ ప్రయారిటీ ఇస్తే బాగుంటుందనేది నా మనవి.

(అంతరాయం)

మ. 01.40

డా. ఎమ్.గేయానంద్ : అధ్యక్షా, మీకు రెండు అంశాలు చెప్పాలి. కనీసం 15నిమిషాలైనా సమయం ఇవ్వండి సార్.

మిస్టర్ ఛైర్మన్: మీరు పాయింట్స్ సంక్షిప్తంగా చెబుతారు నాకు తెలుసు. మీ డాక్టర్స్ ఏమి చేస్తారు, ఒక ప్రిస్క్రిప్షన్ 3 నిమిషాలలో ఇస్తారు. అదే ప్రిస్క్రిప్షన్ మేము ఇవ్వాలంటే మాకు 3 గంటలు పడుతుంది. ఆ ప్రిస్క్రిప్షన్ మాదిరి మీరు చెప్పండి. You give prescription to the Minister for Agriculture.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, వారు అనంతపురం నుండి వచ్చారు, అంతఃపురం నుండి కాదు సార్.

డా. ఎమ్.గేయానంద్ : అధ్యక్షా, నేను గత 15 రోజుల నుండి కర్నూలు జిల్లాలో వుంటూ అక్కడ మండలాలన్నీ తిరుగుతున్నాను. ఒక 37 మండలాలు ఈ రోజు వరకూ తిరిగాను. గ్రామ, గ్రామానికి వెళ్లాను. నేను గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి. అయినా కూడా రైతు కుటుంబాలలో, రైతు బిడ్డలు ఎవరైతే వున్నారో ఆ రైతు బిడ్డల గ్రాడ్యుయేట్ల సమస్యలు తెలిసిన వాడిగా నేను మాట్లాడుతున్నాను. అనంతపురం జిల్లాలో కరువుతో బాధపడని గ్రామాలు ఏమీ లేవు. మీరు ఎవరిని చూసినా విద్యార్థులనుగాని, చేతివృత్తుల వారిని గాని, క్రింది స్థాయి ఉద్యోగస్థులను గాని అనంతపురంలాంటి జిల్లాలోని ప్రతి కుంటుంబం కరువు బాధిత కుటుంబమే. కాబట్టి ఆ జిల్లా నుండి వచ్చిన నాకు కరువు గురించి మాట్లాడడానికి మీరు అనుమతించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను సార్.

అధ్యక్షా, నేను ముఖ్యమంత్రి గారిని ఇంతకు ముందు సెషన్స్‌లో అడిగాను. మీరు అమరావతిలో, కోస్తా జిల్లాలలో వరదలు వచ్చినప్పుడు ఏవిధంగా సమీక్షిస్తున్నారో అదే విధంగా కరువులో వున్న మా అనంతపురంకు వచ్చి సమీక్షించాలని. ఈ సభలో అడగడమే కాకుండా బయట కూడా అడిగాను. ముఖ్యమంత్రి గారు అనంతపురం వచ్చి మూడు రోజులు వున్నారు. వారు అనంతపురం వచ్చివున్నందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. అయితే, కరువు తీవ్రత ఎంత వుంటుందనేది అనంతపురం జిల్లా వారికి తెలిసినంతగా మిగిలిన వారికి తెలియదు సార్. కరువు వల్ల మొన్న, నిన్న, ఈ రోజు కూడా అనంతపురం జిల్లా రైతులు ఆత్మహత్యలు చేసుకున్న వార్తలు వచ్చినాయి. దానికి కారణం నీళ్లు లేకపోవమే. ఆ జిల్లాలో వర్షాలు పడవు, నీళ్లుండవు. వర్షాలు వచ్చినా కూడా ఎప్పుడు వస్తాయో తెలియకుండా అక్కడ, ఉన్న పంటలను నాశనం చేసేటట్లు వస్తున్నాయి. భూగర్భ జలాలు ఏమీ లేవు. బోర్లకు 600,700 లేదా 1000 అడుగుల వరకూ

వెళ్లవలసి వస్తుంది. పెన్నా లాంటి నదులు కూడా ఎండి పోయినవి. మాకు నీళ్ల ఎక్కడ నుండి వస్తాయి? నీళ్ల లేకుండా రాయలసీమలో కరువు పరిష్కారం కాదు. అనంతపురం జిల్లాలో ప్రజలు ఆత్మహత్యలు చేసుకోవడమే కాకుండా నాలుగు, ఐదు లక్షల మంది మామూలు గ్రామీణ ప్రజలు వలసలు పోయారు. వారు ఏం పాపం చేసారని వారికి ఇంత ఖర్మ పట్టింది! ఇప్పటికి కూడా దాని మీద ప్రభుత్వం ఏ చర్యలూ తీసుకోలేదు. ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అప్పులు పెరిగిపోవడం వలన అక్కడ కుటుంబాలన్నీ కూడా సామాజిక సంక్షోభంలో ఇరుక్కున్నాయి. హాస్టల్స్‌లో, స్కూల్స్‌లో నీళ్ల లేకపోవడం వలన పిల్లలకు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి. మా దగ్గర కృష్ణదేవరాయ యూనివర్శిటీ ఉంది. దానిని కూడా లేటుగా తెరుస్తున్నారు. ఎందుకంటే హాస్టల్స్‌కి నీళ్ల లేకపోవడం వలన పిల్లలు ఇబ్బంది పడతారని సమయానికి తెరవలేని పరిస్థితి ఏర్పడింది.

అధ్యక్షా, నేను కర్నూలులో తిరిగినప్పుడు రెండు గ్రామాలలో వారు దిగుడు బావులలో నీళ్ల త్రాగడం నేను చూశాను సార్. వర్షం నీళ్ల ఎప్పుడో ఆగిపోయినవి ఉక్కరేణి అంటారు. వారు అక్కడకు వెళ్లి నీళ్ల తెచ్చుకుని త్రాగుతున్నారు. ఎందుకు రాయలసీమ ప్రజలకు ఆ సమస్య వచ్చింది సార్, మాకు ఆ ఖర్మ ఏమిటి సార్! నేను క్రిత సంవత్సరం మదనపల్లికి వెళ్లినప్పుడు డెంగ్యూ జ్వరాలతో చిన్న పిల్లలు పిట్టలు రాలిపోయినట్లు రాలిపోయినారు సార్. ఏమిటంటే మదనపల్లిలో డెంగ్యూ రావడానికి నీళ్ల లేకపోవడమే కారణం సార్. నీళ్ల లేకపోవడం వలన, మరలా దొరుకుతాయోలేదోనని నీటిని దాచుకుని త్రాగడం వలన దోమలు చేరిపోయి, అవి కుట్టడం వలన డెంగ్యూ వచ్చి చనిపోతున్నారు. ఎంత అంటే రాష్ట్రంలోనే అత్యంత ఎక్కువ డెంగ్యూ జ్వరాలు మదనపల్లిలో రికార్డు అయ్యాయి. ఎందుకు ఆ పరిస్థితి సార్? అదే విధంగా చేతి వృత్తుల వారు దెబ్బతింటున్నారు. పశువులను కబేళాలకు పంపిస్తున్నారు. ఈ రోజు పశువులకు తిండి పెట్టాలంటే గడ్డి లేదు. ఇటువంటి సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే పరిశ్రమలు కావాలని అడుగుతున్నాము. కానీ అందరూ ఏమి చెబుతున్నారంటే–మీ దగ్గర నీళ్ల లేవు కాబట్టి పరిశ్రమలు ఎక్కడ నుండి తెస్తామని అంటున్నారు. ఈ రోజు కరువు అనేది రాయలసీమలో ఎవరికో కొందరికి సంబంధించిన సమస్య కాదు. ప్రజలందరి సమస్య. ప్రజలందరూ బాధ పడుతున్న సమస్య. అయితే ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయి. ఈ మధ్య యోగేంద్రయాదవ్ మిగిలిన వారు కరువు మీద సుప్రీంకోర్టులో ఒక కేసు వేశారు. రైతు స్వరాజ్య వేదిక, రైతు స్వరాజ్య అభియాన్ అని ఒకటి వుంది. వాళ్లు సుప్రీంకోర్టుకు వెళితే రాష్ట్ర ప్రభుత్వాలు సిగ్గుతో తలవంచుకునే విధంగా వారు చివాట్లు పెట్టారు. మన రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు డైరెక్షన్ మీద ఎటువంటి చర్యలు తీసుకుంటుందని నేను అడుగుతున్నాను. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను మీరు ఏమి చేస్తున్నారని అడిగారు. నేను మినిష్టర్‌గారిని అడుగుతున్నాను సార్, సుప్రీంకోర్టు కరువు మీద ఇచ్చిన డైరెక్షన్ మీద ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో చెప్పవలసినదిగా కోరుతున్నాను. ప్రభుత్వాలు, పంటలు దెబ్బతింటున్నాయి కాబట్టి రక్షణ ఇస్తామని చెబుతున్నారు. ఏమి రక్షణ ఇస్తున్నారు? బీమా ఒక రక్షణా సార్? వేరు శనగ పంట అనంతపురంలో వుంది. ప్రపంచంలోనే వేరు శనగ ఎక్కువగా పండే జిల్లా అనంతపురం జిల్లా. కానీ, ఈ మధ్య ప్రధానమంత్రి గారు ప్రకటించిన ఫసల్ బీమా యోజనలో వేరుశనగ వుందా సార్? లేదు. ప్రధానమంత్రి ఒక బీమా ప్రకటిస్తే దానిలో రాయలసీమ పంటలో వేరుశనగను ఎందుకు చేర్చలేదు? వాతావరణ బీమా పెట్టారు. అది మొత్తం ఫెయిల్యూర్ అయ్యింది. అనంతపురం జిల్లాలో వర్షాలు పడని చోటు ఇరవై మండలాలలో మాత్రమే వాతావరణ బీమాకు సంబంధించిన లెక్కలు పంపించారు. మిగతా వాటికి లెక్కలు ఏమీ లేవు. వాతావరణ బీమా ఎందుకు ఫెయిల్ అయ్యిందో తెలియజేయమనండి సార్. రాయలసీమకు ఎటువంటి బీమా

తీసుకువస్తారో మీరు చెప్పవలసిన అవసరం వుంది. పంట నష్టానికి ఉదాహరణకి జూలైలో వర్షాలు పడ్డాయి. ఆగష్టులో వర్షాలు పడలేదు. డ్రైస్పెల్ వచ్చింది, పంట పోయింది. కానీ, వర్షపాతం ఎంత వుంది అంటే సగటు వర్షపాతం రావచ్చు. కానీ జూలై, ఆగష్టులో వచ్చిన డ్రై స్పెల్ వలన పంటలు పోయాయి. ఇప్పుడు సగం వేరుశనగ పంట అటూ, ఇటూగా ఉంది. దానికి మీరు ఏమి చేయబోతున్నారు? అనంతపురంలో రెండున్నర, మూడు లక్షల హెక్టార్లలో వున్న వేరుశనగ పంటకు రక్షణ అవసరమయ్యే పరిస్థితులలో వుంది. వాటికి ఏం చేస్తారని అడుగుతున్నాను. రెండవది పంట నష్ట పరిహారం ఇన్‌పుట్ సబ్సిడీ.

మ. 1.50

అధ్యక్షా, ఎందుకని ఇన్‌పుట్ సబ్సిడీని మా రైతులకు ఇవ్వలేదు? కర్నూలు జిల్లాకు వెళితే ఒక మండలంలో సిపిఐ పార్టీకి చెందిన వాళ్లు, మరికొందరు 20 రోజులుగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వమని నిరాహారదీక్ష చేస్తున్నారు. అనంతపురం, కర్నూలు జిల్లాలకు గత సంవత్సరం ఎందుకు ఇన్‌పుట్ సబ్సిడీని ప్రాపర్‌గా ఇవ్వలేదని నేను అడుగుతున్నాను. బ్యాంకు లోన్లకు సంబంధించి రుణమాఫీ పత్రాలను సగం మందికి ఇచ్చారు, సగం మందికి ఇవ్వలేదు.

బ్యాంకుల దగ్గరకు వెళితే రుణమాఫీ పత్రాలు తీసుకురండి అని చెబుతున్నారు. రుణమాఫీ పత్రాలు ఇవ్వడానికి ఏమైంది? కనీసం వాటినైనా ఇవ్వమని అడుగుతున్నాను.

కాలేజీల విషయానికి వస్తే చాలామంది పిల్లలు ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్నారు. కాలేజీల్లో కూడా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని గతంలో నేను అడిగితే అప్పుడు ఆర్థిక శాఖామంత్రి చూస్తామని చెప్పడం జరిగింది. కరవు ప్రాంతాల్లో తిండి పెట్టడానికి కనీస ప్రయత్నం ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను.

Drought Manual ను రివైజ్ చేయమని సుప్రీంకోర్టు చెప్పింది. దానిగురించి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటోంది? అలాగే, కరవు సూచికలు ఏవైతే ఉన్నాయో, అవి రాయలసీమ ప్రాంతానికి అనుకూలంగా లేవు. కరవు సూచికలను మారుస్తామని గత సమావేశాలలో చెప్పారు, ఆ విషయం ఎంతవరకు వచ్చిందని నేను మంత్రిగారిని అడుగుతున్నాను.

పాల రైతులకు సంబంధించి కూడా ఒక మాట ప్రస్తావిస్తాను. వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా పాల సరఫరా వంటివాటిపై దృష్టి పెట్టమని అంటున్నారు. లీటరు నీళ్లు రూ.20 రూ. ఉండగా, పాల ధర మాత్రం రూ.16లు గా ఉన్నది. కాబట్టి కరవు ప్రాంతాలలో పాల రైతులను ఏ విధంగా ఆదుకుంటారో తెలియచేయాలని కోరుతున్నాను.

ఉపాధి హామీ పథకం వెనక్కి వెళ్లింది. దానిని పునరుద్ధరించవలసిన అవసరం ఉంది. రాయలసీమలో ఉంటున్న గ్రాడ్యుయేట్లు కూడా కరవు పీడితులే. వాళ్ల కుటుంబాలు దెబ్బతిన్నాయి. కాబట్టి రాయలసీమలో డిగ్రీ చదివిన పిల్లలకు ప్రత్యేకంగా నిరుద్యోగ భృతిని ప్రభుత్వం ప్రకటించాలి. ఎందుకంటే, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలన్నా, ఇంటర్వ్యూలకు వెళ్లాలన్నా ఎంతో కొంత ఖర్చు అవుతుంది. ఉద్యోగాలకి శిక్షణ తీసుకునేందుకు కూడా ఐదారువేలు ఖర్చవుతుంది. కాబట్టి రాయలసీమలో ఉంటున్న నిరుద్యోగులకు ప్రత్యేకంగా నిరుద్యోగ భృతిని

ప్రకటించాలి. రాయలసీమ అభివృద్ధి కోసం పెద్ద ఉద్యమం రాబోతోంది. దాన్ని దృష్టిలో పెట్టుకునైనా దయచేసి ప్రభుత్వం ఈ అంశాలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, మేము కూడా పేరు ఇచ్చాము.

మిస్టర్ ఛైర్మన్ : ఒకే అంశంపై ఎంతమంది మాట్లాడతారు? మీరు వేరే అంశం మీద మాట్లాడండి. ఫ్లోర్ లీడర్ మాట్లాడతారు కదా!

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : కరవు పీడిత రైతుని నేను. మా గొంతులు నొక్కకండి సార్. మీరు అవకాశం ఇస్తే మాట్లాడతాను. అవకాశం ఇవ్వకపోతే వదిలేస్తాను. ఒకరు మాట్లాడింది నేను మాట్లాడను. వేరే విషయాలు మాట్లాడతాను. మొదటి నుండి నా పద్ధతి అలాగే ఉంటుంది.

MR. CHIARMAN : We should go by the system and we have to complete the day's Agenda in a smooth way by distributing the time. ఒకసారి మీరు మాట్లాడండి, వేరొక సారి మరొకరు మాట్లాడతారు. You have to distribute the time among yourselves.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. కరవు అనేది ఏ ప్రభుత్వమో, లేదా ఎవరి నిర్లక్ష్యంతో గానీ వచ్చే ప్రక్రియ కాదు. మనకు ప్రకృతి సరిగా సహకరించనప్పుడు, వర్షాలు సకాలంలో పడనప్పుడు వచ్చే ఆపద కరవు. దురదృష్టవశాత్తు ఈ సంవత్సరం కూడా రాయలసీమలోని పలు ప్రాంతాలలో కరవు తాండవిస్తోంది. జూన్, జూలై మాసాలలో మంచి వర్షాలు వచ్చి ఆశాజనకంగా అనిపించింది. ఉగాది రోజున జరిపే పంచాంగ శ్రవణం దగ్గర నుండి శాస్త్రవేత్తలు తెలిపే వాతావరణ నివేదికల సమాచారం ప్రకారం వర్షాలు బాగా కురుస్తాయని అందరం ఆశించాము. మొదట్లో వర్షాలు బాగా కురిసినప్పటికీ, తరువాత continuous spell of dry span, వర్షాలు పడకపోవడం వల్ల రాయలసీమలో తీవ్రమైన కరవును అంచనా వేయడమైనది. ఇది రాయలసీమ వాసులకు కొత్త కాకపోయినప్పటికీ, శాసనసభ, శాసన పరిషత్తులలో చర్చలు జరగడం కొత్త కాకపోయినప్పటికీ, కరవుకు భయపడని ఒక ముఖ్యమంత్రిని మొట్టమొదటిసారి చూస్తున్నాను. సాధారణంగా కరవు వచ్చిందంటే చట్టసభలలో చర్చలు జరుగుతాయి, ప్రతిపక్షాల వారు వచ్చి ఇన్‌పుట్ సబ్సిడీ ఇమ్మంటారు, తరువాత జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు, మండల హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లి విద్యార్థులు వెళ్లి మాకు స్కాలర్‌షిప్పులు మంజూరు చేయమని లేదా ఫీజులు కట్టకుండా ఆపుచేయమని తదితర డిమాండ్స్ అడుగుతారు, అందుకు ప్రభుత్వాలు ఒప్పుకుంటాయి. కానీ, కరవుని చూసి మనం భయపడడం కాదు, కరవే మనల్ని చూసి భయపడేవిధంగా చేయాలనే సంకల్పం గల ముఖ్యమంత్రిని మొట్టమొదటిసారి చూస్తున్నాను. కరవు నివారణ కోసం ఎన్ని చర్యలు తీసుకున్నారనే దానిపై గత 65 సంవత్సరాల చరిత్ర తీసుకుంటే, ఏఏ రాజకీయ నాయకుడు కరవు సమయంలో ఏ విధంగా స్పందించారని చూస్తే, ఏఏ రాజకీయ నాయకులు రైతుల పట్ల స్పందించారనే విషయాన్ని చూస్తే నేను గర్వంగా చెప్పుకుంటాను అదేమంటే – I am coming from a party, which is totally a pro-farmer community. అటువంటి తెలుగుదేశం పార్టీలో నేనున్నందుకు, చంద్రబాబుగారి నాయకత్వంలో నేనున్నందుకు పూర్తిగా గర్వపడుతున్నానని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఒకవైపు కరవుకు శాశ్వతంగా నివారణ చర్యలు తీసుకురావాలనే సంకల్పంతో ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకుంటున్నారు. ఒక డ్రై స్పెల్ వస్తే రైతు ఇబ్బంది పడకూడదు, దానివల్ల cascading effect మొత్తం అన్ని వర్గాల మీద పడుతుందని మాట్లాడుకుంటున్నాము. కాబట్టి, కరవును నివారించేందుకు నదులను అనుసంధానం చేయడం, పోలవరం ప్రాజెక్టు కట్టాలని అనుకున్నాము. పోలవరం ప్రాజెక్టు చాలా పెద్ద ప్రాజెక్టు. మరో నాలుగైదు సంవత్సరాల దాకా పూర్తయ్యే అవకాశం లేదు. అటువంటి ప్రాజెక్టును కట్టకముందే దాని యొక్క ప్రయోజనాలను ప్రజలకు ఇవ్వాలని పోలవరం ప్రాజెక్టు దగ్గర పట్టిసం అనే ఎత్తిపోతల ప్రాజెక్టుతో ఈ సంవత్సరమే నీరు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిదేనని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. దాదాపు 70,80 టిఎంసిలు సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను తీసుకువచ్చి కృష్ణా డెల్టాను ఆదుకుని, శ్రీశైలం నుండి కృష్ణా డెల్టాకు వెళ్లాల్సిన నీటిని రాయలసీమకు మళ్లించినటువంటి ఘనత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిదేనని చెబుతున్నాను. కానీ, మూడు నాలుగు రోజుల క్రిందట ఈ రాష్ట్రానికి చెందిన ప్రధాన ప్రతిపక్ష నేత కడపలో కరవు మీద ధర్నా చేశారు.

మ. 2.00

ప్యాంటు, షర్టు వేసుకున్న కొన్ని వేలమంది పార్టీ సానుభూతిపరులను జిల్లా కలెక్టరు కార్యాలయానికి తీసుకువచ్చి కరవుపై ధర్నాను నిర్వహించడం జరిగింది. ఇటువంటివి చాలా వరకూ బయటకు చెప్పడానికి నాకు కూడా ఇష్టముండదు. కానీ, వారు చేసినటువంటి కొన్ని కార్యక్రమాలు, డ్రామాలు చూసిన తర్వాత, ఏమీ చేయకుండా ఉంటే నేను నా వృత్తికి ద్రోహం చేస్తున్నానేమో అనే బాధతో ఈనాడు వారు చేసే కార్యక్రమాల గురించి వివరించాలని నేను ఈ సందర్భంగా చెబుతున్నాను.

అధ్యక్షా, కడప జిల్లా కరవు ప్రాంతం, ఆ ప్రాంతం ఎప్పుడూ కరవు ప్రాంతం అయితే ఒక బాధ్యత కలిగినటువంటి ప్రతిపక్షనేత ఆయన తండ్రిగారి జయంతి రోజో లేదా ఆయన తాతగారి జయంతి నాడో లేదా వారి తాతగారు, తండ్రిగారి వర్ధంతి నాడో లేకుంటే క్రిస్మస్ రోజు ఒక్కరోజు మాత్రమే ఆయన కడప జిల్లాకు వచ్చేటటువంటి ఆనవాయితీని పెట్టుకుని ఆ వచ్చే దారిలో ఒక పొలంలో నిలబడి మొత్తం రైతులంతా నష్టపోతున్నారని ఒక మాట మాట్లాడితే ఈ రాష్ట్ర ప్రజలంతా ఆయన చెప్పింది వినడానికి సిద్ధంగా ఉన్నారా అని నేను ప్రశ్నిస్తున్నాను. కరవు వస్తే, ఈ కరవు యొక్క అంతం చూడాలి, ఈ కరవుపై పోరాటం చేయాలని చెప్పి విజయవాడను వదలిపెట్టి, ఐదారు రోజులు వరుసగా రాయలసీమ ప్రాంతంలోని చిత్తూరులో, కడపలో, అనంతపురంలో ఉండి రెయిన్‌గన్స్ మొదలైన వాటిద్వారా కరవును ఏరకంగా ఎదుర్కోవాలని రేయింబవళ్లు ముఖ్యమంత్రిగారు శ్రమిస్తుంటే, అటువంటి నాయకుడిని కూడా ఏమీ చేయడం లేదని తప్పు పట్టే విధంగా మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, మా ప్రాంతంలో పల్లెల్లో ఉండేవారు నాకు ఒక సామెతను చెప్పారు. అన్నా, ఈయన ప్రవర్తన చూస్తుంటే, దున్నే ఎద్దు అలసట లేకుండా దున్నుతూ పోతూ ఉంటే, ఆ ఎద్దు యొక్క శరీరంలోని ఒక పార్టులో ఒక పిడుదు ఉంటుందట. ఆ పిడుదు ఏమి చేస్తుందంటే, ఈ ఎద్దుకుండే రక్తాన్ని పీలుస్తూ ఉంటుంది. ఒకవైపు పంట దున్నే ఆ ఎద్దుయొక్క రక్తాన్ని పీలుస్తూనే,

మరొకవైపు దున్నేదంతా అదే దున్నుతున్నట్లుగా పెద్దగా ఆ పిడుదు గస పెడుతుందట. కాబట్టి చంద్రబాబునాయుడు గారు ఒకవైపు ఈ రాష్ట్రంలో ఉన్న రైతాంగం కోసం ఆ ఎద్దు మాదిరిగా రేయింబవళ్లు శ్రమిస్తూ ఉంటే, ఇక్కడుండే ఈ పిడుదులన్నీ ఈనాడు ఈవిధంగా మాట్లాడే పరిస్థితికి వచ్చాయి. రాయలసీమలోని పులివెందుల ప్రాంతంలో నేను పొలాలకు వెళ్లాను. ఇంతకుముందు మన ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు చెప్పింది వాస్తవం. పంట పైన పచ్చగా ఉందేమో గానీ కిందకు ఊడలు దిగలేదు. అన్నా, పైన పచ్చగా ఉండి పంట మేతకు పనికిరావచ్చేమో కానీ కాయలు రావని చాలామంది రైతులు నావద్ద తమ బాధను వ్యక్తంచేశారు. వెంటనే నేను మన వ్యవసాయశాఖ మంత్రి పుల్లారావు గారికి ఫోన్ చేశాను. ఆయన అరగంట తర్వాత నాకు ఫోన్‌చేశారు. ఆయనకు ఉండే ఒక గొప్ప అలవాటు ఏమిటంటే, నేను ఎప్పుడు ఫోన్ చేసినా, అప్పుడు ఆయన బిజీగా ఉంటే, అరగంటలో ఫోన్‌చేసి సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడించి క్లారిటీ ఇచ్చి డైరక్షన్ ఇచ్చి సమస్యను పరిష్కరిస్తారు. సమస్యను సత్వరమే పరిష్కరించడం కోసం ప్రయత్నించే మంత్రి మనకు దొరికారు. దానికి నిజంగా నేను ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నాను.

ఆ పంటకు వెంటనే ఊడలు దిగడం కోసం అధ్యయనం చేయాలని సైంటిస్టులతో కూడా ఆయన మాట్లాడడం జరిగింది. ఆ మరునాడే సైంటిస్టులంతా అక్కడకు వచ్చారు. మా జాయింట్ డైరక్టరు, వ్యవసాయశాఖతో సహా మేమంతా పొలాలకు వెళ్లినపుడు ఊడలు రాకపోయినా కూడా ఇప్పుడు వర్షం వచ్చినా లేక రెయిన్‌గన్స్ ద్వారా నీరందించినా, పూర్తి పంట రాకపోయినా కూడా 60 లేదా 70 శాతం పంట వస్తుందని, ఓపికతో వేచిచూడాలని ఆ రైతులందరికీ ఆ సైంటిస్టులు చెప్పడం జరిగింది. ఇటువంటి ప్రయత్నాలన్నీ కూడా మేము చేస్తున్నాము. కరవు వచ్చిందని ఈరోజు మాట్లాడడం కాదు. మన ముఖ్యమంత్రి గారి ముందుచూపు గురించి ఒకసారి మనమంతా ఆలోచన చేద్దాము. ఎన్నో సందర్భాలలో పంట సంజీవని గురించి మన ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక రైతుకు మీ పొలంలో 5 లేదా 10 సెంట్ల స్థలాన్ని పంట సంజీవని కోసం త్రవ్వుకోండని ఆయన చెప్పడం జరిగింది. పంట సంజీవని కార్యక్రమానికి పూర్తిగా ప్రభుత్వమే నిధులిస్తుందని చెప్పిన మాట వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను. కానీ, మనం నిర్లక్ష్యం చేశాము, అపహాస్యం చేశాము. ఆరోజు దానిని పాటించలేదు. జూన్, జూలై నెలల్లో పడిన వర్షం నీరును కొంత ఆదా చేసుకుని ఉన్నట్లయితే రవాణా ఖర్చులు కూడా అంత అయ్యేది కాదు. ఆ పొలం నుంచే రెయిన్‌గన్ల ద్వారా నీటిని సరఫరా చేసినట్లయితే రైతులకు మరియు ప్రభుత్వానికి కూడా ఆదా అయివుండేది. పంట సంజీవని కార్యక్రమం గురించి ముఖ్యమంత్రి గారు ఎన్నో కార్యక్రమాల్లో, గ్రామసభల్లో చెప్పడం జరిగింది.

శ్రీ బి.చంగల్‌రాయుడు: (మైకు లేకుండా) సార్, హార్టికల్చర్ డిపార్టుమెంటు ద్వారా ఇంకుడుగుంతల కోసం నిధులివ్వడం జరిగింది. పంట సంజీవని కార్యక్రమానికి నిధులు లేవు. కావాలంటే మీరు వెరిఫై చేసుకోండి.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: ఎవరైనా పంట సంజీవని కోసం దరఖాస్తు చేసి ఎవరికైనా మంజూరు కాకుండా ఉంటే దయచేసి మాదృష్టికి తీసుకుని రండి. మేము ఇవ్వలేకపోయామనే మాటను ఆరోజు మేము ఒప్పుకుంటాము.

అధ్యక్షా, ఒకవైపు ఇక్కడ కూర్చుని మా రాయలసీమ వాసులను ప్రతి నిమిషం ఏదో ఒక సెంటిమెంటుతో అమాయకులుగా ఆడించే పరిస్థితిలో ఇక్కడ రాజకీయనాయకులు ఉన్నారు. 854

అడుగుల స్థాయికి తగ్గకుండా శ్రీశైలం ప్రాజెక్టును మెయిన్‌టెన్ చేయాలని ప్రతిపక్షనాయకులు అన్నారు. 854 అడుగులు మాత్రమే కాదు, 872 అడుగులకు తగ్గకుండా నేడు శ్రీశైలం ప్రాజెక్టులో నీళ్లు ఉన్నాయి. శ్రీశైలం ప్రాజెక్టులో ఉన్న నీటినంతా ఒకవైపు కృష్ణాడెల్టాకు, మరొకవైపు నాగార్జునసాగర్ దగ్గరున్న వాళ్లందరికీ ఆపివేసి, అక్కడనుంచి ఒక్క చుక్క నీరైనా కిందకు పోతుందా అని నేను అడుగుతున్నాను. రాయలసీమపై ప్రేమ ఉండేవారు నేడు శ్రీశైలంకు పదండి. శ్రీశైలం నుంచి నీటిని దిగువకు వదలకుండా ఎన్నో రోజులైంది. ఆ నీటినంతా కూడా రాయలసీమకే ఎన్ని రోజులనుంచి మళ్లించడం జరుగుతుందో మీరంతా ఆలోచించాలి. . రాయలసీమ ప్రాంతంపై ఇంత అనుకూలమైన, రాయలసీమ ప్రాంత రైతాంగంపై ఇంత ప్రేమను చూపించే ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదని ఈసందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు దాదాపు 22 వేల క్యూసెక్కుల నీటి గ్రావిటీతో ఒక్క మోటరు కూడా వేయకుండా గేట్లు ఎత్తితే కర్నూలు నుంచి కడప జిల్లాను దాటి చివరికి చిత్తూరు, తిరుపతి వరకూ నీరు వెళ్లే ప్రాజెక్టు అది. ఆ ప్రాజెక్టును గతంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు ప్రారంభిస్తే, ఆ తర్వాత 2004వ సంవత్సరంలో ఆ పనులన్నీ ప్రారంభించి రెండు లేదా మూడు సంవత్సరాలలో ఆ ప్రాజెక్టును పూర్తిచేస్తామని చెప్పారు. కానీ, అది పూర్తికాలేదు. నేను ఒక్కటే అడుగుతున్నాను. 2009 నుంచి 2014 వరకూ నేడున్న ప్రతిపక్షనేత ఒక్క రోజైనా గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు పనులు ఎందుకు జరగడం లేదని ఇక్కడ శాసనసభలో గానీ, పార్లమెంటులో అడిగారా అని నేను అడుగుతున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: (మైకు లేకుండా) అధ్యక్షా, పదేపదే ఇక్కడ లేని ప్రతిపక్షనేత గురించి మాట్లాడడం కరెక్టు కాదు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: అధ్యక్షా, ఈరోజు మొసలికన్నీరు కార్చేటటువంటి ప్రతిపక్షనేత ఆయన అధికారంలో ఉన్న 2009 నుంచి 2014 సంవత్సరం వరకూ దీనిపై ఎందుకు ఒక్కరోజు కూడా మాట్లాడలేదని ఈ సందర్భంగా నేను ప్రశ్నిస్తున్నాను. 2009 నుంచి 2014 వరకూ అధికారంలో ఉన్న ముఖ్యమంత్రులు కొన్ని కన్సెషన్స్ ఇస్తే చెడ్డపేరు వస్తుందని భయపడి ఆ పనులన్నీ పూర్తిగా ఆగిపోతే, ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎవరు ఏమనుకున్నా ఫర్వాలేదు, రైతులకోసం నిర్మొహమాటంగా కాలవల వద్దకు వెళ్లి ప్రాజెక్టుల వద్దనే నిద్రచేసి, కాంట్రాక్టర్లను, ఇంజనీర్లందరినీ పిలుచుకుని వచ్చి రాయలసీమకు ఎట్టి పరిస్థితుల్లోనూ నీరివ్వాలని పోరాటం చేసి ఈరోజు ఆ పనులన్నీ వేగవంతం చేసినటువంటి ఘనత చంద్రబాబునాయుడు గారిది కాదా అని నేను ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను.

మ. 2.10

ఈరోజు ఆ ప్రాజెక్టులు పూర్తయిపోయే దశకు చేరుకున్నాయి. ఈరోజు రాయలసీమలో ఉండే ప్రతి ఒక్కరూ ప్రభుత్వంమీద నమ్మకం పెట్టుకోవడానికిగల కారణం పులివెందులలో జరిగినటువంటి అభివృద్ధి. దానిగురించి మీకు చెప్పదలచుకున్నాను. పులివెందుల నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలలో ఒక్కసారికూడా తెలుగుదేశం పార్టీ గెలవలేదు. అయినా సరే ఆ నియోజకవర్గంలోని రైతులందరూ ముఖ్యమంత్రిగారి వద్దకు వచ్చి “అయ్యా మేము గడిచిన పది, పన్నెండు సంవత్సరాల నుంచి చీనీ చెట్లను పెంచుతున్నాము. అయితే ఈ సంవత్సరం భూగర్భ జలాలన్నీ

అడుగంటిపోయాయి. బోర్లుకూడా ఫెయిల్ అయ్యాయి. మీరు ఏదో ఒక రకంగా మాకు నీళ్ళిస్తే మా పంటలు కాపాడుకుంటామని" అడిగారు. ఎక్కడో జీడిపల్లి దగ్గర నీళ్ళుంటే అక్కడి నుంచి పులివెందుల ప్రాంతానికి ఆ నీటిని తీసుకొచ్చి ఆ రైతులయొక్క బాధ తీర్చారు. ఇది నేను ఎందుకు చెప్తున్నానంటే గడిచిన నలభై సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీకి అక్కడ ప్రాతినిధ్యంలేదు. అయినా కూడా ఆ రైతులు వెళ్ళి అడిగినప్పుడు ముఖ్యమంత్రిగారు చూపించినటువంటి కరుణ, ఆప్యాయతను ఒకసారి మీరందరూ కూడా గుర్తుంచుకోవాలి. ఇక్కడ మనం ప్రాంతీయ తత్వాన్ని, కులతత్వాన్ని ప్రతి ఒక్కరికీ ఆపాదిస్తూ ఉంటాము. మరి ఏ ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు పులివెందులకు నీళ్ళిచ్చారో మీరందరూ కూడా ఒకసారి ఆలోచించాలి. 2014 సంవత్సరానికి ముందు పులివెందుల పట్టణంలో త్రాగునీటికోసం పురపాలక సంఘంలో ఎంత డబ్బులు ఖర్చుపెట్టారో చూడండి. కాలువ వెంబడి నీళ్ళు తీసుకురావడానికి, స్టోరేజి నుండి నీళ్ళు తీసుకురావడానికి, పోలీసు పికెటింగ్ కోసమే ప్రతి సంవత్సరమూ ముప్పై, నలభై లక్షల రూపాయలు ఖర్చుపెట్టేవాళ్ళు. 2014 నుంచి ఇప్పటివరకూ రెండు సంవత్సరాలూ ఒక్క రూపాయికూడా ఖర్చు పెట్టకుండా కాలువ తెగిన రైతులందరికీ కూడా గట్లు కట్టుకోవడానికి అవకాశమిస్తూ, ఈరోజు ఒక్కచుక్క కూడా ట్యాంకర్‌ద్వారా తెప్పించకుండా పులివెందుల పట్టణానికి కూడా నీళ్ళిచ్చిన ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానిది, చంద్రబాబునాయుడు గారిదని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ముగించండి.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: పులివెందుల ప్రాంతానికే ఇంత అప్యాయత చూపిస్తున్నటువంటి ముఖ్యమంత్రి రాష్ట్రంలో వేరే ప్రాంతానికి అన్యాయం చేస్తామంటే నమ్మడానికి మనమందరమూ సిద్ధంగా ఉన్నామా అని అడుగుతున్నాను. ఎవ్వరూ కూడా అభద్రతా భావానికి గురి కావాల్సిన అవసరంలేదు.

శ్రీ బి.చంగల్‌రాయుడు: కరువు గురించి తప్ప మిగతావన్నీ మాట్లాడుతున్నారు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: ఒక్క కరువే కాదు, అన్ని సమస్యలనూ కూడా జయిస్తామని, ఆయొక్క శక్తి ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి ఒక్కరికే ఉందని చెప్పి ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**MR CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 10 am.**

**(Then the House was adjourned at 2.15pm to meet again on 10.09.2016 at 10 am)**